ముహూర్తం

శ్రీ విళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతఋతువు, చైత్ర మాసం, తిథి: శుద్ధ దశమి రా. 2.50 వరకు, అనంతరం ఏకాదశి; నక్షత్రం: పునర్వసు మ. 12.22 వరకు, అనంతరం పుష్యమి; అమృతకాలం: ఉ. 4.50 వరకు; వర్జ్యం: రా. 7.50 నుండి 9.24 వరకు; దుర్ముహూర్తం: మ. 12.24 నుండి 1.12 వరకు, మ.2.48 నుండి 3.36 వరకు; రాహుకాలం: ఉ. 7.30 నుండి 9.00 వరకు; యమగండం: ఉ. 10.30 నుండి 12.00 వరకు;

Estd 1938

ఆంధ్రప్రభ

www prabhanews com

Journalism first!

సంపుటి:56 • సంచిక: 344 •సోమవారం 26 మార్చి 2018 •హైదరాబాద్ ✻ పేజీలు:12+12 •వెల: 5.00• Published from:Hyderabad | Vijayawada | Guntur | Rajahmundry | Visakhapatnam | Tirupati | Karimnagar | Kurnool | Suryapet | Anantapur | Nellore | Nizamabad

రుణ విముక్తికి మరో భరోసా

ఇంకా మిగిలిన వారికి న్యాయం చేసే దిశగా చర్యలు

అసెంబ్లీ వేదికగా సీఎం ప్రకటన.. రంగంలోకి అధికారులు

గ్రామాలవారీగా మిస్సింగ్ బెనిఫిషరీస్‌పై నివేదికకు కసరత్తు

రూ.400 కోట్లు అవసరమని అధికారుల ప్రాథమిక అంచనా

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అవగాహన రాహిత్యం, బ్యాంకర్ల నిర్లక్ష్యం రకరకాల కారణాల వల్ల నాలుగు విడతల్లో పూర్తయిన రుణవిముక్తి పథకం వర్తించక ఆందోళన చెందుతున్న వేలాది మంది లబ్ధిదారులకు ప్రభుత్వం మరోసారి ఊరట కల్పించింది. అన్ని అర్హతలు ఉండి లబ్ధి పొందలేక పోయిన రైతు కుటుంబాలను ఆదుకుంటామని ముఖ్యమంత్రి అసెంబ్లీ వేదికగా చేసిన ప్రకటన వారిలో భరోసా నింపింది. లక్ష రూపాయల లోపు రుణమాఫీపై ఎలాంటి వడ్డీభారం లేకుండా చూస్తామన్న హామీ పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు తదనంతర చర్యలకు శ్రీకారం చుట్టారు. క్షేత్రస్థాయి నుంచి సమాచారం తెప్పించుకునే పనిలో పడ్డారు. అక్కడక్కడ మిగిలిఉన్న బాధితరైతుల వివరాలను గ్రామాల వారీగా రిపోర్టు తెప్పించుకుని ముఖ్యమంత్రికి సమర్పిస్తే వెంటనే ఆమోదిస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే 2018-19 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలోనే ఈ ప్రక్రియను ముగించేందుకు కసరత్తు జరుగుతోంది. అధికారుల అంచనా ప్రకారం ఈ పథకంలో లబ్ధి పొందలేని అర్హతగల రైతులను ఆదుకునేందుకు రూ.300 కోట్ల నుంచి రూ.400 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయి. చిన్న, సన్నకారు రైతు కుటుంబాలను ఆదుకునే విషయంలో ఆర్థిక భారం ఎంతైనా మరో ఆలోచన లేకుండా ప్రభుత్వం సానుకూల వైఖరితో ప్రభుత్వం ముందడుగు వేస్తోంది. అధికార, ప్రతిపక్షాలు రైతు రుణమాఫీ అంశంపై సవాళ్ళు, ప్రతిసవాళ్ళు విసురుకుంటున్న సందర్భంలో క్షేత్రస్థాయి నుంచి వాస్తవాలు మెల్లమెల్లగా వెలుగులోకి వస్తున్నాయి. రుణ విముక్తి పథకం పేరుతో రాష్ట్రవ్యాప్తంగా 26 లక్షల మందికిపైగా రైతు కుటుంబాలకు రూ. 17 వేల కోట్లు దశల వారీగా ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో మెజారిటీ రైతు కుటుంబాలు లబ్ధి పొందిన విషయం వాస్తవమే అయినప్పటికీ, అవగాహన రాహిత్యం, చైతన్యం లేకపోవడంవల్ల ప్రతి గ్రామంలోనూ పదుల ⇨ 3వ పేజీలో...



ఆ భూములపై రైతులకు హక్కులివ్వండి

పెద్దపల్లి మండలం కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం గ్రామాల్లో భూవివాదాన్ని పరిష్కరించాలి

అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశం

వివరాలు 3లో...



స్వచ్ఛ హైదరాబాద్‌కు రోబోలు

దేశంలో తొలి ప్రయోగం

నీటి సరఫరాకు వినూత్న ప్రణాళిక

500 అడుగుల వద్దనే సాగర్ జలాలు

ఔటర్ చుట్టూ రింగ్ మెయిన్

మండలిలో మునిసిపల్ మంత్రి కేటీఆర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: విశ్వనగరంగా ఎదుగుతున్న హైదరాబాద్ మహానగర పరిశుభ్రతకు రోబోలను ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశంలోనే తొలిసారి ఈ ప్రయోగాన్ని ప్రారంభించిన రాష్ట్రంగా తెలంగాణకు ఆ కీర్తి దక్కనుంది. ఆదివారం శాసనమండలిలో జరిగిన ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో హమీనుల్ హసన్ జాఫ్రీ అడిగిన ప్రశ్నకు మంత్రి కేటీఆర్ బదులిస్తూ నగరంలో ⇨ 3వ పేజీలో...

హైదరాబాద్ రోడ్లపైకి ఎలక్ట్రిక్ బస్సులు

సెప్టెంబర్‌లో 40, వచ్చే జనవరికి 60 9



విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న భద్రాద్రి రామాలయం

జగమేలే స్వామి.. జగత్ కల్యాణం నేడే

రాములోరి కల్యాణానికి భద్రాద్రి సర్వం సిద్ధం

నేడు శ్రీరామనవమి.. రేపు మహాపట్టాభిషేకం

ముత్యాల తలంబ్రాలతో సీఎం కేసీఆర్ రాక

ఒంటిమిట్టలో రాములోరి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం 10 లో



నకిలీ విత్తనాలు, ఎరువులతో మోసగిస్తే పీడీ యాక్ట్

పట్టుబడ్డ వెంటనే

నాన్‌బెయిలబుల్ కేసు

నేరం రుజువైతే జైలు

భారీ జరిమానా విధింపు

రేపు అసెంబ్లీ ముందుకు

విత్తనచట్టం ముసాయిదా

అదేరోజు చర్చ.. ఆమోదం

తక్షణమే అమలులోకి

స్వాగతిస్తున్న రైతులు



నకిలీ విత్తనాలు విక్రయిస్తూ పట్టుబడ్డ నిందితులు (ఫైల్)

హైదరాబాద్, ఆంధ్రప్రభ: కల్తీ, నకిలీ విత్తనోత్పత్తిదారుల విచ్చలవిడి ఆగడాలకు కళ్ళెం వేసే సమగ్ర విత్తన చట్టం ముసాయిదా సిద్ధమైంది. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఆ ముసాయిదా ఆమోదం పొందనుంది. వ్యవసాయ సంక్షోభానికి దారితీస్తున్న పరిస్థితులకు గల కారణాల్లో ప్రధానమైన నకిలీ విత్తనాలను పూర్తిగా నియంత్రించేందుకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత కఠినమైన చట్టాన్ని తీసుకువస్తోంది. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఆలోచనల మేరకు వివిధ శాఖల ఉన్నతాధికారులు, రాజ్యాంగ, న్యాయ నిపుణులతో కూడిన బృందం అన్ని అంశాలపై అధ్యయనం చేసి చట్టం ముసాయిదాను రూపొందించింది. ఇప్పటి వరకు దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా కఠినమైన నిబంధనలతో ఈ చట్టం త్వరలోనే అమల్లోకి రానుంది. నూతన విత్తన చట్టం ముసాయిదాకు ఇదివరకే మంత్రిమండలి ఆమోదముద్ర వేసిన విషయం తెలిసిందే. 27న అసెంబ్లీ ఉభయ సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

విశ్వసనీయంగా తెలిసిన సమాచారం మేరకు నకిలీ విత్తనాలతో రైతును మోసగిస్తే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసి అరెస్టు చేయనున్నారు. నేరం రుజువైతే జైలు శిక్షతో పాటు భారీ జరిమానాను కూడా విధించబోతున్నారు. ప్రతియేటా రైతాంగానికి జరుగుతున్న నష్టం, తదనంతర పరిణామాలు, నకిలీ విత్తనాలపై రాష్ట్రవ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు కొనసాగుతున్న నేపథ్యంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ విషయంలో ప్రతిపక్షాల రాద్ధాంతానికి అవకాశం లేకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. గడిచిన ఏడాది కాలంగా జరిగిన కొన్ని సంఘటనలను దృష్టిలో పెట్టుకుని బాదితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాజధానిలో ఆందోళన, జిల్లాల్లో కలెక్టరేట్ల ముట్టడితో అన్నదాతలు రోడ్డెక్కిన పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. నకిలీ విత్తనాలు తయారు చేసినా, వాటిని విక్రయించినా పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపాలని స్పష్టం చేశారు. ఇటీవల వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో మిరప విత్తనాలు కొనుగోలు చేసి మోసపోయిన రైతులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించిన ప్రత్యేక బృందాలు ⇨ 3వ పేజీలో...

టెలికంలో కోటి జాబ్స్

నైపుణ్యతకు పెద్దపీట

వచ్చే ఐదేళ్లు మంచిరోజులే

టీఎస్ఎస్సీ సీఈవో కొచ్చార్

న్యూఢిల్లీ: నిరుద్యోగులకు శుభవార్త. వచ్చే ఐదేళ్లలో టెలికాం రంగంలో కోటి ఉద్యోగాలు రానున్నాయి. మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా కంపెనీలు ఆయా రంగాల్లో ఉద్యోగులను నియమించుకోవాలని ఆలోచిస్తున్న నేపథ్యంలో ఉద్యోగాల కల్పన అనివార్యమౌతోందని టెలికాం సెక్టర్ స్కిల్ కౌన్సిల్ (టీఎస్ఎస్‌సి) అంచనా వేసింది. టీఎస్ఎస్‌సి సీఈవోఎస్‌పి కొచ్చార్ పీటీఐ సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉద్యోగ కల్పన అంశాన్ని ప్రస్తావిస్తూ.. టెలికాం రంగంలో ఇప్పటికే 40 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని ..వచ్చే ఐదేళ్ల నాటికి వారి సంఖ్య 14.3 మిలియన్లు అయ్యే అవకాశముందని తెలిపారు. తయారీ రంగంలోనే ఎక్కువ అవకాశాలున్నట్లు ఆయన పేర్కొన్నారు. సీఐఈఎల్ హెచ్ఆర్ రిపోర్టు ప్రకారం వివిధ టెలికాం ⇨ 3వ పేజీలో...

బావిలోకి ఆటో బోల్తా...



నిజామాబాద్: బావిలోనుంచి ఆటో, మృతదేహాలను వెలుపలికి తీస్తున్న పోలీసులు, సహాయక సిబ్బంది

బావి మింగేసింది!

11మంది దుర్మరణం... మరికొందరి కోసం గాలింపు

మృతుల్లో ఆరుగురు చిన్నారులు.. ఐదుగురు మహిళలు • పండుగ పూట పెనువిషాదం

మెండోర వద్ద ఘటన • ఓ చేత్తో బిడ్డ, మరోచేత్తో పైపు పట్టుకుని ప్రాణాలు నిలుపుకున్న ఓ తల్లి

మెండోర, ప్రభ న్యూస్: శ్రీరామనవమి పండుగ వేళ... ఆ కుటుంబాల్లో పెనువిషాదం నింపింది. మండల కేంద్రం ముప్కాల్ నుంచి సావెల్ వైపు వెళ్తున్న ప్రయాణికుల ఆటో... అదుపు తప్పి రోడ్డు పక్కనే ఉన్న బావిలోకి బోల్తాపడింది. ఈ ఘటనలో 11మంది మృతి చెందారు. మృతుల్లో ఆరుగురు చిన్నారులు, ఐదుగురు మహిళలు ఉన్నారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా, మెండోర మండల కేంద్రానికి సమీపంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఆటోలో పరిమితికి మించి ప్రయాణిస్తున్నట్లు సమాచారం. దాదాపు 19మంది ఆటోలో ప్రయాణికులు ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఇప్పటి వరకు 11 మృతదేహాలను వెలికితీశారు. ఆరుగురు ప్రాణాలతో ⇨ 8వ పేజీలో...



జనాభా ముప్పునకు వృద్ధితోనే చెక్!

• సామాజిక అంశాలపైనే జనాభా పెరుగుదల

• అధిక సంపద కొందరి వద్దే • వనరులూ వారి కంట్రోల్లోనే

• భారత్‌లో నియంత్రణకు దూకుడు అవసరం • సామాజిక వృద్ధే ముఖ్యం • అప్పుడే స్వచ్ఛంద నియంత్రణ సాధ్యం



న్యూఢిల్లీ: భారతీయ తల్లిదండ్రులకు సంతానాన్ని ఇద్దరికి మాత్రమే పరిమితం చేయాలని కోరుతూ దాఖలైన ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యాన్ని(పిల్) సుప్రీంకోర్టు ఈ మాసంలో తోసిపుచ్చింది. అది విధానపరమైన అంశమని, అది తాము జోక్యం చేసుకునేది కాదని కోర్టు స్పష్టం చేసింది. భారత్‌లో ఇద్దరు పిల్లల విధానం కోరుతూ అదొక్కటే కాదు ఈ నెలలో కనీసం అలాంటి ఐదు వ్యాజ్యాలు ఉన్నట్టుండి కోర్టు ముందుకు వచ్చాయి. వనరుల కొరత, పర్యావరణ ⇨ 8వ పేజీలో...

ముందు మీ అబ్బాయి అవినీతి తేల్చండి!

అమిత్‌షాపై ఏపీ సీఎం చంద్రబాబు మండిపాటు 2

గడువు ప్రకటించి దీక్షకు పవన్?!

ప్రత్యామ్నాయ కూటమి దిశగా జనసేనాని అడుగులు

నేడు జనసేన ఉన్నతస్థాయి భేటీ • హాజరవుతున్న సీపీఐ, సీపీఎం

అమిత్‌షా లేఖపై చర్చ

2 లో

తెలుగు రాష్ట్రాలకు నూతన గవర్నర్లు..?

• తెలంగాణకు శర్మ... ఆంధ్రప్రదేశ్కు కిరణ్బేడీ..!

అమరావతి, ఆంధ్రప్రభ: రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ శరవేగంగా మారి పోతున్న రాజకీయ పరిణామలను నిశితంగా గమనిస్తున్న కమలనాథులు వాటిని తమకు అనుకూలంగా మలుచుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇందుకు భాజపా అగ్రనేతలు ప్రధాని మోదీ, జాతీయ అధ్యక్షుడు అమిత్ షాలు సరికొత్త వ్యూహాన్ని తెరమీదకు తీసుకొచ్చేందు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇందుకు గతంలో ఏపీ బీజేపీ అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు రాసిన లేఖను ఆయు ధంగా మలచుకునే ప్రయత్నం ఆరంభించారు. ఆలేఖ ఆధారంగా ఉభయ తెలుగు రాష్ట్రాల గవర్నర్లను మార్చేందుకు కమల దళం నిర్ణయించినట్లుగా అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం.

ప్రస్తుతం పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్గా పనిచేస్తున్న కిరణ్ బేడీని ఆంధ్రప్రదేశ్ గవర్నర్గా నియమించేందుకు యోచన చేస్తున్నారు. గతంలో సంచలన పోలీస్ అధికారిణిగా పనిచేస్తూ స్వచ్ఛంద పదవీ విరమణచేసిన కిరణ్ బేడీ ఆటుపిమ్మట 2014 ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలోకి దిగి ఓటమిపాలైయ్యారు. ఆంధ్రప్రదేశ్లో రాజకీయ సమీకరణలు మారిన నేపథ్యంలో, బీజేపీ, టీడీపీలు ఏడముఖం, పెడముఖంగా వ్యవహరిస్తున్న తరుణంలో సమర్ధవంతమైన పోలీసు అధికారిణిగా పేరుతెచ్చుకున్న కిరణ్ బేడీ ఏపీ రాజకీయాలను చక్కదిద్దేందుకు ట్రబుల్ షూటర్గా ఉపయోగించుకోవాలని మోదీ ప్రభుత్వం ఆలోచనగా ఉన్నట్లు తెలిసింది. ప్రత్యేకహోదా విషయంలో కేంద్రంలోని మోదీ ప్రభుత్వంతో టీడీపీ ప్ర భుత్వం ప్రత్యక్షంగానే ఎదురుదాడికి దిగడం, కేంద్రమంత్రివర్గం నుండి తమ పార్టీకి చెందిన మంత్రులను రాజీనామా చేయించడంతోపాటు భాగస్వామ్యం నుండి తప్పుకోవడంతో రెండు పార్టీల మధ్య మిత్రుత్వం కాస్తా శత్రుత్వంగా మారిపోయారు. ఈ పరిస్థితుల్లో అటు రాజకీయ రంగంలోనూ, ఇటు సామాజిక రంగంలోనూ పేరుప్రతిష్టలు తెచ్చుకున్న కిరణ్ బేడీని ఏపీ గవర్నర్గా నియమించి ప్రస్తుతం ఏర్పడిన రాజకీయ అనిశ్చితిని తొలగించేదిశగా మోదీ ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది.

ఒకవేళ తెలంగాణ రాష్ట్ర గవర్నర్గా ఈఎస్ఎల్ నరసింహన్ను కొనసా గించని పక్షంలో ఆయన స్థానంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ పూర్వ కార్యదర్శి సీవీఎల్ శర్మను నియమించవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. సమైఖ్య రాష్ట్రంలో సమున్నత అధికారిగా పేరుతెచ్చుకున్న శర్మ పాలనారంగంలో దిట్టగా, సామా జిక సమస్యలను పరిష్కారకర్తగా వార్తలకెక్కారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వంతో టీఆర్ఎస్ ప్రభుత్వం కయ్యానికి దిగుతుండటంతోపాటు ఆపార్టీ అధినేత కే చంద్రశేఖర రావు బీజేపీ, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా మూడో ఫ్రంట్ను ఏర్పాటు చేయడానికి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, నేతలతో చర్చిస్తున్న నేపథ్యంలో శర్మను నియమించడం ద్వారా కేసీఆర్కు ముకుతాడు వేయాలనే ఆలోచనకు బీజేపీ పెద్దలు వచ్చినట్టు తెలుస్తోంది.

మీ అబ్బాయి అవినీతి తేల్చండి!

• అమిత్షాపై చంద్రబాబు మండిపాటు

అమరావతి, ఆంధ్రప్రభ: నామీద, నాప్రభుత్వం మీద అవినీతి కేసులు వేసేదేంటి? ముందు మీ కుమారుడి అవినీతి వ్యవహారాన్ని తేల్చాలని బీజేపీపై తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎంపీలతో జరిగిన టెలికాన్ఫరెన్స్లో బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్షాపై విరుచు కుపడ్డారు. తన కొడుకుపై వచ్చిన ఆరోపణలకు అమిత్షా తొలుత సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వ్యవస్థలను భ్రష్టుపట్టించిందని మండిపడ్డారు. ఇంతగా నీతులు చెబుతున్న బీజేపీ ఉత్తరప్రదేశ్లో ఒక్క రాజ్యసభ సీటుకోసం ఎంతగా దిగజారిందో ప్రజలకు తెలుసని అధినేత ధ్వజమెత్తారు. అదేవిధంగా గుజరాత్లో రాజ్యసభ సీటుకోసం ఏంచేసిందో కూడా తెలుసునన్నారు. రాష్ట్రంలో రాజ్యసభ ఎన్నికల్లో మూడో సీటుకు సంబంధించి ఇద్దరు ఎమ్మెల్యేలు మాత్రమే తక్కువగా ఉన్నా విలువలకు కట్టుబడి పోటీపెట్టలేదని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టంచేశారు.

• జూన్లో కాళేశ్వరం వెట్రన్

మే నాటికి టన్నెల్ నిర్మాణం

• ప్రత్యేక విమానాల్లో రానున్న భారీ మోటార్లు • బ్యారేజీల పనుల్లో పెరిగిన వేగం • ఖరీఫ్కు తొలిదశ ఫలం : మంత్రి హరీశ్రావు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబం ధించిన తొలిదశ వెట్ రన్ జూన్లో నిర్వ హించాలని నీటిపా రుదల శాఖ నిర్ణయించింది. గోదావరి జలాలను ఒడిసిపట్టి మళ్ళి ంచే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సాగునీటి ప్రాజెక్టు ఫలితమిచ్చే దిశగా సాగు తోంది. ప్రాజెక్టుపనులు శరవేగంగా సాగు తుండగా, వివిధ ప్యాకేజీల పనులు దాదాపు పూర్తయ్యాయి. ప్రాజెక్టులో భాగం గా ప్యాకేజీ 6నుండి 12వరకు 149కిమీ మేర కాల్వలు, టన్నె ళ్ళు నిర్మించాల్సి ఉండగా.. మొత్తం టన్నెళ్ళ నిర్మాణం దాదా పు పూర్తికావొచ్చింది. 94.27కిమీ టన్నెళ్ళనిర్మాణంలో 89.85 కిమీ దూరం టన్నెళ్ళనిర్మాణం ఇప్పటికే పూర్తయింది. ప్యాకేజీ-7పరిధిలో 22.48కిమీ ఉండగా, 22.36కిమీ పని పూర్తయింది. ప్యాకేజీ-6లోని మొత్తం 19.06కిమీ నిర్మాణం పూర్తయింది. మిడ్మానేరు దిగువన ప్యాకేజీలు -10,11, 12ల పరిధిలో 32.42కిమీ టన్నెళ్ళ తవ్వాల్సి ఉండగా.. 31.54 కిమీ తవ్వకం పూర్తయింది. వచ్చే నెలాఖరుకు మిగతావనులు పూర్తవుతాయని నీటిపారుదల శాఖ వర్గాలు తెలిపాయి. పెం డింగ్ పనులన్ని పూర్తిచేసి.. వచ్చే జూన్లో వెట్రన్ నిర్వహిం చాలని నీటిపారుదల శాఖ భావిస్తోంది. ఈ ఏడాది ఖరీఫ్కు ప్రాజెక్టు పాక్షిక ప్రయోజనాలు రైతాంగానికి అందించాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం అందుకు అనుగుణంగా పనులు నిర్వహిస్తోంది. ప్రాజెక్టుకు అవసరమైన భారీమో టార్లను విదేశాలలో తయారుచేస్తుండగా, ఇప్పటికే పలు యంత్రాలు చేరాయి. రవాణా విషయంలో నెలల తరబడి జాప్యం జరిగే పరిస్థితి ఉంటే ప్రత్యేకరవాణావిమానాలద్వారా భారీమోటార్లు తెప్పించాలని మంత్రి హరీష్ జలసౌధ అధి కారులను ఆదేశించారు, అందుకు సంబంధించిన సన్నహాలు జరుగుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా గోదావరి నదిపై నిర్మిస్తున్న బ్యారేజీలు, పంప్హౌజ్లు, టన్నెల్స్, సర్జ్పూల్స్ నిర్మాణాల వేగం పెంచడానికి రోజువారీ టార్గెట్లు ఫిక్స్ చేశారు. ఒక్కో పని దగ్గర ఒక్కో రకంగా 3500నుండి 4వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా ఏ రోజు లక్ష్యాలు.. ఆ రోజే అధిగమిస్తున్నారు.

నాలుగు లింకుల్లో కీలకం..

ప్రాజెక్టులో భాగంగా లింక్ 1,2,3,4ల నుండి 2018-19 ఆర్థిక సంవత్సరంలో పాక్షికంగా నీరందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎల్లంపల్లి ప్రాజెక్టు నుండి మిడ్మానేరు వరకు, తర్వాత మల్లన్నసాగర్ వరకు క్షేత్రస్థాయిలోని సాగునీటి పనుల్లో పూర్తి పురోగతి సాధించినట్టు ప్రభుత్వం వెల్లడిం చింది. లింక్-1 ద్వారా మేడిగడ్డ నుండి ఎల్లంపల్లి మార్గంలో 30వేల ఎకరాలు, లింక్-2 ద్వారా ఎల్లంపల్లి నుండి మిడ్ మానేరు రిజర్వాయర్ వరకు ఉన్న ప్యాకేజీ-6,7,8లను పూర్తిచేసే సంకల్పంతో వడివడిగా కదులుతుంది. లింక్-3లో భాగంగా మిడ్మానేరు రిజర్వాయర్ నుండి అప్పర్ మానేరు రిజర్వాయర్, లింక్-4 ద్వారా మిడ్మానేరు నుండి కొండ పోచమ్మ రిజర్వాయర్(ప్యాకేజీ 10నుండి 14) పూర్తిచేసే నిర్ణ యించే వ్యూహంలో ప్రభుత్వం ఉంది. లింక్-3, లింక్-4 అత్యంత కీలకమైనవి. వీటి ద్వారా గరిష్ట ఆయకట్టుకు సాగునీరు అందాల్సి ఉంది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ప్రాజెక్టుకు సంబంధించి నిధుల సేకరణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేసిన ప్రభుత్వం ఆర్థిక రుణాన్ని మూడు కన్సార్టి యంల నుండి సేకరించింది. ఆంధ్రాబ్యాంక్ ఆధ్వర్యంలోని కన్సార్టియం నుండి రూ.7,400 కోట్లు, పంజాబ్ నేషనల్ కన్సార్టియం ద్వారా రూ.11,400 కోట్లు, విజయాబ్యాంకు ద్వారా రూ.2,150కోట్లు రుణంగా తీసుకుంది. వీటికి అదనం గా రూ.12,067కోట్ల మొత్తాన్ని సబ్స్టేషన్లు, ఎలక్ట్రో మెకానికల్ భాగాల పనులకు ఇచ్చేందుకు పవర్ ఫైనాన్స్ కార్పో రేషన్ అంగీకరించింది. స్పెషల్ పర్పస్ వెహికిల్ ద్వారా ప్రభు త్వం రుణాలు సేకరిస్తోంది. మొత్తం రూ.80వేల కోట్ల వ్యయంతో నిర్మించనున్న ప్రాజెక్టులో రూ.22,875వేల కోట్లు ప్రభుత్వం ఇప్పటికే ఖర్చుచేసింది. ఈ ఏడాది రాష్ట్రప్రభుత్వం బడ్జెట్లో క ూడా కాళేశ్వరానికి భారీ కేటాయింపులు చేసింది. ఈ ఏడాది రూ.5386కోట్లు కేటాయించిన ప్రభుత్వం పెద్ద ఎత్తున తీసుకునే రుణాలను వీటికి అదనంగా జత చేయనుంది. గత ఏడాది రూ.10వేల కోట్లకు పైగా విలువైన పనులు జరగ్గా, ఈ ఏడాది కూడా అదే స్థాయిలో పనులు జరిగే అవకాశం ఉంది.

కాళేశ్వరం లింక్ 7 వేగం పెరగాలి

కాళేశ్వరం ప్రాజెక్టు లింక్ 7కు చెందిన 20,21,22 ప్యాకేజీల పనులను వేగవంతం చేయాలని రాష్ట్రనీటిపారుదల శాఖామంత్రి తన్నీరు హరీష్రావు అధికారయంత్రాంగాన్ని, ఏజెన్సీలను ఆదేశించారు. నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలకు సాగునీరందించే ఈ ప్యాకేజీల పనులపై మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డితో కలిసి ఆదివారం అసెంబ్లీ కమిటీహాలులో హరీష్రావు సమీక్షించారు. క్షేత్రస్థాయిలో పనుల పరిశీలనకు ఏప్రిల్ 3,4తేదీలలో జిల్లాల్లో పర్యటిస్తానని ఈ సందర్భంగా హరీష్ తెలిపారు. ఈ మూడు ప్యాకేజీల ప్రత్యేక పర్యవేక్షణకు ఒక ఎస్ఈని నియమించాలని ఇరిగేషన్ ఉన్నతాధికారులను మంత్రి ఆదేశించారు. 21,22 ప్యాకేజీల కింద కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలో ప్రతిపాదించిన 4లక్షల ఎకరాలకు సాగునీరందించే కాళేశ్వరం పనులు మరింత వేగవంతం చేయాలన్నారు.

20,21,22 ప్యాకేజీలలో 6రిజర్వాయర్లను 8.50టి ఎంసిల స్టోరేజీ సామర్ధ్యంతో నిర్మిస్తున్నట్లు చెప్పారు. మధ్యప్రదేశ్లో విజయవంతమైన పైప్డ్ ఇరిగేషన్ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయినందున అగ్రిమెంట్ కుదుర్చుకుని వెంటనే పనులు ప్రారంభించాలని కోరారు.

ఇందల్ వాయి, రామడుగు కంజర, బొడ్డుమామిడి, ఎదుల్ల చెరువులను కాళేశ్వరం నీళ్ళతో నింపడానికి పరిశీలించాలని సూచించారు. ఆర్మూర్ నియోజకవర్గంలో హైడ్రాలజీ క్లియరెన్స్ ఉన్న లిఫ్ట్ పథకాలను ప్రభుత్వ ఆమోదానికి పంపాలని ఆదేశించారు.


యాదాద్రికి మహర్దశ

• 210 కి.మీ. ప్రధాన కాల్వ..52 డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం • మూడు పథకాలతో..సాగు బాగు • నల్గొండ ప్రతినిధులతో మంత్రి హరీశ్రావు సమీక్ష

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పిల్లాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి, బునాదిగానిపల్లి పథకాలతో యాదాద్రి భువనగిరి జిల్లాకు మహర్దశ లభిస్తుందని, 210కిమీ మేర ప్రధానకాలువ నిర్మిస్తున్నామని రాష్ట్ర భారీనీటిపారుదల శాఖా మంత్రి తన్నీరు హరీష్రావు అన్నారు. ఆదివారం అసెంబ్లీకమిటీ హాలులో ఈ మూడుపథకాల పనులను మంత్రి జగదీష్రెడ్డి తో కలిసి ఆయన సమీక్షించారు. ఈ పథకాలను జిల్లా అధికార యంత్రాంగం, ఏజెన్సీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి గురువారం ఈ మూడుకాల్వల పనులను సమీక్షించాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్ను మంత్రి కోరారు. కాల్వల నిర్మాణపనులను క్షేత్రస్థా యిలో పరిశీలించి పనులు వేగవంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులు, ఎమ్మెల్యేలకు సూచిం చారు. మూడుకాల్వల పనుల వేగవంతం కోసం ప్రతి 5కిమీ దూరంలో ఎఈఈ, డిఈఈలను డిప్యుటేషన్పై నియమించాలని మంత్రి హరీష్రావును ఆదేశించారు. కాలినడకన కాల్వల వెంట పర్యటించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ఈ పథకాలతో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజల దశాబ్దాల కల నెరవేరనుందని మంత్రి జగదీష్రెడ్డి తెలిపారు. 2006లోనే ఈ మూడుకాల్వలు కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరుచేసినా తూతూమంత్రంగా మొదలైపనులు జరగలేదన్నారు. తెలంగాణ రాష్ట్రఅవతరణ తర్వాత సిఎం కెసిఆర్ దూరదృష్టి వల్ల కాల్వలకు ప్రాణం వచ్చిం దన్నారు. పిల్లాయిపల్లి కింద భూదాన్పోచంపల్లి, రామన్నపేట, చిట్యాల, మునుగోడు మండలాల్లో 32గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. బునియాదిగాని పల్లి కింద బీబీనగర్, భువనగిరి, వలిగొండ, ఆత్మకూరు, మోత్కూరు, మోటకొండూరు, అడ్డగూడూరు మండలాల్లోని 48గ్రామాలలో రైతులకు సాగునీరు అందుతుందన్నారు. ధర్మారెడ్డిపల్లి పథకంలో వలిగొండ, రామన్నపేట, చిట్యాల, నార్కట్పల్లి మండలాల్లో 40గ్రామాల రైతులకు ప్రయోజనం లభించనుందన్నారు. ప్రధానకాలువకు మొత్తం 210కిమీ పొడవున నిర్మిస్తున్నట్లు చెప్పారు. పిల్లాయిపల్లిలో 18డిస్ట్రి బ్యూటరీలకు గాను వాటి సంఖ్య 46కు పెంచామన్నారు. పాతప్లాన్లో 30చెరువులు నింపాలని ప్రతిపాదించగా, ఇపుడు 80చెరువులను నింపాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. పిల్లాయిపల్లి ఆయకట్టు 7717ఎకరాలు ఉండగా, ఇపుడు 22,500ఎకరాలకు సాగునీరు అందిస్తామన్నారు. ధర్మారెడ్డి పల్లి కాలువలో 16డిస్ట్రిబ్యూటరీలు నిర్మించనున్నామని తెలి పారు. బునియాది గానిప ల్లిలో 18డిస్ట్రిబ్యూటరీలు నిర్మించి 57చెరువలు నింపుతామన్నారు. కొత్తగా 14,575ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందన్నారు. మొత్తం మూ డు పథకాల ద్వారా 60వేల ఎకరాలకు పైగా సాగు అవుతందని వివరించారు. పనులు వేగవంతం చేసేందుకు ప్రభుత్వం కృ తనిశ్చయంతో ఉందని, ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో ఎక్కడా ఆటంకాలు ఎదురుకాకుండా.. పనుల వేగానికి కృషిచేయాలన్నారు. సమీక్షా సమావేశంలో ప్రభుత్వవిప్ గొంగడి సునిత, ఎమ్మెల్యేలు వీరేశం, పైళ్ళ శేఖరరెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి, భాస్కర్రావు, గ్యాదరి కిషోర్, సిఈ సురేష్, ఎస్ఈ హమీద్ ఖాన్ పాల్గొన్నారు.

తాడోపేడో తేల్చుకుందాం

• ఏపీ ఎంపీలకు టెలీకాన్ఫరెన్స్లో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం



అమరావతి, ఆంధ్రప్రభ : ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా ఇచ్చే అంశంపై కేంద్రం అను సరిస్తున్న వైఖరి అత్యంత దారుణంగా ఉందని, ఇకపై తాడోపేడో తెల్చు కోవాలని తెలుగుదేశం ఎంపీలకు ఆపార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు దిశానిర్దేశం చేశారు. ఈశాన్య రాష్ట్రాలపై చూపిస్తున్న ప్రేమ ఆంధ్రప్రదేశ్పై ఎందుకులేదో ప్రశ్నిం చాలని సూచించారు. విజయ్మాల్యా, వైకాపా రాజ్య సభ సభ్యుడు విజయసాయిరెడ్డి అంశంలో బిజెపి చూపె డుతున్న వ్యత్యాసాన్ని నిలదీయాలని చెప్పారు. బ్యాంకులకు టోపీవేసి విదేశాలకు పరారైన విజయమాల్యాలకు పెద్ద తేడాలేదని ఇద్దరు ఆర్థిక నేరస్తులే అని అలాంటిది ఒకరికి ఒక న్యాయం, మరొకరికి ఇంకోన్యాయమా అంటూ కేంద్రప్ర భుత్వాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రప్ర భుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. విదేశాలకు పరారైన విజయమాల్యా రాజ్యసభ సభ్యత్వాన్ని రద్దు చేసినప్పుడు విజయసాయిరెడ్డి సభ్యత్వాన్ని ఎలా కొనసాగిస్తారని ధ్వజమెత్తారు. పైగా ఆయనను ప్రధాన మంత్రి కార్యాల యంలోనే ఉంటున్నారని దీనికి సమాదానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంద న్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉండ వల్లిలోని తన నివాసం నుంచి టిడిపి ఎంపిలతో టెలీకాన్ఫ రెన్సె నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జాతీయ అధ్యక్షుడు తనకు రాసిన లేఖకు అసెంబ్లీలోనే సమాధానం ఇచ్చానని, కేంద్రం ఇచ్చిన నిధుల న్నింటికి యూసీలు ఇచ్చినా ఇవ్వలేదని చెప ్పడం పచ్చి అబ ద్ధమని మండి పడ్డారు. యూసీలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని రుజువుచేస్తే తన ఎంపి పదవికి రాజీనామా చేస్తానని సీఎం రమేష్ సవాలుకూడా చేశారని దీంతో బిజెపి ఎన్నక్కితగ్గిందన్నారు. ఆర్థిక లోటుకు సంబం ధించి యూసీలు ఇవ్వా ల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వెనుకపడిన జిల్లాలకు రూ.1050 కోట్లు ఇస్తే రూ.940 కోట్లకు యూసీలు ఇచ్చామని, ఇవి ఇవ్వకపోతే ఆతరువాత ఇవ్వాల్సిన వాయిదాని నిలిపి వేస్తారన్న విషయాన్ని తెలుసుకోవా లన్నారు. యూసీలు ఇవ్వడంలో దేశంలోనే మూడో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అయినాసరే బిజెపి అవాస్తవాలు చెబు తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ఇచ్చే నిధులను ఆంధ్ర ప్రదేశ్కు ఇవ్వడం బిజెపికి ఇష్టంలేదని, అందుకే ఈ విధంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. కావాలని కొందరు బిజెపి నేతలు టిడిపి పై అవినీతి ఆరో పణలు చేస్తున్నారని, ఇవే ఆరో పణలు గతంలో వైసీపి చేసినప్పుడు టిడిపిని ఏ విధంగా సమ ర్ధించారని చంద్రబాబు నాయుడు బిజెపి నేతలను ప్రశ్నిం చారు. ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులు బిజెపి చేస్తున్న ఆరో పణలను తిప్పికొట్టి ప్రజలకు వాస్తవాలను వివరించాలని దిశానిర్దేశం చేశారు.

అవిశ్వాసంపై మీ వైఖరేంటి?

• వైకాపా, జనసేనలకు జేడీశీలం సూటి ప్రశ్న



అమరావతి, ఆంధ్రప్రభ: బీజేపీ విషయంలో వైకాపా, జనసేన పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం డిమాండ్ చేశారు. బీజేపీకి వైకాపా ఎందుక ు మద్దతు ఇస్తున్నది..బీజేపీపై, ప్రత్యేక హోదాపై పవన్ తన వైఖరిని స్పష్టం చేయాలని కూడా ఆయన డిమాండ్ చేశారు. వచ్చే ఎన్నికల్లో తమ సహకారంతోనే తెలుగురాష్ట్రాల్లో ప్రభుత్వాలు ఏర్పాటవుతాయని ఆయన విశ్లేషించారు. కాంగ్రెస్ బెటరని ప్రజలు ఇపుడు అభిప్రాయపడ్తున్నారని, కాంగ్రెస్ చేసిన మేలు ప్రజలకు ఇపుడు అర్థమవుతుందని ఆయన అన్నారు. ఈ నెల 27వ తేదీన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్లో అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెడ్తుందని ఇందుకు సంబంధించి లోక్సభలో ప్రతిపక్ష నేత మల్లి ఖార్జునఖర్గే ఇప్పటికే నోటీసులు ఇచ్చారని శీలం తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయం ఆంధ్రరత్నభవన్లో శీలం విలేఖరులతో ఆదివారం మాట్లాడారు. రాష్ట్రానికి ఇవ్వాల్సిన వాటి కంటే ఎక్కువే ఇచ్చామంటు బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్షా లేఖలో అన్నీ అబద్దాలు, వక్రీకరణాలే చేశారని అన్నారు. కేంద్ర నిధులతో సంబంధం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుచేసిన నిధులన్ని రాష్ట్రం భరించాల్సిన పది శాతంగా పరిగణించి ప్రాజెక్టులకయ్యే పూర్తి ఖర్చు కేంద్రమే భరించాల్సి ఉండగా ఈ అంశంలో అమిత్షా పూర్తిగా వక్రీక రించారన్నారు. బుందేల్ఖండ్ తరహా ప్యాకేజీ ఇస్తామని తాము విభజన బిల్లులో పేర్కొన్నామని శీలం తెలిపారు. కనీసం ఆ విధానంతో పోల్చుకున్నా రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటా ఇప్పటి వరకు అందలేద న్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే సంస్థలకు ఇచ్చిన నిధుల ను కూడా రాష్ట్రప్రభుత్వానికి ఇచ్చినట్లుగా తన లేఖలో పేర్కొనడం విచారకరమని అన్నారు. ఆంధ్రప్రదేశ్కు ప్రత్యేక హోదా ప్రకటించాలని తమ నేత సోనియాగాంధీ ప్రధాన మంత్రికి రెండు మార్లు లేఖలు రాశారని తెలిపారు. ప్రత్యేక హోదా కోసం కాంగ్రెస్ పార్టీ రాజీ లేకుండా పోరాడ్తుం దన్నారు. సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా హోదా మలు చేస్తుం దని ఈ విషయాన్ని ఏఐసిసి అధ్యక్షుడు రాహుల్గాంధీ ఇప్పటికే ప్రకటించారని శీలం తెలిపారు. రాజధాని భూమి పూజకు మోడీ వచ్చి చెంబుడు నీళ్లు, మట్టి ఇచ్చిన రోజే నిలదీయాల్సిన ముఖ్యమంత్రి ఆలస్యంగా కళ్లు తెరచి అన్యాయం జరిగిపోయిందని మాట్లాడడం చంద్రబాబు నాయుడు వైఫల్యమేనని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లెక్కలు బైటపెట్టాలని డిమాండ్ చేశారు. అవినీతి కారణంగా చంద్రబాబునాయుడు పరిపాలనపై పట్టు కోల్పోయారని అన్నారు. వైకాపా దళితులను తీసుకు పోయి బిజెపి చేతిలో పెడుతోందని అన్నారు.

బీజేపీకి అవిశ్వాస భయం



మడకశిర, ప్రభ న్యూస్: ప్రత్యేక హోదా కోసం పార్ల మెంట్లో ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణానికి బిజెపి పార్టీ అనుమతి ఇస్తే వారి బ్రతుకు, వారి బండారం బయట పడు తుందని అందుకే కప్పదాతలు వేస్తున్నారని రాష్ట్ర ఎపిసిసి అధ్య క్షులు రఘువీ రారెడ్డి ఆరోపిం చారు. అనంతపురము జిల్లా నీలకంఠాపు రంలోని ఆయన స్వగృహంలో రఘువీరారెడ్డి పాత్రికే యులతో మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రజా విశ్వాసాలను పరిగణలోకి తీసుకోకుండా పార్లమెంట్ ను ఒక ప్రైవేట్ ఎస్టేట్గా తయారు చేసిందని ఆయన ఘాటుగా విమర్శించారు. ప్రత్యేకహోదా రావాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీ వలనే సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేక హోదాను ప్రాంతీయ పార్టీలు సాధించలేవన్న నగ్న సత్యాన్ని గ్రహించాలన్నారు. అందులోను అమిత్షా లేఖలో ప్రత్యేక హోదాపై బిజెపి తీరు వ్యక్తమైందని కావున బిజెపి ఇవ్వదని ఇక ఇవ్వాల్సింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనన్నారు. ప్రత్యేక హోదా విషయంలో అందరు మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ మాత్రం హోదాతో పాటు విభజన చట్టంలోని హామిలను నెరవేర్చడానికి కట్టుబడి వుందని ఆయన తెలిపారు.

అమిత్ షా, బాబు లెక్కలు మోసం..

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీడీపీ ఇద్దరూ ఐదు కోట్లు ఏపీ ప్రజలను నమ్మించి మోసం చేశారని, ప్రత్యేకహోదా ఇస్తే కాంగ్రెస్కు మంచి పేరు వస్తుందని టీడీపీ, బీజేపీ ఇద్దరు కుట్ర చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.రఘువీరా రెడ్డి ఒక ప్రకటనలో ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు నాలుగు సంవత్సరాలు కలిసి ఉండి, ఇప్పుడు ఒకరికొకరు అధికార, ప్రతిపక్షాలుగా వారి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారని అన్నారు. తాడేపల్లిగూడెంలో బీజేపీ అధ్యక్షుడు అమిత్షా 1.40 కోట్లు లెక్కలు చెప్పినప్పుడే ముఖ్యమంత్రి స్పందించాల్సిందని ఆయన అన్నారు.

మలి పోరాటంపై

జగన్ కసరత్తు


• నేడు ఎంపీలతో భేటీ...తాజా రాజకీయ పరిణామాలపై చర్చ

అమరావతి, ఆంధ్రప్రభ: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆపార్టీ ఎంపీలతో సోమవారం భేటీ కానున్నారు. పార్లమెంటులో సమా వేశాలు జరుగుతున్న తీరు, అవిశ్వాస తీర్మానం అంశాలపై ఎంపీలతో వైఎస్ జగన్ చర్చించనున్నారు. మంగళవారం నుంచి పార్లమెంట్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఎంపీలకు ఆయన దిశానిర్ధేశం చేయనున్నారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న వైఎస్ ఆర్ సీపీ ఎంపీలు కేంద్ర ప్రభుత్వంపై వరుసగా అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇస్తున్న సంగతి తెలిసిందే. అయితే, పార్లమెంట్ ఉభయసభల్లో ప్రతిపక్ష సభ్యుల ఆందోళనతో గందరగోళ పరిస్థితులు నెలకొవడం. సమావేశాలు వరుసగా వాయి దా పడుతుండటం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజకీ యా, జాతీయ స్థాయిలో జరుగుతున్న రాజకీయ పరిణా మాలపై పార్టీ ఎంపీలతో వైఎస్ జగన్ చర్చించ నున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రకు శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా సోమవారం విరామం తీసుకో నుంది. ప్రస్తుతం గుంటూరు జిల్లా నర్సారావుపేట నియో జకవర్గంలో వైఎస్ జగన్ పాదయాత్ర కొనసాగుతోంది.

నూతన ప్రత్యామ్నాయ కూటమి ఏర్పాటు దిశగా

జనసేనాని అడుగులు

• వామపక్ష పార్టీలతో వేదిక • నేడు జనసేన కార్యాలయంలో ఉన్నతస్థాయి భేటీ • హాజరవుతున్న సీపీఐ, సీపీఎం కార్యదర్శులు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలుగు రాష్ట్రాల్లో నూతన ప్రత్యామ్నాయ కూటమిని ఏర్పాటు చేసేందుకు జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు ప్రచారం జరుగు తోంది. ఈ కూటమి ద్వారానే వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అభ్యర్థులను ఎంపిక చేసి ముందుకు సాగాలని ఆయన సంకల్పించినట్లు సమాచారం. కూటమి ఏర్పాటు, భవిష్యత్ కార్యా చరణపై చర్చించేం దుకు సోమవారం ఉదయం 11 గంటలకు ఇక్కడి జనసేన పార్టీ కార్యాల యంలో ఆంధ్రప్రదేశ్కు చెందిన వామపక్ష పార్టీల కార్యద ర్శులు రామకృష్ణ, మధులతో సమా వేశమ వుతున్నట్లు సమాచారం. ఏపీ ముఖ్యమంత్రి చంద్ర బాబుకు, భారతీయ జనతాపార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్షా రాసిన సుదీర్ఘ లేఖపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించ నున్నట్లు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఇచ్చిన నిధులు, మంజూరైన పథకాలు, విశ్వ విద్యాల యాలు తదితర వివ రాలను సేకరించే పనిలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ నిమగ్న మయ్యారు. అమిత్ షా రాసిన లేఖలో వాస్తవాలు ఎన్ని ఉన్నాయి? నిజంగా ఆయన చెప్పినట్లు రాష్ట్రానికి నిధులు అందాయా? ఒకవేళ అందితే.. తెలుగుదేశం ప్రభుత్వం వాటిని ఎలా ఖర్చు చేసింది? ఆ లెక్కల సంగతేంటి? ప్రత్యే క హోదా ఇస్తానని కేంద్రం ఎందుకు మాట మార్చింది? ఆ తర్వాత హో దాతో కూడిన ప్యాకేజీని ఇస్తామని ప్రకటించి ఎందుకు వెనక్కి తగ్గింది? ఇస్తానన్న ప్యాకేజీకి చట్టబద్ధత కల్పిం చాలని రాష్ట్రం డిమాండ్ చేసినా ఆ విషయాన్ని ఎందుకు విస్మరించింది? అన్న అంశాలపై సోమ వారం నాటి సమావేశంలో చర్చించనున్నట్లు తెలు స్తోంది. ప్రత్యేక హోదా సాధనకు ఇటీవల ఏపీ వ్యాప్తంగా జాతీయ రహదారులను దిగ్బం దించిన తర్వాత మారిన రాజకీయ పరిస్థితులను అధ్యయనం చేసి రానున్న కాలంలో ఇంకా ఏ తరహా ఉద్యమాలు నిర్మించాలో ఆ అంశాలను చర్చించి ఒక నిర్ణయానికి రానున్నట్లు సమా చారం. వైఎస్ఆర్ సీపీ, తెలుగుదేశం పార్టీలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానం నోటీసుపై మంగళవారం లోక్సభలో చర్చ జరిగే అవకాశం ఉందని భావిస్తున్నందున ఈ పరిణామాలు ఎటువైపు దారితీస్తాయో? అన్న విషయాన్ని క ూడా అధ్యయనం చేయాలని భావిస్తున్నారు. అమిత్ షా రాసిన లేఖపై ఏపీ సీఎం చంద్రబాబు శాసనసభ వేదికగా ఇచ్చిన సమాధానాన్ని కూడా ఈ సమావేశంలో ప్రస్తావిం చనున్నట్లు చెబు తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల్లో ప్రజలను జాగృతం చేసి ప్రత్యేక హోదా సాధనకు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మించాలన్నది పవన్ కల్యాణ్ ఆలోచనగా తెలుస్తోంది. అవసరమైతే హోదా సాధనకు ఆమరణ నిరాహారదీక్షకు కూడా వెనుకా డరని చెప్పిన పవన్ కల్యాణ్ ఆ అంశాన్ని కూడా చర్చించి దీక్షను ఎప్పుడు చేపడితే బాగుంటుందన్న అంశాన్ని ప్రస్తావించి.. అందుక నుగుణంగా నిర్ణయం తీసుకో నున్నారు.



'లేపాక్షి' అదరాలి

లేపాక్షి ప్రభ న్యూస్: పర్యాటక కేంద్రమైన లేపాక్షిలో ఈ నెల 31, ఏప్రిల్ 1వ తేది జరిగే నంది ఉత్సవాలను దేశ విదేశాలలో చాటే విధంగా నిర్వహించాలని హిందూపురం శాసనసభ్యులు నంద మూరి బాలక్రిష్ణ తెలిపారు. ఆదివారం ఉదయం కొడికొండ చెక్ పోస్టు నుండి లేపాక్షి నంది విగ్రహం వరకు ఉత్సవాలు విజయ వంతం చేయాలని సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సైకిల్ ర్యాలీ ముగింపు సభలో బాలయ్య మాట్లాడు తూ తెలుగు భా షా సంస్కృతి, సంప్రదాయాలను మరిచి పోకూడదన్న ఉద్దేశం తోనే లేపాక్షి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 2016 నం ది ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నామని ఆ తరువాత 2018 లో లేపాక్షి ఉత్సవం జరుపుకోవడం మధ్య ముందుగా నీరు ఇవ్వాలని నాన్న గారి మానస పుత్రిక గాలేరు, నగరి, తెలుగు గంగ, హంద్రీ నీవా సుజల స్రవంతి ముఖ్యంగా నీరు ఇవ్వాలని, బిజెపితో కూడా ఫైట్ చేస్తున్నామని, వెనుకబడిన 2014 నుంచి 2017కు వారు ఇచ్చింది రూ. 1050 కోట్ల రూపాయలు అని చెప్పారు.

టెలికంలో కోటి జాబ్స్

(మొదటిపేజీ తరువాయి)

కంపెనీల ఏకీకరణతో గడిచిన నాలుగైదు నెలల్లో దాదాపు 40 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. మరో ఆరేడు నెలల్లో ఇంకా లక్ష మందికి ఉద్యోగ అభద్రతా భావం ఉంది. అయితే ఏడాది కాలం ముగిస్తే టెలికాం రంగంపై ఆశలు పెంచుకున్న నిరుద్యోగులకు అన్నీ శుభపరిణామాలే అని టీఎస్ఎస్సి పేర్కొనడం కొంత ఊరట కలిగిస్తోంది.

మెషన్ టు మెషన్ టెక్నాలజీకి భలే డిమాండ్

జాతీయ నైపుణ్యతాభివృద్ధి కార్పొరేషన్, ఇతర నిపుణుల అంచనా ప్రకారం మెషన్ టూ మెషన్ కమ్యూనికేషన్ వంటి టెక్నాలజీ కోర్సులు చదివిన వారికి ఎంతో డిమాండ్ ఉంటుందని కొచ్చార్ తెలిపారు. ఇక టెలికాం తయారీ , మౌలికవసతులు , సేవల అందించే కంపెనీల్లోనూ ఉద్యోగ కల్పన అవకాశాలు భారీగా ఉంటాయని చెప్పారు. భారత్‌లో తయారీ రంగం దినదినాభివృద్ధి చెందుతున్ననేపథ్యంలో టెలికాం రంగంలోనూ భారీగాఉపాధి, ఉద్యోగ అవకాశాలుంటాయని పేర్కొన్నారు. టెలికాం రంగంలో తయారీకి డిమాండ్ పెరగడంతో వచ్చే ఐదేళ్లలో ఆ రంగంలో ఉద్యోగుల సంఖ్య దాదాపు కోటి 50 లక్షల వరకు చేరుకోవచ్చని అన్నారు. కంపెనీలకు అవసరమైన రీతిలో నిరుద్యోగులను తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా శిక్షణా కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని చెప్పారు.స్కిల్ డెవలప్ మెంట్ సంస్థను కూడా అదే విధంగా రూపుదిద్దుకుంటే ఉద్యోగార్థులకు అవసరమైన శిక్షణ ఇవ్వొచ్చని ప్రభుత్వానికి కూడా ప్రతిపాదనలు పంపామని తెలిపారు.

ఉద్యోగులకు నైపుణ్యతా శిక్షణ

టెలికాం రంగంలో పనిచేస్తున్న వారికి సరైన నైపుణ్యత లేకుండా పనిభారం పెరిగి వారిలో ఉద్యోగ అభద్రతా భావం రావచ్చని..కాబట్టి వారికి అవసరమైన శిక్షణను కల్పించేందుకు స్కిల్ ఇండియాతో కలిసి పనిచేస్తున్నామన్నారు. టెలికాం రంగంలో పనిచేసే ఉద్యోగులకు అవసరమయ్యే నైపుణ్యతలో శిక్షణ ఇచ్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఇందుకోసం శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తామని అందుకయ్యే పెట్టుబడులను కూడా సిద్ధం చేసుకుంటున్నామన్నారు. తాము ప్రారంభించబోయే శిక్షణా కేంద్రాలకు పెద్దపెద్ద కంపెనీలు కార్పొరేట్ సోషల్ రెస్పొన్సబులిటీ కింద తమకు అవసరమయ్యే పరికరాలు..ఇతర వస్తువులు అందజేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉద్యోగార్థులకు అన్నివిధాలుగా నైపుణ్యులుగా తీర్చిదిద్దడం ద్వారా వారు ఉద్యోగాలు పొందడం కూడా చాలా సులువౌతుందని కొచ్చారు చెప్పుకొచ్చారు.

రుణ విముక్తికి మరో భరోసా

(మొదటిపేజీ తరువాయి)

సంఖ్యలో అర్హులైన రైతులు మిగిలిపోయారు. ఎవరిని సంప్రదించాలో తెలియక, అధికారులు పట్టించుకోక, బ్యాంకర్లు సకాలంలో స్పందించక కొంతమంది అభాగ్యులకు ఈ పథకం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది.

ఆనాడే మెదక్ జిల్లాలో 544 మంది రైతులు గుర్తింపు

తాజాగా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రైతు సంక్షేమంపై జరిగిన చర్చ వారికి జరిగిన అన్యాయాన్ని మరోమారు తెరపైకి తెచ్చింది. ఈ అంశంపై ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొంతమంది సభ్యులు ప్రభుత్వంపై నిందారోపణలు చేయడంతో క్షేత్ర స్థాయిలో నిరాదరణకు గురైన రుణమాఫీకి అర్హులైన రైతులు చైతన్యంతో ముందుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మొదట్లో ప్రభుత్వం జారీచేసిన మార్గదర్శకాలు రైతులందరికీ న్యాయం జరిగే విధంగా ఉన్నప్పటికీ, అధికారుల అలసత్వం, బ్యాంకర్ల హడావుడి నిర్వాకం కారణంగా అనేక మంది రైతులు ఆ పథకం ద్వారా లబ్ధి పొందలేకపోయారు.
ఈ పరిస్థితుల్లో పూర్వపు మెదక్ జిల్లాకు చెందిన 544 మంది రైతులు రుణమాఫీకి పూర్తిస్థాయి అర్హత కలిగి ఉన్నా ఇప్పటికీ వారి రుణ మొత్తాలు, వడ్డీభారం భరిస్తూనే ఉన్నారు. 2015, అక్టోబర్‌లో ప్రారంభమైన రుణమాఫీ జాబితాల తయారీ ప్రక్రియలో తమకు అన్యాయం జరిగిందంటూ అనేక సందర్భాల్లో సంబంధిత అధికారులకు బాధిత రైతులు మొర పెట్టుకున్నారు. కొంత మంది నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న అప్పటి కలెక్టర్ రొనాల్డ్ రోస్ రంగంలోకి విచారణ చేపట్టారు.



ఈ ప్రక్రియలో 12 గ్రామాలకు చెందిన 544 మంది రైతులు అన్ని అర్హతలు ఉన్నా లబ్ధి పొందలేరన్న విషయం బహిర్గతమైంది. అదే ఏడాది వీరి పూర్తి వివరాలతో కూడిన జాబితాలను కలెక్టర్ రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయానికి పంపించారు. అప్పటికే తుదిజాబితాల రూపకల్పన ప్రక్రియ ముగిసిందన్న సాకుతో సంబంధిత అధికారులు వీరి గురించి పట్టించుకోలేదు. ఫలితంగా రెండేళ్ళు గడిచినా వారు రుణ విముక్తులు కాలేకపోయారు. ఏ కోణంలో చూసినా అందుకు ప్రభుత్వం కారణం కాకపోయినప్పటికీ అధికారుల నిర్లక్ష్యపు ధోరణి అసెంబ్లీ వేదికగా పాలక పక్షాన్ని బోనులో నిలబెట్టినట్లయింది. అసెంబ్లీ వేదికగా రుణ మాఫీపై జరిగిన చర్చ నేపథ్యంలో అభాగ్యులుగా మిగిలిన 544 మంది అర్హత కలిగిన రైతుల జాబితా ఆంధ్రప్రభ చేతికి అందింది. 2015, అక్టోబర్ 26న కలెక్టర్ రొనాల్డ్ రోస్ స్వయంగా తన సంతకంతో ప్రభుత్వానికి సిఫారసు చేసిన లేఖ కూడా దొరికింది. వ్యవసాయశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్లు కూడా ధ్రువీకరించిన రైతుల జాబితాలను కూడా ఆనాడే ప్రభుత్వానికి పంపారు.

ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా వీరికి న్యాయం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఆ వివరాల ప్రకారం 12 గ్రామాల పరిధిలో 544 మంది రైతులకు రూ.14.84 కోట్ల మొత్తాన్ని ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. పూర్వపు మెదక్ జిల్లా అబ్లా పూర్ గ్రామంలో నలు గురు, అన్నారంలో 9 మంది, ఎల్లాపూర్‌లో 47 మంది, గాంధార్‌పల్లిలో 39 మంది, కొడపాకలో 141 మంది , కొత్తపల్లిలో 81 మంది, కుర్తివాడలో 25 మంది, లక్ష్మీనగర్‌లో 14 మంది, మిన్‌పూర్‌లో 11 మంది, నాగ్సాన్‌పల్లిలో 68 మంది, పొడ్చన్‌పల్లిలో 17 మంది, యూసుఫ్‌పేటలో 89 మంది రైతులు కలెక్టర్ సిఫారసు చేసిన జాబితాలో ఉన్నారు. ఇదే తరహాలో మండలాల్లోనూ రుణమాఫీ పథకంలో రకరకాల కారణాలవల్ల లబ్ధి పొందలేక పోయిన రైతులు ఉన్నట్టు తెలుస్తోంది.

దీన్నిబట్టి చూస్తే అసెంబ్లీలో ప్రతిపక్షాలు చేస్తున్న వాదనకు బలం చేకూరుతున్నాయి. ప్రతి జిల్లాలోనూ పెద్ద సంఖ్యలో లేకపోయినా వందల సంఖ్యలో అర్హులైన రైతులకు ప్రభుత్వం న్యాయం చేయలేక పోయిందన్న వాస్తవం స్పష్టమవుతోంది.

ఆ భూములపై రైతులకు హక్కులివ్వండి

- రెవెన్యూ అధికారులకు సీఎం కేసీఆర్ ఆదేశాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పెద్దపల్లి మండలం కాసులపల్లి, గోపయ్యపల్లి, పాలితం గ్రామాల్లో నెలకొన్న భూ వివాదాన్ని తక్షణమే పరిష్కరించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు రెవెన్యూశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు సీఎం స్పందించారు. ఈ మూడు గ్రామాలకు చెందిన 462 ఎకరాల భూ వివాదంపై విచారణ జరిపి తనకు నివేదిక అందజేయాలని సూచించారు. ఈ అంశంపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఆదివారం ప్రగతి భవన్‌లో సీఎంకు కలిశారు. ఈ బూమిలో గ్రామాలు వెలిశాయని, రోడ్లు, పాఠశాలలు నిర్మించారని తెలిపారు. 1950కి ముందు ఈ భూములన్నీ దేవాదాయశాఖ పరిధిలోనివని చెప్పారు. ఇటీవల జరిగిన భూ ప్రక్షాళన కార్యక్రమంలో ఈ మూడు గ్రామాల్లో సర్వే చేసిన అధికారులు భూ హక్కులను తేల్చలేక పోయారని ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో సానుకూలంగా స్పందించిన కేసీఆర్ వెంటనే అధికారులతో మాట్లాడి చర్యలకు ఆదేశించారు.

స్వచ్ఛ హైదరాబాద్‌కు రోబోలు

(మొదటిపేజీ తరువాయి)



భూగర్భ మురుగునీటి పారు దల, రోడ్ల శుభ్రత పనుల కోసం రోబోలను తెప్పిస్తున్నట్టు వెల్లడించారు. నగర ప్రజలకు ప్రతిరోజు నీటిసరఫరా కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యూహాత్మకంగా వినూత్న ప్రణాళిక సూచించారన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు వెంట రింగ్‌మెయిన్ పైప్ లైన్ నిర్మిస్తున్నామని అటు కృష్ణా, ఇటు గోదావరితోపాటు మంజీర వంటి నదీజలాలు ఎటు నుంచి వచ్చినా ఈ రింగ్ మెయిన్‌లో కలిశాకే నగరానికి సరఫరా అయ్యే విధంగా ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. రింగ్‌మెయిన్ పూర్తయితే నగర నీటి కొరతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. కేశవాపురం, చౌటుప్పల్ వద్ద ప్రత్యేకంగా రిజర్వాయర్లు కూడా నిర్మిస్తున్నట్టు వెల్లడించారు. జీహెచ్ఎంసీ పరిధిలో మొత్తం 537.24 ఎంఎల్ సామర్థ్యంతో 236 రిజర్వాయర్లు ఉన్నాయన్నారు. నగరంలోని 25 లక్షల కుటుంబాలకు ప్రతిరోజు నీటిసరఫరా జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. కృష్ణాజలాలను వీలైనంత అధికంగా ఉపయోగించుకునేందుకు నాగార్జున సాగర్ రిజర్వాయర్ నుంచి 500అడుగుల వద్ద కూడా నీటిని వాడుకునేలా పంపింగ్ మోటర్లు చేస్తున్నామన్నారు. నగర నీటి సరఫరాకు పంపింగ్ కింద ఏటా విద్యుత్ చార్జీలే రూ.60కోట్లు అవుతున్నాయన్నారు. యూనిట్‌కు రూ5.80 వంతున ఛార్జీలు చెల్లిస్తున్నట్టు తెలిపారు. నీటి సరఫరాలో 40శాతం ఎన్‌ఆర్‌డబ్ల్యు కింద రాబడిలేని సరఫరాగా ఉంటుందన్నారు. నగర అభివృద్ధిని దృష్టిలో ఉంచు కునే పలు సంస్కరణలు తెస్తున్నామన్నారు. సీవరేజి వ్యవస్థకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని సేకరించి నిక్షిప్తం చేస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీకి నగరం పరిధిలో 2000 ఎకరాలు ఉందని ఇందులో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యుత్ చార్జీల భారం తగ్గించనున్నట్టు మంత్రి కేటీఆర్ వెల్లడించారు.

మునిసిపల్ షాపుల్లో రిజర్వేషన్లు

నగరపాలక సంస్థ పరిధిలోని షాపుల్లో రిజర్వేషన్ల విధానం అమలు చేస్తున్నట్టు రాజేశ్వర్ రెడ్డి, రాములు నాయక్ తదితరులు అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిచ్చారు. నగరంలో 3862 షాపులు ఉండగా అందులో ఎస్సీలకు 580 షాపు లు రిజర్వ్ చేసి 413షాపులు కేటాయించామన్నారు. ఎస్టీలకు 232షాపలు రిజ ర్వ్ చేసి 154షాపులు కేటాయించినట్టు తెలిపారు. పట్టణ స్థానిక సంస్థలో 2120 కాంట్రాక్టులు ఉండగా అందులో ఎస్సీలకు 318 రిజర్వు చేసి 284 కేటా యించామని, ఎస్టీలకు 127రిజర్వ్ చేసి 88కాంటాక్టులు కేటాయించామని తెలి పారు. ఉద్యోగ ఖాళీలను కూడా త్వరలో భర్తీ చేస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు, ఎరువులతో మోసగిస్తే పీడీ యాక్ట్

(మొదటిపేజీ తరువాయి)

ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన నేపథ్యంలో ఈ అంశంపై సీఎం కేసీఆర్ సంబంధిత ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా మాట్లాడి దిశానిర్దేశం చేశారు. చట్టంలో పొందుపర్చాల్సిన అత్యంత కీలకమైన అంశాలపై మార్గదర్శకాలు జారీ చేశారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకుని సమస్యలను అధిగమిస్తూ ఆరుగాలం పంటలు పండించే రైతులను మోసగిస్తే ఇకపై చూస్తూ ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. విత్తన తయారీ కేంద్రాలపై నిఘా పటిష్టం చేయాలని, అప్పుడప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని వ్యవసాయ, విజిలెన్స్ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. రైతులను ఏ రంగంలో మోసం చేయాలని చూసినా ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని సీఎం స్పష్టంచేశారు. నకిలీ విత్తనాలపై జిల్లా కలెక్టర్ల ద్వారా నివేదికలు తెప్పించి బాధ్యులందరిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలన్నారు. బహిరంగ మార్కెట్లో నకిలీ విత్తనాలు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖను ఆదేశించారు.

ఆయా ప్రాంతాల్లో సంఘటనలను దృష్టిలో పెట్టుకుని సంబంధిత వ్యవసాయ, ఇతర అధికారులను కూడా సస్పెండ్ చేయాల్సిందిగా సీఎం సూచించారు. నకిలీ విత్తన తయారీదారుల ఆస్తులను స్వాధీనం చేసుకునే అవకాశాలపై చట్టపరంగా పరిశీలించాల్సిందిగా విజిలెన్స్ విభాగాన్ని ఆదేశించారు. ప్రజలకు నష్టం చేకూర్చే అక్రమార్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడేది లేదని కేసీఆర్ స్పష్టంచేశారు.



జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఆ దిశగా సర్క్యులర్లు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌కే జోషిని ఆదేశించారు.

రకరకాల విపత్తులు, కరువు కాటకాలతో తీవ్రమైన సంక్షోభంలో చిక్కుకున్న తెలుగు రాష్ట్రాల్లోని రైతులకు ప్రతి సీజన్‌లోనూ విత్తనాల విపత్తు తప్పడంలేదు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్ప డుతున్న వ్యాపారులు, డీలర్లు, లంచాలకు అలవాటుపడి వత్తాసు పలుకుతున్న అధికారులు ఒక రకమైన సమస్య అయితే, మార్కెట్‌లో దొరుకుతున్నవి దాదాపు ఎనభై శాతం నకిలీ విత్తనాలే కావడం మరో సమస్యగా అన్నదాతలు కష్టనష్టాలను చవిచూస్తున్నారు. ఏవి నకిలీవో, ఏవి నాణ్యమైనవో తెలియక ప్రతియేటా విత్తనాల ఎంపికలో కొత్తకొత్త సమస్యలు ఉత్పన్నమవుతూనే ఉన్నాయి. అత్యధిక ధరలుండే పత్తి విత్తనాల విషయంలో మరింత గందరగోళ పరిస్థితులు తలెత్తుతున్నాయి. రైతుల అవసరాలను సరిపడే విత్తనాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వ్యాపారులు, డీలర్లు కుమ్మక్కై సరిగ్గా పంటలు వేసే సమయంలో కొరత సృష్టించడం, తద్వారా రైతుల పొట్టగొట్టి ఒకటికి రెండింతలు సొమ్ము చేసుకోవడం ప్రతియేటా జరుగుతున్న తతంగమే అయినప్పటికీ గతంలోని ప్రభుత్వాలు ఉదాసీనంగా వ్యవహరించాయి.

రాష్ట్ర విభజనకు ముందు అప్పటి ప్రభుత్వాలు నకిలీ విత్తనాల నియంత్రణ కోసం జారీ చేసిన ఉత్తర్వులు, సర్క్యులర్లు ఏవీ ఇప్పుడు అమలుకు నోచుకోవడంలేదు. ఆ దిశగా ప్రభుత్వాలు దృష్టికూడా పెట్టడంలేదు. ఇదే అదునుగా విత్తనోత్పత్తి సంస్థలు, డీలర్లు, వ్యాపారులు త్వరలో ప్రారంభం కానున్న ఖరీఫ్ సీజన్‌లో ఇష్టారాజ్యంగా వ్యవహరించే అవకాశాలున్నాయి. తొలకరి వానలు మొదలయ్యే సరికి విత్తులు సిద్దం చేసుకునే ఆలోచనతో ఉన్న అన్నదాతలకు నాసిరకం, నకిలీ విత్తనాలు అంటగట్టడానికి మోసగాళ్ళు, దళారులు కాచుకొని కూర్చున్నారు. గత ఏడాది తీవ్రమైన ఈ సమస్య ఈ ఏడాది మరింత ప్రభావం చూపే అవకాశాలున్నాయి. పత్తి విత్తనాల విషయంలో నకిలీ, నాసిరకం ఎక్కువగా జరుగుతోంది. ఈ సమస్యలన్నింటినీ శాశ్వతంగా పరిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం నూతన విత్తన చట్టాన్ని తీసుకువస్తోంది.

ఆంధ్రప్రభ సారస్వత వేదిక
సాహితీవనం

మళ్లీ బ్రతుకులోకి...



అంతా నిశ్శబ్దం లోపలా బయటా ఎలాంటి రొదలు
ఏ సొదలూ లేవు వీధివీధంతా
వీధికుక్క కునికిపాట్లు
వీధిలైట్లు దట్టంగా, గాఢంగా అలుముకొన్న చీకటిరంగును
పారద్రోలాలని
వెలుతురు పూలకిరణాల తోకల్ని బలంగా ప్రయత్నిస్తూ
పరుస్తోంది
అయినా చీకటి ద్రోహి కబంధహస్తాల
ఆధిపత్యం ముందు బలాదూరే
అక్కడక్కడ మబ్బులు క్రమ్ముకొన్న ఆకాశం
చంద్రుని బంధించాలని కౌగిలితో చుంభించాలని తపన
వీచీవీయని గాలి ప్రవాహం
డిజైన్ చెయ్యబడినట్లు నక్షత్రాల పూలరంగుల బల్బులు
అతికిన తారల మిలమిల తళతళలు
ఆగని చంద్రుని నిబ్బర పయనం...అక్కడక్కడా
మంచుతుంపరలు
అలిసిన దేహాలన్నీ మరో కలల లోకంలో సేదతీరేను
గుర్ఖావాడి విజిల్స్ అర్థరాత్రి 12 దాటిందని
కలల మత్తులో తడిసి మోపడైన బద్దకపు కళ్లతో
యవ్వనపు గిలిగింతలతో యువరాణి రాజాలు
బద్దకం భళ్ళున బ్రద్దలవ్వడం లేదు
ప్రొద్దుటి ఎండకు పది దాటింది. అయినా...
ఆశాతీర్థం త్రాగి రేపటికా బ్రతుకు ప్రణాళిక
నిరతం యంత్రంలో యంత్రమై సాధనాల్లో సాధనమై
మనుషులంతా మజిలీలు మజిలీలుగా..
జీవనానుభవాలతో రాటుదేలి
కువకువరాగాలతో మేల్కొల్పే ఉదయం
తెల్లవారిందని మళ్లీ బ్రతుకులోకంలోకి...

- డా॥ సి. హెచ్. ఆంజనేయులు
7702537453

తప్పు చేశాను..నాన్నా!

నిన్ను హిమాలయాలతో పోల్చిన వీళ్ళే
నన్నెందుకు నాన్నా..అంగుళాల్లో కొలుస్తారు!
నీ గుండెకు వెన్నతనం అద్దిన వీళ్లే
నా గుండెనెందుకు నాన్నా..మండిస్తారు!
నీవర్చస్సుకు చిరునవ్వులు పులిమిన వీళ్లే
నా ముఖానికెందుకు నాన్నా..నల్ల సిరా పూస్తారు!
నీ ఆహార్యానికి అరివీర గాంభీర్యాన్ని అలిమిన వీళ్లే
నా ఆకారానికెందుకు నాన్నా..అనాకారాన్ని అద్దుతారు!
అనుభవాల పుటల్లో సమాధానాలు వెతికేసరికి
ఓ జీవితకాలం కర్పూరంలా కరిగిపోయింది
అన్నింటా నీతో సరిసమానమనుకుని
తప్పు చేశాను నాన్నా..నేను తప్పు చేశాను!
నీ చేయి పట్టి..నీ పక్కనే నడిస్తే చాలు
నేనూ నాన్నంత అయిపోతాననుకుని
చాలా పెద్ద తప్పు చేశాను నాన్నా..తప్పు చేశాను!
నీ పక్కన నడిస్తే కాదు..నీ వెనక నడిస్తేనే
నాకు మర్యాదని తెలిశాక సిగ్గుపడ్డా




నీ అడుగులో అడుగేసి నడవాలని ఉబలాటపడ్డా
నీ పాదం.. నా పాదం ఒకటే పరిమాణం అనుకున్నా
నీ పాదముద్రలో నా పాదం ఉంచితే తెలిసింది..
అది పరిమాణాల సమస్య కాదు..పరిణామాల వైచిత్రి అని!
అరె..నీ అడుగు అనంత విశ్వమంతగా ఉందేమి!
అందులో నా అడుగు ఓ ధూళికణంలా తేలిపోయింది!
అప్పుడు తెలిసింది నాన్నా..నీ ఔన్నత్యం!
నువ్వు నిజంగా హిమాలయాలంత ఉన్నతమని!
అందరూ నిన్ను చూసిన కోణం నిజమని!
నాన్నా..నాకోసం మళ్లీ నువ్వోసారి పుట్టవా?
పుట్టి మళ్లీ నాకోసం నన్నోసారి కనవా?
అప్పుడైనా...బుడిబుడి అడుగుల దశ నుంచే
నీ వెనకే నడిచి..నీ అడుగులో అడుగేసి
నా పాద ముద్రల పరిమాణం
పెంచుకునే ప్రయత్నం చేస్తా!

- వయ్యస్సారెస్
9000013367

సమాజమే కవిత్వంగా...

మాయమైపోతున్నదమ్మా మనిషన్నవాడు అని ప్రజాకవి అందెశ్రీ అన్నట్టుగా నేటి సమాజంలో అడుగడుగునా మనిషి విలువల్ని, మానవత్వాన్ని, దేశభక్తిని కోల్పోతున్నాడని తిరునగరి సమాజాన్ని ప్రశ్నిస్తాడు. చిన్నప్పటి నుండే సాహిత్యాన్ని ఇష్టంగా మలుచుకున్న ఈ సాహితీవేత్త తనదైన శైలిలో రచనలు చేస్తూ కవిగా, రచయితగా, విమర్శకునిగా, తెలంగాణ పది మంది పద్యకవులల్లో ఒకరిగా వెలుగొందుతున్న కవి తిరునగరి.



ఆధునిక కవులల్లో ఆలేరుకు వన్నె తెచ్చిన కవి డాక్టర్ తిరునగరి. తిక్కన తరువాత పద్యానికి అంత పటిమనిచ్చి రాసే ఆధునిక కవులల్లో అగ్రగణ్యుడు, బహుశ జాషువా శిష్యుడైనందుకేనేమో పద్యానికంతా పటిమొచ్చింది. ఆయన రాసే కవిత్వానికి వెలుగొచ్చింది. కవిత్వం అంటే కాలక్షేపం కోసం రాసే వ్యసనం కాదని సమాజాన్ని మార్చే యజ్ఞమని ఆయన మాటల్లో, కవిత్వంలో రుజువు చేసిన సందర్భాలెన్నో. ఎంతసేపైనా మాట్లాడగలవాడు. అంతకుమించి ఎదుటివారు మాట్లాడుతుంటే వినగలవాడు. పూర్వ సాహిత్యం నుండి ఆధునిక సాహిత్యం వరకు ఏ పద్యమైన చెప్పగలడు. ఏమాటైనా విప్పగలడు. ఆ కవికి చీకటి బతుకులె కావాలి. నడిరోడ్లపై పడివున్న అనాథలే కావాలి. భ్రష్టుపట్టిన రాజకీయమే కావాలి. రైతన్నల శ్రమ కావాలి. కార్మిక బతుకుల కష్టాలే కావాలి. వస్తువు ఏదైనా సమ సమాజ నిర్మాణమే ఆయన కవిత్వంగా మల్చుకున్నాడు. నలభైకి పైగా గ్రంథాలను ముద్రించుకున్నాడు. ప్రోత్సహించాలని అంటాడు. ఈ కవికి దాశరథి కృష్ణమాచార్య అంటే చాలా అభిమానం. ఆయన కవితొక్కటి చెప్పనిదే మాటలు పొంగి పొర్లనివ్వడు. జలపాతం వలె జాలువారనివ్వడు. ఎంతటి కవితాధారణ శక్తినో ఈ కవికి. ఈయన జాతి గురించి తిరునగరీయంలో...**జాతి జరుపుకొనెను స్వాతంత్ర్య స్వర్ణోత్స/వాలు మారలేదు బడుగు బ్రతుకు/తిండి దొరుకునాడు నిండు స్వాతంత్ర్యమ్ము/తిరునగరిది మాట తిరుగులేదు**... అంటున్న ఈ కవి ఆవేదన బడుగు బతుకుల కోసమే, సమాజ శ్రేయస్సు కోసమే కవిత్వం రాస్తాడు. ఈ కవి కలం రోజూ ఏదైనా రాయనిదే ఆయన హృదయం విశ్రాంతి తీసుకోదు. **చదువు పెరిగె కాని సంస్కారమే లేదు/నరులలోనే దురుసు పెరిగిపోయె/ దురుసు వారికిప్పుడు పరపతి మెండురా/తిరునగరిది మాట తిరుగు లేదు**...అని కలమెత్తి చదువుతుంటే ఏమి లాభం సంస్కారమే లేదని సమాజాన్ని ధిక్కరిస్తాడు ఈ కవి. కానీ నేటి సమాజమంతా కుసంస్కారంతో విచ్చలవిడిగా నాగరికతను మరచి అనాగరికులుగా బ్రతుకుతున్నారని ఆవేదన చెందుతున్నాడు ఈ కవి. సమాజం బాగుండాలంటే నేతలల్లో మార్పు రావాలి అంటూ **పాడు రాజకీయ పంకిలమందున/విలువల్ని కలిసి మలినమయ్యె/మురికి పాలిటిక్సు ముంచునో తేల్చునో/తిరునగరిది మాట తిరుగులేదు**..అంటూ నిలువెల్లా జాతి మార్పుకోసం తన పద్యం ద్వారా గొంతెత్తుతున్న కవి తిరునగరి. అనాథల కోసం అలమటిస్తారు. తిండి ఎక్కువైనవాడు పారేస్తాడు, తప్ప అనాథలను పిలిచి అరపిడికిలి అన్నం పెట్టని దౌర్భాగ్య సమాజంగా వక్రీకరించిందని ఆవేదన చెందుతూ..**తిండి లేక ఒకడు తిప్పలు పడుచుండు/తిండిపారవైచుచుండు నొకడు/తిండి విలువ జనము తెలియుట ఎన్నడో/తిరునగరిది మాట తిరుగులేదు**...అని సమాజంపై ధిక్కార స్వరం వినిపించాడు ఈ కవి.

మాయమైపోతున్నదమ్మా మనిషన్నవాడు అని ప్రజాకవి అందెశ్రీ అన్నట్టుగా నేటి సమాజంలో అడుగడుగునా మనిషి విలువల్ని, మానవత్వాన్ని, దేశభక్తిని కోల్పోతున్నాడని తిరునగరి సమాజాన్ని ప్రశ్నిస్తాడు. చిన్నప్పటి నుండే సాహిత్యాన్ని ఇష్టంగా మలుచుకున్న ఈ సాహితీవేత్త తనదైన శైలిలో రచనలు చేస్తూ కవిగా, రచయితగా, విమర్శకునిగా, తెలంగాణ పది మంది పద్యకవులల్లో ఒకరిగా వెలుగొందుతున్న కవి తిరునగరి. రైతే రారాజు కావాలి. కాని నేడు రైతు శ్రమకు విలువ లేకుండా పోతుందంటాడు. వానలు రైతు చేతుల్లో లేవు. వర్షాలు కురిస్తేనే రైతుకు ఆనందమంటున్న ఈ కవి **కలలు కనెను రైతు తొలకరి వానకే/చినుకు పడినయంత మనసు మురిసె/వసుధ పరవశించె వానలో తేలాడె/తిరునగరిది మాట తిరుగులేదు**...అంటూ రైతు జీవనశ్రమను, తొలకరి చినుకుతో పోల్చాడు. చినుకులు పడకపోతే రైతుకు ఆనంద మెక్కడుంటుంది. దేశానికి అన్నం పెట్టే రైతు హాయిగా జీవించడం లేదనేది ఎంత సత్యమో ఆ రైతును ఆదుకోవడంలో కూడా ప్రభుత్వాలు అంతే విఫలమవుతున్నాయని కవి తన కలంలో భావ ప్రకటన చేశాడు. **అంటరానితనము అడుగంటిపోలేదు/అగ్రజాతి జనుల అహము చూడు/జలము వద్ద కూడ కుల వివక్షత అంట/తిరునగరిది మాట తిరుగులేదు** ...అంటూ అరవై ఏళ్లు దాటిన ఇంకా ఈ సమాజంలో కుల, మతాలు పోలేదని ఆవేదన చెందుతాడు. మనిషిలో మానవత్వాలు ముఖ్యం. కాని కుల,మతాలు కావు. ఆయనే ఒకచోట **కులముతోడ వచ్చు గొప్ప అన్నది నిన్న/చదువుతోడ వచ్చుననుట నేడు/మనుజులంత ఒక్కటనునది సత్యము/తిరునగరిది మాట తిరుగులేదు**...చదువుతోటే మానవ సమాజ నిర్మాణం జరుగుతుందంటాడు. కుల,మతాల తోటి రాదు గొప్ప చదువు తోటి మాత్రమే వస్తుందంటూ, కుల, మత పోరును కడిగి పారేస్తాడు. **మనుషుల మధ్య గౌరవాలు ఉండాలంటాడు. ఎదుటివాని గౌరవించుట నేర్చుకో/వాడు నిన్ను గౌరవముగ చూచు/ఇచ్చి పుచ్చుకొనుట ఇలపైన ధర్మము/తిరునగరిది మాట తిరుగు లేదు**...అంటూ మనిషి జీవిత వ్యత్యాసాలను పదిలపర్చవలసిన అవసరం ఉందంటాడు. ఇచ్చిపుచ్చుకోవడం ధర్మమంటాడు. పద్యాన్ని ప్రాచీన ఛందస్సులో కాకుండా నవీన భావాలు అద్ది పద్యాన్ని హృద్యంగా చెప్పుతాడు. మనిషికి ఒకింత మానవత్వం ఉండాలంటాడు. ఈ సమాజం రైతు రాజ్యం కావాలి అంటాడు. **పొలము దున్నువాడు పూజ్యుడు జాతికి/బురద మేను చూచి పోకు తొలగి/బురద చేతికంట పెరుగు నోటికి అందు/తిరునగరిది మాట తిరుగులేదు**...అని బురదను చూచి తొలగిపోయేవాడు కూడా...తినేది అన్నమే కదా. దేశానికి వెన్నెముక రైతు అనడం తప్ప రైతు కష్టాల గురించి ఆలోచించే నాథుడే కరువైపోయాడని తన కలంతో యావత్‌జాతికి సందేశమిచ్చాడు. తెలంగాణ తెలుగు గడ్డమీద ఆలేరు మట్టిబిడ్డగా పుట్టిన తిరునగరికి తెలుగంటే ఎనలేని ప్రేమ. అందుకే ఆయన **తెలుగు భాష అన్న తెలుగు దేశమ్మన్న/నాకు ప్రీతి చిన్ననాటి నుండి/తెలుగు కవిత గొప్ప తెల్గు సంస్కృతి గొప్ప/తిరునగరిది మాట తిరుగులేదు**..అని ఈ కవి తెలుగు భాష మాధుర్యాన్ని నిలువెల్ల ఎత్తుకొని చాటుతున్న తెలుగు వల్లభుడు. పద్యాన్ని ప్రాచీన ఛందస్సులో కాకుండా నవీన భావాలు అద్ది పద్యాన్ని హృద్యంగా చెప్పుతాడు. మనిషికి ఒకింత మానవత్వం ఉండాలంటాడు. ఆయన ఇప్పటివరకు రాసిన రచనలు శృంగార నాయికలు, బాలవీర, కొవ్వొత్తి, తల్లిప్రేగు, వానావాడు, తిరునగరీయం రెండు సంపుటాలు, మనిషి నా పద్యం, వసంతంకోసం, అక్షరధార, గుండెలో నుంచి, ముక్తకాలు, మా పల్లె, మనిషికోసం, ఈ భూమి, నీరాజనం, ప్రవాహిని, ఉషోగీత, జీవధార, ఒకింత మానవత కోసం, కిటికీలోంచి, యాత్ర, సముద్ర మథనంతో పాటు ఇంకా అనేక రచనలు చేసినాడు. వెయ్యికి పైగా వివిధ పత్రికల్లో వ్యాసాలు రాశాడు. ఆయనకు కవితిలక, భారత్ భాషాభూషణ్ బిరుదులతో పాటు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సత్కారం అందుకున్నారు. పొట్టిశ్రీరాములు తెలుగు యూనివర్శిటీ సత్కారం, వివిధ విశ్వవిద్యాలయాలల్లో జాతీయ సదస్సులో పత్ర సమర్పణలు చేసిన తిరునగరి ఎన్నో కవి సమ్మేళన వేదికలల్లో సభాధ్యక్షులుగా ఆబాలగోపాలాన్ని అలలారించిన కవి ఆయన. ఆయన రాసిన తిరునగరీయం సమాజాన్ని విశ్లేషిస్తూ వచ్చిన ఎక్స్‌రే కవిత్వం.

- బైరపాక స్వామి
9951828781

సాహిత్య వార్తలు

రెండు పుస్తకాల ఆవిష్కరణ సభ

శ్రీ మానస ఆర్ట్‌థియేటర్స్, శ్రీ త్యాగరాయగాన సభ సంయుక్త ఆధ్వర్యంలో డా॥వి.గీతానాగరాణి పరిశోధన గ్రంథం ఆధునిక తెలుగు సాహిత్యంలో ముస్లిం జీవన చిత్రణ, మరియు సలీం నవల అనూహ్య పెళ్లి ఆవిష్కరణ సభ కళాదీక్షితులు కళావేదిక, శ్రీ త్యాగరాయగానసభ, హైదరాబాద్ నందు 30వ తేదీ సాయంత్రం 5గంటలకు జగన్నాథశర్మ అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్య అతిథిగా డా॥ ఎస్వీ సత్యనారాయణ, విశిష్ట అతిథిగా కళా జనార్దనమూర్తి, ఆత్మీయ అతిథిగా డా॥ నిడమర్తి నిర్మలా దేవి, అతిథులుగా వాడ్రేవు చినవీరభద్రుడు, యాకూబ్ లు పాల్గొంటారు.

- శ్రీత్యాగరాయగానసభ, శ్రీమానస ఆర్ట్‌థియేటర్స్, హైదరాబాద్.

అక్షరాల తోవ కథల పోటీ ఫలితాలు

అక్షరాల తోవ ఖమ్మం ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించిన 2018 ఉగాది కథలపోటీలో మొదటి బహుమతి (4000/-)బి.వి.శివప్రసాద్ పుణ్యం కథ, రెండవ బహుమతి డా॥ తాళ్లపల్లి యాకమ్మ కాలగమనం కథ, మూడవ బహుమతి డి.వి.రమణి చిన్న ప్రయత్నం కథ, నాల్గవ బహుమతి కోపూరి పుష్పాదేవి ఒక్కక్షణం కథలు ఎంపికైనాయి. త్వరలో జరిగే బహుమతి ప్రధానోత్సవ సభలో విజేతలకు పురస్కారాలు అందజేయడం జరుగుతుంది. న్యాయనిర్ణేతగా విహారి వ్యవహరించారు.

- నామా పురుషోత్తం, దాసరాజు శ్రీనివాస్, రాచమళ్ళ ఉపేందర్
అక్షరాల తోవ-ఖమ్మం-9849277968

సాహిత్య పురస్కారాలు

జాతీయ సాహిత్య పరిషత్-సిద్దిపేట వారి సాహిత్య పురస్కారాలు- 2018కి గాను ఐతా భారతీ చంద్రయ్య కథా పురస్కారం డా॥ బి.వి.యన్.స్వామి, తడికమళ్ళ సాహిత్య పురస్కారం-కటుకోజ్వల ఆనందం, సంటి అనీల్ కుమార్ బాలసాహితీ పురస్కారం-పైడిమర్రి రామకృష్ణ, గాడేపల్లి వెంకటమ-వీరయ్య స్మారక యువ పురస్కారం-మెరుగు ప్రవీణ్ కుమార్‌లు ఎంపికైనారు. 30వ తేదీన సిద్దిపేట ప్రెస్‌క్లబ్ లో జరిగే సభలో వీరికి అఖిల భారతీయ సాహిత్య పరిషత్ అధ్యక్షులు కసిరెడ్డి వెంకటరెడ్డి పురస్కారాలను అందజేస్తారు.

- ఉండ్రాల రాజేశం
ప్రధానకార్యదర్శి, జాతీయ సాహిత్య పరిషత్

విశాఖ సంస్కృతి మినీ కథల పోటీ

విశాఖ సంస్కృతి మాసపత్రిక, దండెంరాజు ఫౌండేషన్ సంయుక్తంగా మినీ కథల పోటీ నిర్వహిస్తున్నది. కథ నిడివి చేతిరాతలో 3 అరతావులు మించకూడదు. కథలు 15-05-2018లోపు అందేలా పంపాలి. ప్రథమ బహుమతి రూ. 3000/- ద్వితీయ బహుమతి రూ. 2000/-, తృతీయ బహుమతి రూ. 1000/- 8 కథలకు రూ. 500/- చొప్పున కన్సలేషన్ బహుమతులు అందజేస్తాం. కథలు పంపవలసిన చిరునామా- ఎడిటర్, విశాఖ సంస్కృతి మాసపత్రిక, డోర్ నెంబర్ -53-20-17/5, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం.

- శిరేల సన్యాసిరావు
9603076777

ఉగాది ప్రతిభా పురస్కారాలు

శ్రీసిరి కల్చరల్ ఫౌండేషన్, శ్రీ త్యాగరాయ గానసభ, కళారాజ్ మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధరంగాల ప్రముఖులకు ఉగాది ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభ నేటి సాయంత్రం 5.40 గం.లకు ఆచార్య హనుమంతరాయశర్మ అధ్యక్షతన జరుగుతుంది. ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్, విశిష్ట అతిథిగా కళా వి.ఎస్. జనార్ధనమూర్తి పాల్గొంటారు. ములుగు కుమారస్వామి (షణ్ముఖశ్రీ), డా॥ఇందారం శ్రీనివాసరావు, తిప్పినేని రామదాసప్పనాయుడు, అంబల్ల జనార్ధన్, కె.నాంచారయ్య, డా॥దేవసేనలు ప్రతిభా పురస్కారాలు అందుకుంటారు.

వడ్డేపల్లి గజల్స్

కులగోత్రాలు

మత్లా: ఎంచకురా ఎన్నడూ కులగోత్రాలు!
అవి-వంచనతో కూడుకున్న కుటిల సూత్రాలు!
॥ఎంచ॥

సమత-మమత చూపగలుగు సహృదయాలే
పాపపంకిలపు మహిలో పరమపవిత్రాలు
॥ఎంచ॥

పుట్టుకలో అందరూ పునీతులైనా
పెరుగుతూ పెంచుతారు తగని తంత్రాలు!
॥ఎంచ॥

మంత్రుల మెప్పులకోసం బాబాలూ
మంత్రించీ యిస్తారు, విభూతి యంత్రాలు!
॥ఎంచ॥

ఎడారులన్నీ భువిలో చిగురించేలా
వున్నాయా ఏవైనా మహామంత్రాలు?
॥ఎంచ॥




మంత్రాలు-తంత్రాలు యింకా మనకేలా?
మనిషి అన్ని సాధించగ కలవూ మరయంత్రాలు!
॥ఎంచ॥

మక్తా: 'పలుకుబడి' వుంటేనే వడ్డేపల్లీ!
పలుకుతాయి సన్నాన బాజాభజంత్రీలు!
॥ఎంచ॥

- డా॥వడ్డేపల్లి కృష్ణ
9246541699

అమలిన మోహా పరంపరలు

సౌందర్యవంతంగా హృదయానికి గాఢంగా హత్తుకునేలా, అలజడులని, ఘర్షణలని, తాత్వికతను మేళవించి కవిత్వాన్ని రాయడమంటే తేలికైన విషయం కాదు. కవిత్వాన్ని ప్రేమిస్తూ, కవిత్వభాషను హృదయభాషగా మార్చుకుంటూ, ప్రకృతిలో లీనమవుతూ, దుఃఖాలతో మమేకమవుతూ రాస్తూ పోవాల్సి ఉంటుంది. అన్నింటిని తనవి చేసుకుంటూనే ఏవీ తనవి కాదనే గ్రహింపును కలిగిన ఒకానొక తాత్వికతలో మమేకమై కవిత్వాన్ని రాయాల్సి ఉంటుంది. మరి ఇవన్నీ మోదుగు శ్రీసుధలో నిండుగా ఉన్నాయి. 'అమోహం' పేరుతో వెలువరించిన కవిత్వం చదివితే ఆమె కవిత్వంలో ఎంత మునిగి తేలుతుందో అర్థమవుతుంది.



పేజీలు: 180,
వెల-100/-రూ. ప్రతులకు:
మోదుగు లక్ష్మారెడ్డి,
హెడ్‌మాస్టర్(8) మోదుగు వారి
వీధి, రెంటచింతల-522421

"**కలలకు వణికిన చిగురాకుల ప్రకంపన/ హృదయ సహజ సౌందర్య పరిమళం/వేదనా తాత్వికతల విస్ఫోటనం/ భావోద్వేగాల సూక్ష్మ రూప దర్శనం/అంతరంగపు అన్వేషణల అలజడి/ ఉదాత్త దుఃఖపు సంఘర్షణ/ నిశ్శబ్ద సత్య శోధన అమోహం**" అని చెప్పుకున్నది శ్రీసుధ. కవిత్వాన్ని ఎలా చెపితే సౌందర్యవంతంగా ఉంటుందో ఆమెకు తెలుసు. అందుకే ఈ అమోహం అమోఘం.

నువ్వు దేహ స్వప్నావస్థలను/అనుభవించే ప్రవాహినివి/ఎదురీదే ధైర్యం/కొట్టుకుపోయే సౌఖ్యం/ఏదీ ఇంకా అలవడలేదు. నాకు/ కలల్ని పట్టుకొని/కాలాన్ని తడుముకోవడం/నిరంతర అభ్యాసం అంటారామె ఒకచోట కలలు కనడం, అవి సాకారం కావాలని కోరుకోవడం ప్రతి వారు చేసేవే. నిరంతరం కలల్లో విహారం చేయడం మటుకే అలవడిందట కానీ ఎదురీదే తత్వం అలవడలేదు. ఇది ఆమెకు మాత్రమే వర్తిం చేది కాదు. కలల్లో తేలేవారెందరో ఉంటారు. వారందరికీ వర్తించేది, తన గురించి చెప్పుకున్నట్లున్నా అందరికీ వర్తించేలా చెప్పడంలోనే కవిత్వ విలువ పెరిగేది.

ఇసుక రేణువులను/వేణువు చేసి ఊదడం/నీకు తెలిసినంతగా/ఎవరికీ తెలియదు/మొదలంటూ తెలుసుకోలేని/ముగింపులేని అద్భుతానివి నువ్వు అంటారు శ్రీసుధ. ఇక్కడ శ్రీకృష్ణుడు గురించి చెప్పినట్లుగా ఉంది. ఆది అంతము లేని ఒక భగవత్ స్వరూపాన్ని మనకు కనిపించేటట్లు చెప్పటం ఆమెలోని తాత్వికతకు నిదర్శనంగా చెప్పవచ్చు. **ఎవరిని నేను/ ఏమీ కాని, ఏమవ్వలేని, దేనికీ చెందలేని/ యుగాల దుఃఖంతో దగ్ధమైన పాటని/ఎదురుచూపుల్లో నిర్జీవమైన సౌందర్యాన్ని/ విరహంలో మరణించిన మోహాన్ని** అని ఒక గొప్ప భావాన్ని పలికిస్తారామె. మరోచోట **యుగాల అనంతర/పునర్విమర్శాధ్యాయాలలో/పులకరించిపున్న మిలా నిండిపోగలను/పక్షినై, చెట్టునై, ఆకునై, గాలినై, ధూళినై/గమ్యాన్నై పోగలను/ఇక, ఎట్లా మరణించి బతకగలను** ఇలా ఈకవిత్వంలో విరహ వేదనను శ్రీసుధ అద్భుతంగా పండించారు. భావ కవి త్వపు అంచుల దాకా ఆమె తన కవిత్వం ప్రయాణించి ఆధునిక భావకవులను గుర్తుకు తెస్తారు. అలాగే రాధాకృష్ణుల ప్రేమను జ్ఞప్తికి తెస్తారు.

ఆమెలో దుఃఖాలేకాక ఆశావహ దృక్పథం కూడా అక్కడక్కడ కనిపిస్తుంది. **విస్మయం, విషాదం, ఆనందం/ఏదీ పట్టని అద్భుతమైన సూర్యాస్తమయం/వెలకట్టలేని/వేచి ఉండలేని సమయం/చేతిలో ఇసుకలా జారుతున్న క్షణాలు/జీవితకాలం దుఃఖం/ఇక ఆనందంతో ముగుస్తుంది** అని సుఖాంతమైన ఒక దృశ్యాన్ని చూపిస్తారు. **అడవి మొత్తం మూలమూలలా తిరిగాను/ ఆకులని, పూలని, తీగలను పట్టి పట్టి చూసాను/ రాలిన మాటల్నీ ఏరుకొని/ఎండుటాకుల్లోని అడుగుల పాట భుజానికెత్తుకొని/తోచిన పదాల్ని పేర్చి దండలు చేశాను** అంటారు. ఈ కవయిత్రికి ప్రకృతిలో లీనమై పరవశించడం, ఆ పరవశం నుండి పదాల దండలల్లడం ఒక అనివార్యమైన వ్యాపకం. ఈమె వెలువరిం చిన అమోహం కవిత్వమంతా ప్రకృతిమయంగా, ప్రేమమయంగా, ఆనందమయంగా, దుఃఖ సందర్భంగా దృశ్యమానమౌతుంది. **దూరం మంచిదే కాని/సూది మొనంత ఎడబాటే కష్టం** అంటూ ఒక అమలిన శృంగార భావాన్ని పలికిస్తారు. 'అమోహం' కవిత్వం లో అక్కడక్కడా ఒక అద్భుతమైన తాత్వికతతో కూడిన సత్యాలు దర్శనమిస్తాయి.

నీ చూపు చివరన/నాచూపు మొదలున/ రెండు బిందువుల మధ్య/ కనపడని సరళరేఖే జీవితం అని ఒక చోటంటే మరోచోట **మత్తుని, భ్రమని/ఎవరు కల్పించారోనని/తడియారని/ మోయలేని/ ఓటికుండలకై చింతించకు/ కుమ్మరి, అన్నింటిని ఒకే మట్టితో చేస్తాడు** అంటారు. **సన్నటి చేతి రేఖలు చెపుతాయి/ స్మృతిలో వున్నవాళ్ళు/ఏమీ మిగల కుండా/ ఏదీ అంటకుండా/ ఎవ్వరికీ చెందకుండా వెళ్లడం ఒక వరమని/ సాధారణ సూర్యాస్తమయమే/కాలం ఇచ్చే ముగింపని** అంటూ చేతి రేఖలు చెప్పే జీవితసత్యాన్ని చూపుతారు. మొత్తం మీద శ్రీసుధ కవిత్వం నేడు వస్తున్న కవిత్వానికి భిన్నంగా ఉందనడంలో ఎట్టి సందేహమూ లేదు. ఈ కవిత్వం భావ కవిత్వ దారుల్లో నడిచినట్లున్నా ఆమె తనదైన ఒక బలమైన ముద్రని మాత్రం చూపించారు. ఒక మంచి కవితా పుస్తకాన్ని అందించినందుకు శ్రీసుధకు అభినందనలు.

- నియోగి
9553097319



శెక్క బజన శేతము రారండీ!

ఎట్ల మర్శిపోతం
బేవార్సు గానికింత నీడనిచ్చినోన్ని
ఎంగిలి మెతుకులు ఇసిరిసిరి ఇదిలిచ్చినోన్ని
అందని అందలమెక్కిచ్చినోన్ని
ఎట్ల మర్శిపోతం
ఎలుకంతటోన్ని
ఎనుబోతుగ మార్శినోన్ని
మందమీనకు జబర్దస్తీగ ఎగదోలినోన్ని
ఎట్ల మర్శిపోతం
ఆవారా అమాంబాపతుగాన్ని
ఒంటికాలి కుర్శీ ఎక్కిచ్చినోన్ని
గుడ్డి గుర్రం అరువిచ్చినోన్ని
ఎట్ల మర్శిపోతం
వైకుంఠపాలి నిచ్చెన మెట్లెక్కిచ్చినోన్ని
పాకుడు బండపై నిలబెట్టినోన్ని
ఎట్ల మర్శిపోతం
దేవతా వొస్త్రాలు అరవమిచ్చినోన్ని
జిగిజిగి నగిషీలు అద్దినోన్ని
ఎట్ల మర్శిపోతం
దినాము వాని పాదాలు మొక్కుకుంట!
పాలాభిషేకాలు శేయకుంట!!

-జీవన్
7981530448

రోజుకి 100 హెల్త్ క్యాంపులు

• కిడ్నీ వ్యాధుల గుర్తింపే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు

• వార్డుల వారీగా క్యాంపుల నిర్వహణ • రెవెన్యూ, జీహెచ్ఎంసీలకు రవాణా బాధ్యతలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఉచిత రోగ నిర్ధారణ పరీక్షల అంశం ఓ కొలిక్కి వచ్చింది. ఏప్రిల్ మూడోవారం లేదా మే 1వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్న నేపథ్యంలో 100 రోజులు, రోజుకు 100 క్యాంపులు నిర్వహించాలన్న ఉద్దేశ్యంలో ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది. ఇటీవల వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అన్ని జిల్లాల డీఎంహెచ్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వారికి దిశానిర్దేశం చేశారు. వార్డుల వారీగా ఈ క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు.

హెల్త్‌క్యాంపులో క్యాన్సర్ వ్యాధులు గుర్తించాలని మొదటగా ప్రభుత్వం భావించింది. క్యాన్సర్‌కు సంబంధించి పరీక్షలు నిర్వహించాలంటే చాలామంది సిబ్బంది అవసరమని గుర్తించి, ఈ క్యాంపు నుంచి క్యాన్సర్‌ను మినహాయించినట్టు సమాచారం. ఐ స్క్రీనింగ్, జనరల్ హెల్త్‌క్యాంపులతో పాటు ప్రతి ఒక్కరికీ పల్స్, బీపీ, హైట్, వెయిట్, కిడ్నీల పనితీరుల గురించి తెలుసుకోవడమే ఈ



కార్యక్రమం ఉద్దేశ్యమని అధికారులు పేర్కొంటున్నారు. ఈ పరీక్షల నిమిత్తం ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా జరగడానికి కావలసిన ఏర్పాట్లు వైద్య ఆరోగ్య శాఖ చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. తాత్కాలిక సిబ్బంది నియామకాన్ని జరపుకోవడానికి ఆయన గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

వార్డుల్లో 100 రోజుల పాటు క్యాంపులు

అన్ని గ్రామపంచాయతీలు, మునిసిపాలిటీల్లోని వార్డుల్లో 100 రోజుల పాటు శిబిరాలు నిర్వహించి, ఉచిత రోగనిర్ధారణ పరీక్షలు చేయనుంది. పరీక్షల అనంతరం రోగికి సంబంధించిన డేటాను ఆన్‌లైన్‌లో భద్రపరచనున్నారు. కంటి వైద్య పరీక్షల నిమిత్తం ఆప్తమాలజిస్టుల కొరత తీవ్రంగా ఉంది. దీంతో ప్రైవేటు కంటి ఆస్పత్రుల సాయం తీసుకోవాలని అధికారులు నిర్ణయించినట్టు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా రోగనిర్ధారణ పరీక్షలు నిర్వహించడానికి సుమారు 500మంది సిబ్బంది అవసరమని ప్రభుత్వం గుర్తించింది.

వివిధ విభాగాల్లో శిక్షణ పొంది ఉంటే హెల్త్‌ప్రొఫైల్ విజయం సాధిస్తుందని అధికారులు భావిస్తున్నారు. వారి సేవలను 3నెలల పాటు వినియోగించుకోవడానికి తాత్కాలికంగా సిబ్బందిని నియమించుకోవాలని అధికారులు నిర్ణయించారు.

జనరల్ చెకప్‌కు హౌస్‌సర్జన్స్, ఫైనల్ ఇయర్ విద్యార్థులు

జనరల్ చెకప్ నిమిత్తం హౌస్‌సర్జన్స్, ఫైనల్ ఇయర్ విద్యార్థుల సేవలు వినియోగించుకోనున్నారు. సిబ్బందిని తీసుకున్న తరువాత వారికి 15రోజులు శిక్షణ ఇవ్వనున్నారు. ఒక్కరోజులో ఎంతమందిని పరీక్షించవచ్చో తెలుసుకునే



నిమిత్తం పైలెట్ ప్రాజెక్టు కింద 5 రోజుల క్రితం మూడు జిల్లాల్లో (రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్) జిల్లాల్లో శిబిరాలు నిర్వహించారు.


కిడ్నీ వ్యాధుల గుర్తింపే తొలి ప్రాధాన్యం

కిడ్నీ వ్యాధులను గుర్తించడానికి ఈ శాంపిల్స్ ఎక్కువగా ఉపయోగపడతాయని వైద్యులు పేర్కొంటున్నారు. పరీక్షల అనంతరం వారికి కిడ్నీ వ్యాధి ఉన్నట్లు తేలితే వెంటనే సంబంధిత వైద్యుడికి రెఫర్ చేస్తారు. అనంతరం వారి రిపోర్టులను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ జాగ్రత్తలు తీసుకుంది.

ఒక్కరోజు ముందుగానే స్లిప్పుల పంపిణి


రవాణా, వార్డుల్లో సౌకర్యాలకు సంబంధించి రెవెన్యూ, జీహెచ్ఎంసీలు నిర్వహిస్తాయని, జిల్లాల్లో అయితే రెవెన్యూతో పాటు మునిసిపాలిటీలు ఈ బాధ్యతను తీసుకుంటాయని అధికారులు పేర్కొంటున్నారు. వార్డుల్లో శిబిరాలు నిర్వహించే ఒక్కరోజు ముందుగానే స్థానికులకు అవగాహన కల్పించడంతో పాటు వారికి స్లిప్‌లు పంపిణి చేస్తారు. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి ఈ స్లిప్‌లు అందజేస్తారు.

గవర్నర్ శుభాకాంక్షలు



హైదరాబాద్, ఆంధ్రప్రభ : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ తెలుగు రాష్ట్రా ల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరామనవమి అత్యంత పవిత్రమైన రోజని పేర్కొన్నారు. మర్యాద పురుషోత్తమ రాముడు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రా ల్లోని ప్రజలకు మార్గదర్శిగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు.

సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా ఈ పర్వదినా న్ని సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. శ్రీరామచంద్రుని పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లారని తెలిపారు. అలాంటి పాలన మరోసారి ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో తమ ప్ర భుత్వం పనిచేస్తోందని కేసీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

సంకల్పంతో దేన్నైనా సాధించవచ్చు

• కేంద్రమంత్రి హర్షవర్ధన్



హైదరాబాద్,ఆంధ్రప్రభ: సంకల్పం ఉంటే దేన్నైనా సాధించవచ్చని, రైతులు ఒక లక్ష్యాన్ని ముందుంచుకుని పని చేస్తే అసాధ్యాన్ని సుసాధ్యంగా మార్చగలరని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ అన్నారు. ఏకలవ్య ఫౌండేషన్, అక్షయకృషి పరివార్ ఆధ్వర్యంలో ఇక్కడి ఐఐసిటిలో నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ భూమి సుపోషణ్ అనే అంశంపై జరిగిన రెండు రోజుల సదస్సులో ఆయన మాట్లాడా రు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా 15 రాష్ట్రా లలో నుంచి 500 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, రైతు శాస్త్రవేత్తలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు విద్యార్థులు పాల్గొన్నారు. శనివారం మొదటి రోజు జరిగిన సదస్సులో భూమి పోషణ అనే అంశంపై అధ్యయనం చేసి సిఫారసులను, భవిష్యత్ కార్యాచరణను రూపొందించారు. ఆదివారం జరిగిన రెండవ రోజు సదస్సు క ు ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడారు. శాస్త్ర, సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం వీలైనన్ని ఎక్కువ నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. ఫసల్ భీమా యోజన, భూసార పరీక్ష కార్డుల జారీ, కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచడంతో పాటు సేంద్రీయ ఎరువుల వినియోగంపై అవగాహన పెంచేందుకు కార్యక్రమాలను చేపట్టడం లాంటివి చేస్తున్నారన్నారు. భూసార పరీక్షల కార్డుల కోసం రూ. 600 కోట్లను కేటాయించారన్నారు. వాతావరణం లో వస్తున్న మార్పులపై రైతులకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని, వర్షాలకు సంబంధించిన సమాచారాన్ని మూడు రోజుల ముందే సంక్షిప్త సందేశం (ఎస్ఎంఎస్) ద్వారా అంది స్తున్నామన్నారు. సుమారు 24 మిలియన్ల రైతులకు ఎస్ఎంఎస్ సమాచారాన్ని పంపుతున్నామని, జూలై మాసాం తం వరకు 40 మిలియన్లకు చేరు స్తున్నామని, ఈ ఏడాది అంతానికల్లా రైతులందరికీ ఈ ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని కల్పిస్తామని చెప్పారు. వాతావరణంలో మార్పులపై రైతుల ను అప్రమత్తం చేయడం వల్ల రూ. 50 వేల కోట్ల రూపాయల సంపద రైతులకు దక్కిందన్నారు. శాస్త్ర పరిశోధన సంస్థల శాస్త్రవేత్తలు జనహితమే లక్ష్యంగా ప్రభావశీలమైన పరిశోధన లు చేయాలన్నారు. అదే విధంగా భూసారాన్ని పెంచడం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలన్నారు. పర్యావరణ కోసం ప్రత్యేక దృష్టిపెట్టడం జరిగిందని, ఫలితంగా గత నాలుగేళ్లలో అడవుల విస్తీర్ణం 1.5 శాతం పెరిగాయన్నారు. సదస్సులో పాల్గొన్న ఐసిఎఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ త్రిలోచన్ మహా పాత్ర మాట్లాడుతూ, సేంద్రీయ వ్యవసాయాన్ని శాస్త్రబద్దంగా నిరూపించాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు అవసరాన్ని గుర్తించి ఎరువులు, పురుగు మందులను వినియోగించాల న్నారు. ఎవరో ఏదో చేస్తున్నారని, ఎక్కువ దిగుబడి వస్తుంద న్న భావనతో కొంత మంది రైతులు మోతాదును మించి ఎరువులను వినియోగించడం వల్లకూడా ఇబ్బందులు తలెత్తు తున్నాయన్నారు. జీరో బడ్జెట్, నాచురల్ ఫార్మింగ్‌పై చర్చించి సరైన విధానాన్ని తీసుకువస్తామన్నారు.

అన్ని కులాలకు భవనాలు నిర్మిస్తాం



• రిజర్వేషన్ల పెంపునకు జంతర్‌మంతర్ దగ్గర ధర్నా

• రాజ్యసభ సభ్యుల అభినందన సభలో మంత్రులు జోగు రామన్న, ఈటల రాజేందర్

హైదరాబాద్,ఆంధ్రప్రభ: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని బీసీ కులాలకు ఆత్మగౌరవ భవనాలను నిర్మిస్తామని, రిజర్వేషన్ల పెంపు కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ధర్నా చేయనున్నట్టు మంత్రులు తెలిపారు. కొత్తగా రాజ్యసభకు ఎన్నికయిన బడుగుల లింగయ్య యాదవ్, బండ ప్రకాశ్ ముదిరాజ్‌లను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆదివారం ఘనంగా సన్మానించింది. సన్మాన కార్యక్రమంలో ఆర్ధిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న ముఖ్య అతిధులుగా పాల్గొనగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షత వహించారు. సభలో సంఘం నాయకులు దుర్గయ్యగౌడ్, కుల్కచర్ల శ్రీనివాస్, ఈ నిరంజన్, సుంకరి శ్రీనివాసరావు, విక్రంగౌడ్, కనకల శ్యాం కురుమ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ సీట్లలో రెండు సీట్లను బీసీలకు కేటాయించిన ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు మంత్రి జోగు రామన్న కృతజ్ఞతలు, దన్యవాదాలు తెలిపారు. గతంలో పార్టీలకు చందాలు ఇచ్చే వారికే రాజ్యసభసీట్లను ఇచ్చేవారని, పైసా ఖర్చు లేకుండా బీసీలకు రెండు రాజ్యసభ సీట్లను కేటాయించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. రిజర్వేషన్ల పెంపుకోసం టిఆర్ఎస్ ఎంపిలు పార్లమెంటులో ఆందోళన చేస్తున్నారని, త్వరలోనే ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ధర్నా చేద్దామని సీఎం కేసీఆర్ చెప్పారని చెప్పారు. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఎంబీసీలకు ఆర్ధికంగా ఎదగాలనే లక్ష్యంతో సర్కార్ పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. మహిళలకు రిజర్వేషన్లను తప్పనిసరిగా ఇవ్వాలని అన్నారు. బీసీలు ఆర్ధికంగా బలహీనంగా ఉన్నారని మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. బీసీలకు వ్యూహం ఉండాలని అది లేకపోతే సమాజంలో నెగ్గుకు రావడం కష్టమన్నారు. శత్రువులు ఎవరో, మిత్రులెవరో తెలుసుకోవాల ని లేకపోతే పోరాటం చేయడం సాధ్యం కాదని అన్నారు. అణగారిన వర్గాలకు సీఎం కేసీఆర్ ఎవరు ఊహించని విధంగా ఆదుకుంటారని అన్నారు. కేసీఆర్ సీఎం అయిన వారం రోజుల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో అణగారిని కులాల వారికి ఏదైనా చేయాలని, అందుకోసం చట్టాలను ఎన్నిసార్లు అయినా మారుస్తామని చెప్పారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌కు అణగారిని కులాలు అంటే అంత అభిమానమని మంత్రి ఈటల గుర్తు చేశారు.

'తెదేపాతోనే తెలంగాణ ప్రగతి'

హైదరాబాద్, ఆంధ్రప్రభ: పసుపు జెండానే తెలంగాణ రాష్ట్రా నికి అండ,దండ అని టీటీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధి తప్ప గత కాంగ్రె స్, ప్రస్తుతం తెరాస హయంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. తెలుగుదేశం పాలన అభివృద్ధికి చిరునామా అయితే....కాంగ్రెస్, తెరాసల పాలన అవినీతికి నిలయంగా మా రిందంటూ మండిపడ్డారు. ఆదివారం నాడిక్కడ ఎల్బీనగర్‌లో ఇంటింటికి తెలుగుదేశం ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున హాజరైన పార్టీ నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, తెరాస ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న భ్రమలు పూర్తిగా తొలగిపోయాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే.... అన్ని వర్గాల ప్రజల భవిష్యత్తు బాగుటుందని భావించామన్నారు. కానీ తెరాస పాలనలో ప్రజలను పట్టించుకునే నాధుడే లేకుండాపోయాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా తెరాస అధికారంలోకి నాలుగేళ్ళు అవుతున్నప్పటికీ ప్రజల సమస్యలు మాత్రం తీరలేదన్నారు. సిఎం కేసీఆర్ కేవలం మాటల గారెడితోనే కాలాన్ని సాగదీస్తున్నారే తప్ప తెరాస పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూ న్యమని ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు మళ్ళీ తెదేపా పాలన కోసం ఎదురుచూస్తున్నారని.... రా మరాజ్యం కోసం పరితపిస్తున్నారన్నారు. ప్ర జల్లో తెదేపా పట్ల ఆదారణ ఇంకా చెక్కు చెదరలేదన్నారు. కొంత నాయకులు తమ స్వార్ధం కోసం పార్టీని వీడినప్పటికీ కార్యకర్తలు కంటికి రెప్పాలా తెదేపాను కాపాడుతున్నారని అభినందించారు. ఇలాంటి కార్యకర్తలు మరే పార్టీకి లేరంటూ ప్రశంసించారు. ఇదే స్ఫూర్తి....కసితో పనిచేసి పార్టీకి తిరిగి పూర్వవైభవం తీసుకరావాలని ఈ సందర్బంగా రమణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత పెద్దిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

కోటా వ్యవహారంపై హైకోర్టులో వ్యాజ్యం

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : పీజీ మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఇన్ సర్వీస్ కోటాకు బదులు వెయిటేజీ ఇవ్వాలన్న తెలంగాణ సర్కార్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో వ్యాజ్యం దాఖలైంది. ఇన్ సర్వీస్ కోటానే కొనసాగించాలని 2017 సంవత్సరంలో జారీ చేసిన జీఓ 27ను అమలు జరిగేలా ఉత్తర్వులు ఇవ్వాలని ప్రజాహిత వ్యాజ్యంలో పిటిషనర్లు హైకోర్టును కోరారు. ఈనెల 22వ తేదీన తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన జీవో 21, 22లను కొట్టివేయాలంటూ హైకోర్టులో వ్యాజ్యం మొదలైంది. ఇన్ సర్వీస్‌కు బదులు వెయిటేజీ ఇస్తూ జారీ చేసిన జీవోలు 21, 22లను కొట్టేయాలని వైద్యులు డాక్టర్ ఎం.వసుచరణ్‌రెడ్డి, మరో 12 మంది పిల్ దాఖలు చేశారు. సదరు జీవోలు ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 35క ు విరుద్ధమని, వీటిని కొట్టివేయాలని పిటిషన్‌పై విచారణ ముగిసేదాకా వాటి అమలు నిలిపివేయాలని వారు వ్యాజ్యం లో కోరారు. దీంతోపాటు పూర్వపు విధానం కొనసాగే లా కాళోజీ నారాయణరావు వైద్య విశ్వవిద్యాలయానికి ఆదేశాలు ఇవ్వాలని వారు అభ్యర్థించారు. ఇందులో ప్రతివాదులుగా కుటుంబ సంక్షేమ మెడికల్ ఎడ్యుకేషన్ శాఖ ముఖ్య కార్యదర్శి, కాళోజీ నారాయణరావు హెల్త్‌యూనివర్శిటీ వైస్ చాన్స్‌లర్, రిజిస్ట్రార్, నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జా మినేషన్స్ కన్వీనర్‌లను ఇందులో చేర్చారు. ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రూల్స్ ప్రకారం పీజీలో నేషనల్ పూల్‌కు 50 శాతం సీట్లు పోగా మిగిలిన 50 శాతం సీట్లు స్థానికులకే చెందేలా ఇచ్చిన జీవోలు చెల్లవ న్నారు. క్లీనికల్‌కు 30 శాతం, నాన్ క్లీనికల్‌కు 50 శాతం కోటా కేటాయించే ఇన్ సర్వీస్‌ను రద్దు చేయడం చెల్లదన్నారు. తాజాగా ఇచ్చిన జీఓల అమలును నిలిపివేస్తూ స్టే ఇవ్వాలని పూర్తి విచారణ తరువాత వాటిని కొట్టేయాలని హైకోర్టును వారు కోరారు. ఈ వ్యాజ్యం మంగళవారం విచారణకు రానుంది.

గ్రేటర్ పరిధిలో కొత్త బస్సు డిపోలకై

స్థల సేకరణ చేపట్టాలి

• ఆర్టీసీ ఉన్నతాధికారులకు మంత్రి మహేందర్‌రెడ్డి ఆదేశం • బస్‌స్టాండ్‌లో మౌళిక సదుపాయలు కల్పించాలి • ఆర్టీసీ బస్సుల్లో అసెంబ్లీ సమావేశాలకు వచ్చిన ఎమ్మెల్యేలను అభినందించిన మంత్రి



హైదరాబాద్, ఆంధ్రప్రభ : గ్రేటర్ ఆర్టీసీ సేవలను ప్రయాణికులకు మరింత విస్తరించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పి. మహేందర్‌రెడ్డి ఆదేశించారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్టాప్‌లు, సమయ వేళలు పాటించి మంచి నీటి సౌకర్యాన్ని కూడా ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గ్రే గటర్‌లోని సికింద్రాబాద్ జోన్‌కు సంబంధించిన రవాణా సమస్యలపై అసెంబ్లీ కమిటి హాల్లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు వివేకానంద, కృష్ణారావు, అరెకపుడి గాంధీ, ఆర్టీసీ ఎండీ రమణారావు, గ్రేటర్ ఈడీ పురుషోత్తమ్‌నాయక్ తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కొత్త బస్‌డిపోల ఏర్పాటు, ఉప్పల్, కేబీహెచ్‌లో అధునాతన టర్మినల్‌కు స్థలాల సేకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలకు ఆర్టీసీ బస్సులో వచ్చిన ఎమ్మెల్యేలను మంత్రి అభినందించారు. గ్రేటర్‌లోని బస్‌స్టాప్‌లు నిర్వహణ జీహెచ్ఎంసీ ఆధీనంలో ఉండటం వల్ల అనేక సమస్యలు వస్తున్నాయని మంత్రి మహేందర్‌రెడ్డికి పలువురు ఎమ్మెల్యేలు ఫిర్యాదు చేయగా మంత్రి కేటీఆర్‌తో సమావేశమై చర్చిద్దామని హామీ ఇచ్చారు. ఏపీతో పాటు ఇతర దూర ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లే విధంగా సర్వీసులను పెంచాలని ఎమ్మెల్యేలు కోరారు. కూకట్‌పల్లి, మియాపూర్ తదితర ప్రాంతాల్లో ప్రయివేట్ బస్సులతో ట్రాఫిక్ సమస్యలు రాకుండా ఉండేందుకు ఔటర్ రింగ్‌రోడ్డు సమీపంలో స్థలం ఏర్పాటు చేయాలన్నారు. గ్రేటర్ పరిధిలోని అన్ని బస్ డిపోల్లో గ్యారేజిల విస్తరించడంతో పాటు భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కొత్త గండిమైసమ్మ, జగద్గిర్‌గుట్ట, శామిర్‌పేట్, జవహర్‌నగర్‌లో బస్‌డిపోల ఏర్పాటుకు స్థల సేకరణ చేయాలని మంత్రి మహేంద్‌రెడ్డి ఆర్టీసీ ఎండీ రమణారావును ఆదేశించారు. మహిళలకు ప్రత్యేక సర్వీసులను ఏర్పాటు చేసి అవసరమైన రూట్లలో సర్వీసులను పెంచాలని మంత్రి సూచించారు. ప్రతి బస్‌స్టాప్ వద్ద బస్సును విధిగా ఆపాలన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ బోర్డు సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

జీవో 21,22పై సమ్మెబాట?

• రేపు ప్రభుత్వానికి వైద్యుల జేఏసీ నోటీసు!

హైదరాబాద్ ,ఆంధ్రప్రభ : వైద్య విద్య పీజీ సీట్ల అడ్మిషన్లల్లో ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం (వెయిటేజీ) చిచ్చు చిలికి చిలికి గాలివానగా మారుతోంది. ప్రభుత్వం తీసుకొచ్చిన 21,22 జీఓలను రద్దు చేయాలని వైద్యుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ జీఓలను రద్దు చేసి పాత విధానాన్నే కొనసాగించాలన్న డిమాండ్‌తో తెలంగాణ ప్రభుత్వ వైద్యుల అసోసియేషన్లు అన్ని కలిపి ఒక జేఏసీగా ఏర్పడ్డాయి. సుమారు రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల మంది ఈ జేఏసీలో ఉన్నట్టు జేఏసీ చైర్మన్ డాక్టర్లు బి.రమేష్, కన్వీనర్ లాలూ ప్రసాద్ రాథోడ్‌లు ఆంధ్రప్రభతో పేర్కొన్నారు. పీజీ సీట్ల విషయంలో ఇన్ సర్వీస్ కోటాను రద్దు చేయడాన్ని డాక్టర్ల సంఘాలు సీరియస్‌గా పరిగణిస్తున్నాయి. కోటా రద్దు వల్ల డాక్టర్లు తీవ్రంగా నష్టపోయే అవకాశముందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పీజీ కౌన్సిలింగ్‌లో 30 శాతం క్లినికల్, 50 శాతం నాన్ క్లీనికల్ కోటా గతేడాది వరకు అమల్లో ఉం దేదని వారు తెలిపారు. 2005 సంవత్సరంలో ప్రభుత్వం ఈ చట్టాన్ని కూడా రూపొందించిందని వారు తెలిపారు. ఇది అమలులో ఉండగానే ప్రభుత్వం 21,22ల పేరుతో జీఓలను తెరపైకి తీసుకురావడాన్ని వారు తప్పుబట్టారు.

పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

ఈ జీఓల రద్దుతో పాటు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నీ పరిష్కరించాలని వారు డిమాండ్ చేస్తూ మంగళవారం సమ్మె నోటీసును ప్రభుత్వానికి ఇవ్వనున్నట్టు వారు పేర్కొన్నారు. ఇన్ సర్వీస్ కోటాను కొనసాగించాలని ముఖ్య డిమాండ్‌గా వారు పేర్కొన్నారు. ఈ జీఓ ఏకపక్షంగా రూపొందించారని కనీసం వైద్య సంఘాల అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోలేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యలను పరిష్కరించాలని గత సంవత్సరం మార్చి 23వ తేదీన సమ్మె నోటీసు ఇచ్చి 45 రోజుల పాటు సమ్మె చేశామని వారు పేర్కొ న్నారు. ఆ సమయంలో హామీలను నెరవేరుస్తున్నామని ప్రభుత్వం లిఖిత పూర్వకంగా రాసి ఇచ్చి ఇప్పటివరకు ఆ సమస్యలను పరిష్కరించలేదని వారు ఆరోపించారు. ప్రధాన డిమాండ్లుగా వారు వీటిని పేర్కొంటున్నారు.

1. డైరెక్టర్ ఆఫ్ హెల్త్‌తరపున పనిచేసే వైద్యులకు 25 సంవత్సరాలుగా ప్రమోషన్లను ఇవ్వలేదు.
2. అక్కడ పోస్టులు తక్కువ ఉండడం వలన ప్రమోషన్లు రావడం లేదని పోస్టులు పెంచాలని చాలా సంవత్సరా లుగా వారు డిమాండ్ చేస్తున్నారు.
3. పీహెచ్‌సీల్లో పనిచేసే వైద్యులకు వాహనాలను ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదు.
4. పీహెచ్‌సీలను తనిఖీ చేసే అధికారం ఎంఆర్ఓలు, పోలీసులకు ఉండకూడదు.

తెలంగాణ ప్రభుత్వము, రెవెన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్ కార్యాలయం, రంగారెడ్డి జిల్లా

ఫారం-ఎఫ్

జిల్లా కలెక్టర్ రంగారెడ్డి జిల్లా గారి ప్రకటన

(రూలు 7 (సి)ని చూడుము)

జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ నెం.జి1/93/2018 **తేది : 24-03-2018**

ప్రజాప్రయోజనార్థం హైతాబాద్ గ్రామం, షాబాద్ మండలంలో **టిఎస్ఐఐసి** కొరకు ప్రాజెక్టు కొరకు భూసేకరణ కొరకు లేఖ నెం.జి1/93/2018 తేది:14.01.2018 మరియు తేది:26.02.2018 ప్రకారం నోటిఫికేషన్ జారీచేయబడి మరియు తేది:31.01.2018న నవతెలంగాణ మరియు మనతెలంగాణ వార్తా పత్రికలు మరియు తేది:4.03.2018న ఈనాడు మరియు సాక్షి తెలుగు వార్తాపత్రికలలో ప్రచురించబడినది.

అట్టి ప్రకటనలు అనుసరించి ఈ క్రింద చూపబడిన ప్రభావిత వ్యక్తులు (భూయజమానులు మరియు ఇతరులు) వారి క్లైములు, సంప్రదింపుల ద్వారా పరిష్కరించుట కొరకు ముందుకు వచ్చిరి. ఇష్టపడి ముందుకు వచ్చిన ప్రభావిత వ్యక్తులు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

హైతాబాద్ గ్రామం, షాబాద్ మండలం

క్రమ సంఖ్య	భూమి యజమాని పేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం ఎ.గుం.లు	రిమార్కులు
1	కావలి సాయన్న తండ్రి గిర్మయ్య	195	7.39	ప్రభుత్వ అసైన్డ్
2	కావలి శంకరమ్మ భర్త జంగయ్య	195	3.03	ప్రభుత్వ అసైన్డ్
3	బిస్మిలా బీ భర్త ఖాజామియా	195	2.19	ప్రభుత్వ అసైన్డ్
4	షకూర్ తండ్రి మహ్మద్ జాగర్	195	2.24	ప్రభుత్వ అసైన్డ్
5	మహ్మద్ గఫర్ తండ్రి జబ్బర్	195	1.07	ప్రభుత్వ అసైన్డ్
6	మహ్మద్ సత్తార్ తండ్రి జబ్బర్	195	1.07	ప్రభుత్వ అసైన్డ్
7	మహ్మద్ ఖలీం తండ్రి జబ్బర్	195	1.07	ప్రభుత్వ అసైన్డ్
8	బుద్దిగారి సతీష్‌కుమార్ తండ్రి చంద్రయ్య	195	2.27	ప్రభుత్వ అసైన్డ్
9	బుద్దిగారి ఎస్తారయ్య తండ్రి చంద్రయ్య	195	2.27	ప్రభుత్వ అసైన్డ్
10	బుద్దిగారి సంజీవకుమార్ తండ్రి చంద్రయ్య	195	2.26	ప్రభుత్వ అసైన్డ్
11	బుద్దిగారి రామచంద్రయ్య తండ్రి జంగయ్య	195	1.00	ప్రభుత్వ అసైన్డ్
12	బుద్దిగారి నర్సింలు తండ్రి జంగయ్య	195	1.00	ప్రభుత్వ అసైన్డ్
13	బుద్దిగారి సత్తయ్య తండ్రి జంగయ్య	195	1.00	ప్రభుత్వ అసైన్డ్
14	బుద్దిగారి లక్ష్మయ్య తండ్రి జంగయ్య	195	1.00	ప్రభుత్వ అసైన్డ్
15	బుద్దిగారి చంద్రయ్య తండ్రి నర్సయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
16	బుద్దిగారి రాములు తండ్రి నర్సయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
17	కటిక బాలమ్మ భర్త చంద్రోజి	195	0.22	ప్రభుత్వ అసైన్డ్
18	కటిక జంగమ్మ భర్త బాలోజి	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
19	హెచ్.శంకర్ తండ్రి బాలోజి	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
20	హెచ్.క్రిష్ణ తండ్రి బాలోజి	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
21	హెచ్.లక్ష్మీబాయి తండ్రి ఈశ్వర్‌జి	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
22	కటిక భారతీబాయి భర్త మహబూబ్‌బీ	195	0.22	ప్రభుత్వ అసైన్డ్
23	కటిక శంకర్‌జి భర్త చంద్రోజి	195	0.22	ప్రభుత్వ అసైన్డ్
24	కటిక లక్ష్మణ్ తండ్రి చంద్రోజి	195	0.23	ప్రభుత్వ అసైన్డ్
25	కటిక యారీలాల్ తండ్రి చంద్రోజి	195	0.23	ప్రభుత్వ అసైన్డ్
26	కటిక కిషన్ జి తండ్రి చంద్రోజి	195	0.22	ప్రభుత్వ అసైన్డ్
27	బుద్దిగారి నర్సింలు తండ్రి మైసయ్య	195	2.11	ప్రభుత్వ అసైన్డ్
28	బుద్దిగారి అడివమ్మ భర్త నర్సింలు	195	4.00	ప్రభుత్వ అసైన్డ్
29	బుద్దిగారి యాదయ్య తండ్రి పెంటయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
30	బుద్దిగారి వెంకటయ్య తండ్రి పెంటయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
31	మైముదాబేగం భర్త ఎం.డి.షరీఫ్	195	4.00	ప్రభుత్వ అసైన్డ్
32	ఖాజామొయినుద్దీన్ తండ్రి ఎం.డి హుస్సేన్	195	5.14	ప్రభుత్వ అసైన్డ్
33	పాత్‌లోత్ ధానమ్మ భర్త చిన్న చంద్రు	195	3.39	ప్రభుత్వ అసైన్డ్
34	పాత్‌లోత్ చిన్న రాగ్యా భర్త గన్యా	195	4.20	ప్రభుత్వ అసైన్డ్
35	చేగూరి యాదయ్య తండ్రి చంద్రయ్య	195	5.00	ప్రభుత్వ అసైన్డ్
36	పెద్ది శ్రీశైలం తండ్రి లేట్ బాలయ్య	195	4.39	ప్రభుత్వ అసైన్డ్
37	పెద్ది క్రిష్ణమూర్తి తండ్రి నారాయణ	195	4.38	ప్రభుత్వ అసైన్డ్
38	ఎం.డి మునీర్ తండ్రి జానీమియా	195	1.00	ప్రభుత్వ అసైన్డ్
39	పాత్‌లోత్ సునీత భర్త పెద్ద ఈరయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
40	ముదావత్ శంకరమ్మ భర్త రాములు	195	3.34	ప్రభుత్వ అసైన్డ్
41	పాత్‌లావత్ లక్ష్మణ్ తండ్రి గోపాల్	195	2.20	ప్రభుత్వ అసైన్డ్
42	పాత్‌లావత్ కిషన్ తండ్రి గోపాల్	195	2.20	ప్రభుత్వ అసైన్డ్
43	గౌండ్ల నర్సింలు తండ్రి బుగ్గరామయ్య	195	1.06	ప్రభుత్వ అసైన్డ్
44	చేగూరు లలిత భర్త యాదయ్య	195	5.00	ప్రభుత్వ అసైన్డ్
45	కావలి నర్సింలు తండ్రి జంగయ్య	195	0.26	ప్రభుత్వ అసైన్డ్
46	కావలి చిన్న అంజయ్య తండ్రి జంగయ్య	195	2.25	ప్రభుత్వ అసైన్డ్
47	కావలి పోచయ్య తండ్రి జంగయ్య	195	4.26	ప్రభుత్వ అసైన్డ్
48	కావలి నారాయణ తండ్రి ముసలయ్య	195	2.25	ప్రభుత్వ అసైన్డ్
49	కావలి అండాలు భర్త రామచంద్రయ్య	195	2.25	ప్రభుత్వ అసైన్డ్
50	కావలి మల్లేష్ తండ్రి అంజయ్య	195	1.13	ప్రభుత్వ అసైన్డ్
	కావలి కుమార్ తండ్రి అంజయ్య	195	1.13	ప్రభుత్వ అసైన్డ్
51	కావలి గిర్మయ్య తండ్రి మల్లయ్య	195	3.00	ప్రభుత్వ అసైన్డ్
52	కావలి మల్లయ్య తండ్రి కిష్టయ్య	195	1.04	ప్రభుత్వ అసైన్డ్
53	చాకలి రామచంద్రి తండ్రి లక్ష్మయ్య	195	2.13	ప్రభుత్వ అసైన్డ్
54	చాకలి బిక్షపతి తండ్రి లక్ష్మయ్య	195	1.12	ప్రభుత్వ అసైన్డ్
55	చాకలి సత్యమ్మ భర్త నాగయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
56	చాకలి క్రిష్ణయ్య తండ్రి భీమయ్య	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
57	చాకలి శివయ్య తండ్రి వెంకయ్య	195	1.27	ప్రభుత్వ అసైన్డ్
58	సంగీత భర్త నరేందర్‌రెడ్డి	195	3.00	ప్రభుత్వ అసైన్డ్
59	జయమ్మ భర్త వెంకట్‌రెడ్డి	195	2.24	ప్రభుత్వ అసైన్డ్
60	జహంగీర్‌బాయి తండ్రి కలాంసాబ్	195	2.05	ప్రభుత్వ అసైన్డ్
61	పెద్దజంగని యాదయ్య తండ్రి వెంకయ్య	195	1.20	ప్రభుత్వ అసైన్డ్
62	పెద్దజంగని రాములు తండ్రి వెంకయ్య	195	1.20	ప్రభుత్వ అసైన్డ్
63	పెద్దజంగని చిన్నయాదయ్య తండ్రి చంద్రయ్య	195	2.39	ప్రభుత్వ అసైన్డ్
64	పెద్దజంగని పెంటయ్య తండ్రి జంగయ్య	195	1.19	ప్రభుత్వ అసైన్డ్
65	పెద్దజంగని ఈస్తారయ్య తండ్రి జంగయ్య	195	1.20	ప్రభుత్వ అసైన్డ్
66	చిననోళ్ళ జంగయ్య తండ్రి జంగయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
67	చిననోళ్ళ నర్సింలు తండ్రి జంగయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
68	చిననోళ్ళ కాంతమ్మ భర్త మల్లయ్య	195	2.00	ప్రభుత్వ అసైన్డ్
69	బడుగు పెంటయ్య తండ్రి పోచయ్య	195	3.37	ప్రభుత్వ అసైన్డ్
70	బడుగు రామచంద్రి తండ్రి పెంటయ్య	195	3.36	ప్రభుత్వ అసైన్డ్
71	కె.బిక్షపతి తండ్రి చంద్రయ్య	195	1.20	ప్రభుత్వ అసైన్డ్
72	కందికొండ వెంకటయ్య తండ్రి చంద్రయ్య	195	1.20	ప్రభుత్వ అసైన్డ్
73	కుమ్మరి అంజయ్య తండ్రి చంద్రయ్య	195	1.34	ప్రభుత్వ అసైన్డ్
74	కుమ్మరి నర్సింలు తండ్రి రామయ్య	195	1.34	ప్రభుత్వ అసైన్డ్
75	కుమ్మరి నారాయణ తండ్రి రామయ్య	195	1.34	ప్రభుత్వ అసైన్డ్
76	కుమ్మరి క్రిష్ణ తండ్రి వెంకయ్య	195	0.25	ప్రభుత్వ అసైన్డ్
77	కుమ్మరి బాలయ్య తండ్రి వెంకయ్య	195	0.25	ప్రభుత్వ అసైన్డ్
78	కుమ్మరి శేఖర్ తండ్రి వెంకయ్య	195	0.24	ప్రభుత్వ అసైన్డ్
79	హైదరగూడెం వెంకటయ్య తండ్రి బాలయ్య	195	3.27	ప్రభుత్వ అసైన్డ్
80	హైదరగూడెం కిష్టయ్య తండ్రి బాలయ్య	195	3.27	ప్రభుత్వ అసైన్డ్
81	హైదరగూడెం చంద్రయ్య తండ్రి వెంకయ్య	195	3.10	ప్రభుత్వ అసైన్డ్
82	హైదరగూడెం జంగయ్య తండ్రి వెంకయ్య	195	3.10	ప్రభుత్వ అసైన్డ్
83	హైదరగూడెం జంగయ్య తండ్రి బాలయ్య	195	3.36	ప్రభుత్వ అసైన్డ్
84	కుమ్మరి క్రిష్ణ తండ్రి వెంకటయ్య	195	0.35	ప్రభుత్వ అసైన్డ్
85	కుమ్మరి నర్సింలు తండ్రి రామయ్య	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
86	చాకలి రామచంద్రి తండ్రి లక్ష్మయ్య	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
87	చాకలి శివయ్య తండ్రి వెంకయ్య	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
88	చంద్రకళ భర్త శివయ్య	195	0.34	ప్రభుత్వ అసైన్డ్
89	హీరేకర్ సత్యనారాయణ తండ్రి లక్ష్మణ్‌జి	195	3.31	ప్రభుత్వ అసైన్డ్
90	ఎర్రోళ్ళ వెంకటయ్య తండ్రి జంగయ్య	195	2.28	ప్రభుత్వ అసైన్డ్
91	ఎర్రోళ్ళ ఎస్తారమ్మ భర్త చంద్రయ్య	195	2.29	ప్రభుత్వ అసైన్డ్
92	ఎర్రోళ్ళ లక్ష్మమ్మ భర్త పెంటయ్య	195	2.28	ప్రభుత్వ అసైన్డ్
93	కావలి శివరాజ్ తండ్రి బాలయ్య	195	1.03	ప్రభుత్వ అసైన్డ్
94	కావలి మల్లమ్మ భర్త యాదయ్య	195	1.03	ప్రభుత్వ అసైన్డ్
95	ఆకుల క్రిష్ణ తండ్రి సత్తయ్య	195	1.13	ప్రభుత్వ అసైన్డ్
96	ఆకుల సుదర్శన్ తండ్రి సత్తయ్య	195	1.13	ప్రభుత్వ అసైన్డ్
97	ఆకుల రాంచంద్రయ్య తండ్రి సత్తయ్య	195	1.12	ప్రభుత్వ అసైన్డ్
98	ఖాజా షా తండ్రి ఇమామ్‌సాబ్	195	1.00	ప్రభుత్వ అసైన్డ్
99	కాక్లూర్ నర్సయ్య తండ్రి బాలయ్య	195	1.00	ప్రభుత్వ అసైన్డ్
100	బడుగు రామచంద్రయ్య తండ్రి పెంటయ్య	195	4.00	ప్రభుత్వ అసైన్డ్
101	ఆకుల సుధాకర్ తండ్రి బాలయ్య	195	1.13	ప్రభుత్వ అసైన్డ్
102	ఆకుల శ్రీకాంత్ తండ్రి బాలయ్య	195	1.12	ప్రభుత్వ అసైన్డ్
103	ఆకుల ప్రభాకర్ తండ్రి బాలయ్య	195	1.12	ప్రభుత్వ అసైన్డ్
	మొత్తం విస్తీర్ణం		**222.14**	

(i) భూ యజమానులు కాని ఇతరులు

ఆసక్తిగల వ్యక్తి పేరు & చిరునామా	సర్వే నెం.	విస్తీర్ణం	ఆసక్తి స్వభావం
లేదు	లేదు	లేదు	లేదు

ఇందుమూలముగా తెలియజేయనది ఏమనగా ఎవరికైననూ ఏవైనా క్లైములు మరియు అభ్యంతరములు ఉన్న యెడల జిల్లా కలెక్టర్/ కలెక్టర్ వారి సమక్షంలో ఈ ప్రకటన ప్రచురణ యొక్క ఏడు దినములలో దాఖలు చేసుకొనవచ్చును.


సం/- రెవిన్యూ డివిజనల్ అధికారి, చేవెళ్ళ డివిజన్, రంగారెడ్డి జిల్లా | **సం/- జాయింట్ కలెక్టర్, రంగారెడ్డి జిల్లా** | **సం/- జిల్లా కలెక్టర్, రంగారెడ్డి జిల్లా**



గ్లోబల్ మార్కెట్లే కీలకం

●ఈ వారం మార్కెట్
● గురు,శుక్రవారాలు సెలవు

ముంబై : స్టాక్ మార్కెట్లపై ఈ వారం గ్లోబల్ మార్కెట్ల పరిణామాలు ప్రభావం చూపనున్నాయి. ముఖ్యంగా అమెరికా అధ్యక్షుడు గ్లోబల్ వాణిజ్య యుద్ధానికి తెరతీయడంతో మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వారంలోనే మార్చి నెల డెరివేటివ్ కాంట్రాక్టు ముగియనుంది. దీంతో పాటు ఈ వారంలోనే గురు, శుక్రవారాలు సెలవు. గురువారం నాడు మహావీర్‌జయంతి, శుక్రవారం గుడ్‌ఫ్రైడ్ సందర్భంగా మార్కెట్లకు సెలవు. గ్లోబల్ ట్రేడ్ వార్ విషయానికి వస్తే చైనా అమెరికా నుంచి దిగుమతిచేసుకొనే వస్తువులపై మూడు బిలియన్ డాలర్ల వరకు సుం కాన్ని విధి స్తున్నట్లు ప్రకటించింది. కాగా అమెరికా చైనానుంచి దిగుమతి చేసుకొనే ఉక్కు, అల్యూమినియంపై భారీగా సుంకం పెంచుతున్నట్లు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. అమెరికా, చైనాల మధ్య వాణిజ్య యుద్ధం గ్లోబల్ మార్కెట్లను వణికిస్తోంది. ప్రతి దేశం రక్షణాత్మకధోరణిని అవలంబిం చుకుంటూపోతే గ్లోబలైజేషన్ జోరుతగ్గుతుంది. గ్లోబల్ మార్కెట్లు బలహీనంగా ట్రేడ్ కావడంతో పా టు దేశీయ మార్కెట్లు కూడా అం తంత మాత్రంగానే ట్రేడ్ అవుతు న్నాయి. రాజకీయ అ స్థిరత కొనసా గుతోంది. కాగా ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే వరకు అంటే మార్చి 31వ ఇదే పరిస్థితి కొనసాగే అవకాశాలున్నాయని మార్కెట్ నిపుణు లు అభిప్రాయప డుతున్నారు. మొత్తానికి చూస్తే ఈ వారం స్టాక్ మార్కెట్లు ఒడిదుడుకులకు గురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయని మార్కెట్ పండి తులు అంచనా వేస్తున్నారు. కాగా గత వారం సెన్సెక్స్ 579.46 పాయింట్ల వరకు నష్టపోయింది.



గోఎయిర్ డిస్కౌంట్స్ విద్యార్థులకు అదనపు బ్యాగేజీ అలవెన్స్

హైదరాబాద్ : గోఎయిర్ ఎయిర్‌లైన్ బేస్ చార్జీలపై ఐదు శాతం డిస్కౌంట్ ప్రకటించింది. విద్యార్థులకు అదనంగా బ్యాగేజీ అలవెన్స్‌ను 25 కిలోల వరకు పెంచింది. దీనికి గో ఎయిర్స్ స్మార్ట్‌స్టూడెంట్ ఫేర్ ఆఫర్ కింద ఈ ఆఫర్లను ప్రకటించింది. అయితే దీనికి విద్యార్థులు తప్పనిసరిగా స్టూడెంట్ గుర్తింపు కార్డుతో పాటు ప్రభుత్వం ఆమోదించిన ఫోటో గుర్తింపు కార్డులను విమానాశ్రయంలో చెకిన్ సమయంలో చూపించాల్సి ఉంటుంది.గోఎయిర్ స్మార్ట్ స్టూడెంట్ ఫేర్ ఆఫర్లు ఇలా ఉన్నాయి. 1. విద్యార్థులు గోఎయిర్ వెబ్‌సైట్ ఆన్‌లైన్ ద్వారా మాత్రమే టిక్కెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. 2.ఈ స్కీం 12 ఏళ్లు దాటిన విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుంది. అయితే గుర్తింపు పొందిన స్కూలు/ విశ్వవిద్యాలయం జారీ చేసిన బోనాఫైడ్ స్టూడెంట్ ఐడి కార్డులుండాలి. 3. ఈ స్కీం విద్యార్థులకు మాత్రమే వర్తిస్తుంది... కుటుంబసభ్యులకు వర్తించదు. 4. గోఎయిర్ దేశీయ ప్రయాణికులకు మాత్రమే వర్తిస్తుంది. 5. స్టూడెంట్ డిస్కౌంట్లు వన్‌వేతో పాటు రౌండ్‌ట్రిప్ బుకింగ్‌లకు వర్తిస్తుంది. 6. స్టూడెంట్ డిస్కౌంట్ స్కీం కింద బుక్ చేసిన టిక్కెట్లలో మార్పులు చేర్పులు చేసుకోవచ్చు.. కావాలనుకుంటే రద్దు చేసుకోవచ్చు. అయితే కేవలం ఒక్కసారికి మాత్రమే అనుమతిస్తారు. 7. స్టూడెంట్ బుకింగ్ స్కీంల ద్వారా చేసిన బుకింగ్‌లు బదలీ చేయబడదు.. పేరు మార్చబడదు. 8. డిస్కౌంట్ బుకింగ్‌ల ద్వారా చేసిన టిక్కెట్లకు వెబ్ చెకిన్‌ను అనుమతించరు. 9. అందుబాటులో ఉన్న సీట్లను బట్టి ఈ స్కీం ద్వారా టిక్కెట్లు జారీ చేయబడతాయని వివరణ ఇచ్చింది.



పీఎస్‌యూ బ్యాంకులను ప్రైవేటుపరం చేద్దాం

ఆధికారంలోకి రావాలనుకునే పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలి

● అరవింద్ పనగారియా



న్యూఢిల్లీ : ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకుల్లో రోజుకో స్కాం బయటపడ్డంతో పాటు.. బ్యాంకుల్లో మొండిబకాయిలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, దీనికి అడ్డుకట్ట వేయడానికి ఈ బ్యాంకులను ప్రైవేట్‌పరం చేయడం ఒక్కటే పరిష్కారమార్గమని మాజీ నీతిఆయోగ్ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా గట్టిగా అభిప్రాయపడ్డారు. కేవలం ఒక్క స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాను తప్పించి మిగిలిన ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకులను ప్రైవేట్ పరం చేయాలని ఆయన అన్నారు. 2019లో కేంద్రంలో అధికారం చేజిక్కించుకోవాలనుకొనే రాజకీయపార్టీలు తమ మేనిఫే స్టోలో ఈ ప్రతిపాదన చేయాలని ఆయన సూచించారు. పనగారియా ప్రస్తుతం కొలంబియా విశ్వవిద్యాలయంలో ఆర్థికశాస్త్రం ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల బ్యాంకుల్లో పెరిగిపోతున్న మోసాలు.. వాటిలో ప్రత్యేకంగా పంజాబ్‌నేషనల్ బ్యాంకులో జరిగిన రూ.13వేల కోట్ల స్కాం గురించి ఆయన దృష్టికి తెచ్చినప్పుడు ఆయన పై విధంగా స్పందించారు. బ్యాంకుల నిర్వహణ నుంచి ప్రభుత్వం తప్పుకోవాలని ఆయన సూచించారు. బ్యాంకుల్లో పెద్దమొత్తంలో డిపాజిట్లు ఉన్నా, బ్యాంకుల మార్కెట్ క్యాపిటలైజేషన్ మాత్రం రోజు రోజుకు తగ్గముఖం పడుతోందన్నారు. ప్రభుత్వం సామాజిక లక్ష్యాన్ని సాధించడానికి సమారు రెండు డజన్ల ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకుల కావాలని వాదించడం చాలా తప్పుని ఆయన అన్నారు. వాస్తవానికి చూస్తే ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకులకంటే కూడా ప్రైవేట్ రంగానికి చెందిన బ్యాంకులు సమర్థవంతంగా పనిచేస్తున్నాయని, ప్రాధాన్యత రంగాలకు ఈ బ్యాంకులు క న్నాడా రుణాలిస్తున్నాయని గుర్తు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల భారత్‌ను లక్ష్యంగా చేసుకొని వాణిజ్య యుద్ధానికి తెరదీసిన విషయాన్ని ప్రస్తావించగా.. భారత్ మరింత సరళతర వాణిజ్యానికి తెరతీయాలని కోరారు. అమెరికా మార్కెట్ల గురించి పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. నోబెల్ గ్రహీత పౌల్ క్రుగ్‌మన్ ఇటీవల భారత్ విజయగాథ భారీ నిరుద్యోగం సమాప్తం అవుతుందన్న వ్యాఖ్య గురించి ప్రస్తావించగా.. పనగారియా స్పందిస్తూ.. ప్రొఫెసర్ క్రుగ్‌మన్ చెప్పింది సరైందేనన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల ఆర్థికవ్యవస్థ రూపాంతరం చెందాలంటే తయారీరంగానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. తన అంచనా ప్రకారం పెద్దెత్తున ఉద్యోగాలు సృష్టించాలంటే తయారీరంగం అభివృద్ధి చెందడం అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. మన కార్మికుల సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించుకొని పెద్దమొత్తంలో ఉద్యోగాలు సృష్టించలేకపోతున్నామని పనగారియా అభిప్రాయపడ్డారు. భారత ఆర్థిక వ్యవస్థ గురించి ప్రస్తావిస్తూ.. భారత ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ముందుక ు దూసుకుపోతోందన్నారు.

గత రెండు త్రైమాసికాల నుంచి జీడీపీ వృద్ధిరేటు క్రమంగా పుంజుకుంటోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 5.7 శాతం, రెండవ త్రైమాసికంలో 7.2 శాతం, మూడవ త్రైమాసికంలో మరింత పైకిపోతుందని పనగారియా అంచనా వేశారు. దేశవ్యాప్తంగా రైతుల ఆందోళన గురించి ప్రస్తావిస్తూ.. గ్రామీణ ప్రాంతాల్లో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి (బీపీఎల్)లకు నగదు బదలీకి తాను అనుకూలమన్నారు. రైతులు పంటనష్టపోతే ఆధార్ ఆధారిత బ్యాంకు ఖాతా ద్వారా నగదు బదలీ చేయాలని కోరారు. మధ్య కాలికానికి ప్ర భుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేయాలనుకుం టోందని.. దీనికి మార్కెటింగ్ సంస్కరణల ద్వారా రైతుల దిగుబడి పెంచాలని ఆయన సూచించారు.

మోసాలు, మొండిబకాయిలతో పీఎస్‌యు బ్యాంకులు సతమతం


ప్రభుత్వరంగానికి చెందిన బ్యాంకులు 2014-15లో రూ.45,743 కోట్లు నికరలాభాన్ని ఆర్జిస్తే.. 2014-15లో రూ.17,993 కోట్లు నికరనష్టాన్ని ప్రకటించాయి. అదే డిసెంబర్ 2017 నాటికి ఈ నష్టాలు మరింత పెరిగి రూ.23,984 కోట్లకు చేరాయి. పీఎస్‌యు బ్యాంకులు భారీ మొత్తంలో నష్టాలను మూటగట్టు కోవడానికి ప్రధాన కారణం.. ఈ బ్యాంకుల్లో భారీ మోసాలు, పెరిగిపోతున్న మొండిబకాయిలని ఆయన అన్నారు. అయితే వీటికి వ్యతిరేకంగా ప్రైవేట్ బ్యాంకులు మాత్రం యధావిధిగా లాభాల రుచిని చూస్తున్నాయి. రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసిన గణాంకాల ప్రకారం 27 పీఎస్‌యు బ్యాంకులు 2014-15 ఆర్థిక సంవత్సరంలో లాభాలను ఆర్జించాయి. కేవలం ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు రూ.454 కోట్లు నష్టపోయింది తప్పించి మిగిలిన బ్యాంకులు లాభాలను మూటగట్టుకున్నాయి. ఎస్‌బీఐ అత్యధికంగా రూ.13,102కోట్లు, సెంట్రల్‌బ్యాంకు రూ.6,950 కోట్లు, పంజాబ్‌నేషనల్ బ్యాంకు కూడా 2014-15లో రూ.3,062 కోట్లు నికరలాభాన్ని ప్రకటించాయి. ఏడాది తిరిగే సరికి 2015-16 నాటికి లాభాలను ఆర్జించిన ఈ బ్యాంకులే రూ.17,993 కోట్ల నికరనష్టాన్ని ప్రకటించాయి. బ్యాంకు ఆఫ్ ఇండియా అత్యధికంగా రూ.6,089 కోట్లు, బ్యాంకు ఆఫ్ బరోడా రూ.5,396 కోట్లు నష్టాన్ని చవిచూశాయి. అయితే స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాతో పాటు కొన్ని పీఎస్‌యు బ్యాంకులు కలిపి రూ.9,951 కోట్లు లాభాన్ని ప్రకటించాయి. అయితే 2016-17లో పరిస్థితి కాస్తా మెరుగుపడి నికరనష్టాలు రూ.11,389 కోట్లకు దిగివచ్చాయి. తిరిగి 2017-18 నాటికి అంటే డిసెంబర్ చివరి నాటికి ఈ నష్టాలు కాస్త మరింత పెరిగి రూ.23,984 కోట్లకు ఎగబాకాయి. దీనికి వ్యతిరేకంగా ప్రైవేట్ బ్యాంకుల నికరలాభాలు స్థిరంగా దూసుకుపోతున్నాయి. 2014-15లో రూ.38,721 కోట్లు ఆర్జిస్తే.. డిసెంబర్ 2017 నాటికి ఇవి రూ.34,308 కోట్లు తేలాయి.2017-18 ఆర్థిక సంవత్సరం పీఎస్‌యు బ్యాంకులకు ఎన్‌పీఏ రూపంలో గట్టి దెబ్బ తిగిలింది. ఆర్‌బీఐ తాజా గణాంకాల ప్రకారం చూస్తే మార్చి 2015నాటికి మొండిబకాయిలు రూ.2,79,016 కోట్ల నుంచి డిసెంబర్ 2017 చివరి నాటికి రూ.7,87,120 కోట్లకు ఎగబాకాయి. పీఎస్‌యు బ్యాంకుల్లో పెద్ద సంఖ్యలో మోసాలను చవిచూస్తున్నాయి 1.4.2013 నుంచి 22.2.2018 వరకు చూస్తే 13,643 మోసాల కేసుల విలువే రూ.52,717 కోట్లని ఆర్‌బీఐ గణాంకాలే తేల్చి చెబుతున్నాయి.

ఆకాష్ పెళ్లి డిసెంబర్‌లో

● శనివారం గోవాలో నిశ్చితార్థం ● భారత్‌లోనే పెళ్లి ● వివాహ వేడుకలు 4-5 రోజులు ● ముంబైలోని ఒబెరాయ్ హోటల్‌లో



న్యూఢిల్లీ : దేశంలోనే అత్యంత సంపన్నుడు ముఖేష్ అంబానీ పెద్ద కుమారుడు అకాశ్ వివాహం డిసెంబర్ మొదటి వారంలో జరగనుంది. ప్రముఖ వజ్రాల వ్యాపారి రుస్సెల్ మెహతా చిన్న కుమార్తె శ్లోకా హెహతా.. ఆకాశ్ చిన్నప్పటి స్కూలుమేట్‌ను వివాహం చేసుకబోతున్నారు. కాగా మార్చి 4వ తేదీన వీరిద్దరూ వివాహం చేసుబోతున్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. కాగా అంబానీ కుటుంబం శోక్లాను తమ ఇంటి కోడలుగా ఎంపిక చేసుకున్నారన్న వార్తలు ఇప్పుడు ఖరారయ్యా యి. విశ్వసనీయవర్గాల సమాచారం శనివారం నాడు గోవాలోని ఐ దు నక్షత్రాల హోటల్ రిసార్ట్‌లో రెం డు కుటుం బాలకు చెందిన సమీప బంధు వులు, స్నే హి తులు సమ క్షంలో అధికారి కంగా నిశ్చితా ర్థం జరిగిందని చెబుతున్నా రు. గత కొంత కాలం నుంచి రెండు కుటుం బాలు పెళ్లి గురించి చర్చ లు జరుపుతున్నారని తెలిసిం ది. హోళీకి ముందే గోవాలో నిశ్చి తార్థం చేయాలని నిర్ణయించుక ున్నట్లు చెబుతు న్నారు.ఇక పెళ్లి వి షయానికి వస్తే డిసెంబర్ మొదటి వారం లోనే కనీసం నాలుగు - ఐదు రోజుల పాటు జరిగే విధంగా ప్రణాళికలు రూపొంది స్తున్నారు. విశ్వసనీ యవర్గాల సమాచారం డిసెంబర్ 8-12వ తేదీ వరకు ముంబైలోని ఒబెరాయ్‌లో జరిగే అవకాశాలు న్నాయం టున్నారు. ఆ వర్గాల సమాచారం ప్రకారం ఆకాశ్ శనివారం నాడు సాయంత్రం గోవాలో శ్లోకాను పెళ్లి చేసుకుంటానని ప్రతిపాదించారని చెబుతున్నారు. అయితే పెళ్లి మాత్రం తప్పకుండా భారత్‌లోనే జరుగుతుందట. కాగా రెండు కుటుంబాలకు పంపించిన ఈ-మెయిల్స్‌కు మాత్రం సమాధానం రాలేదు. వీరిద్దరి నిశ్చితా ర్థం ఫోటోలు మాత్రం షోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. శనివారం గోవాలో జరిగిన ని శ్చితార్థానికి ఆకాశ్ తల్లిదండ్రులు, ముఖేష్, నీతా అంబా నీలతో పాటు నానమ్మ కోకిలా బె న్‌లు హాజ ర య్యారు. ఇక ఆకాశ్ విష యానికి వస్తే.. ము ఖేష్ అంబానీ పెద్దకుమా రుడు శ్లోకామె హ తా విషయానికి వస్తే రుస్సెల్స్ మె హతా చిన్న కు మార్తె.. రోసి బ్లూ డైమండ్స్ యజ మా ని. కాగా అం బానీలు, మె హతాలు చిరకా లం మిత్రులు,



అలాగే ఆకాశ్, శ్లోకాలు ఇద్దరు కలిసి ధీరూ భాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూలు లో కలిసి చదువు క ున్నారు. అయి తే అం బానీ కుటుం బంతో సన్నిహితంగా ఉం డే వారు మా త్రం మార్చి 24న (శనివా రం) నిశ్చితార్థం లాంటివి ఏమీ జరగలే దని తోసిప ుచ్చుతున్నారు. ఇప్ప టి వరకు నిశ్చితార్థం కానీ, వివాహం తేదీ కానీ ఖరారు కాలేదని స్పష్టం చేస్తున్నా రు. ఇలాంటి శుభవార్త చెప్పాలనుకుంటే అంబానీ కుటుంబం ప్రతి ఒక్కరికి చెప్పి చేస్తారని ఆ వర్గాలు చెబుతున్నాయి.

కాగా ఆకాశ్ అంబానీ ప్రస్తుతం రిలయన్స్ జియో బోర్డులో ఉన్నారు. టెలి కం వ్యాపారం చేస్తున్నారు. శ్లోకా మెహతా విషయా నికి వస్తే ధీరూబాయి అంబానీ ఇంటర్నేషనల్ స్కూలు లో 2009లో చదువుపూర్తి చేసి, ఉన్నత చదువుకోసం ప్రిన్స్‌స్టన్ విశ్వవిద్యాలయంలో ఆంత్రోపాలిజీ పూర్తి చేశారు.

అలాగే లండన్ స్కూలు ఆఫ్ ఎకనమిక్స్ అండ్ పొలిటికల్ సైన్సెస్‌లో మాస్టర్స్ ఇన్ లా పూర్తి చేశారు. కాగా జులై 2014 నుంచి ఆమె రోసి బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. కనెక్ట్‌ఫర్ సహ వ్యవస్థాపకురాలు, ఎన్‌జీవోలకు వాలంటీర్లను సమకూరుస్తారు. రుస్సెల్స్ - మోనా మెహతాల ముగ్గురు సంతానంలో శ్లోకా చిన్నమ్మా యి. ప్రముఖ వజ్రాల వ్యాపారి పంజాబ్ నేషనల్ బ్యాంకుకు భారీ మొత్తంలో మోసం చేసిన నీవర్‌మోడీకి శ్లోకా తల్లి మోనా సమీప బంధువు అని చెబుతున్నారు.



సిద్ధివినాయక దేవాలయాన్ని దర్శించుకున్నఅంబానీ కుటుంబం

శనివారం గోవాలో ముఖేష్ అంబానీ పెద్దకుమారుడు ఆకాశ్, శ్లోకా మెహతాల నిశ్చితార్థం జరిగిన తర్వాత ఆయన కుటుంబం ఆదివారం ముంబైలోని సిద్ధివినాయక దేవాలయన్ని సందర్శించి వినాయకుడి ఆశీస్సులు స్వీకరించింది. జాతీయ వార్తపత్రికకను ఆకాశ్, నీతా అంబానీలు ఇంటర్వ్యూ ఇస్తూ.. త్వరలోనే శ్లోకాతో వివాహం జరుగబోతున్నట్లు ధ్రువీకరించారు. శ్లోకా నాలుగేళ్ల వయసు నుంచి తనకు తెలుసునని తమ గృహం, తమ హృదయాల్లోకి ఆహ్వానిస్తున్నందుకు తనకు సంతోషంగా ఉందని నీతా అంబానీ చెప్పారు.

నెట్‌వర్క్ విస్తరణకు బీఎస్‌ఎన్‌ఎల్ రూ.4,300 కోట్లు పెట్టుబడులు

● వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి



న్యూఢిల్లీ : ప్రభుత్వరంగానికి చెందిన భారతీయ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్‌ఎన్‌ఎల్) వచ్చే ఆర్థిక సంవత్సరం 2018-19లో తమ నెట్‌వర్క్ విస్తరణ కోసం రూ.4,300 కోట్లు వ్యయం చేయబోతోంది. మరో రూ.5వేల నుంచి రూ.6వేల కోట్ల వరకు పెట్టుబడులను టెలికం ప్రాజెక్టులపై పెట్టుబడులు పెడుతుందని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

రూ.4,300 కోట్ల పెట్టుబడులు ప్రధానంగా మొబైల్ నెట్‌వర్క్‌ను బలోపేతం చేయడానికి, బ్రాడ్‌బ్యాండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అప్‌గ్రేడ్ చేయడానికి కోర్ నెట్‌వర్కును బలోపేతం చేయడానికి వినియోగిస్తామని బీఎస్‌ఎన్‌ఎల్ సీఎండీ అనుపమ్ శ్రీవాత్సవ చెప్పారు. మరో రూ.5వేల నుంచి 6వేల కోట్ల వరకు ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులు ఉదాహరణకు భారత్‌నెట్, నెట్‌వర్క్ స్పెక్ట్రమ్, ఈశాన్య రాష్ట్రాలకు శక్తిమంతమైన టెలికం డెవలెప్‌మెంట్ ప్లాన్, అండమాన్‌కు ఆప్టికల్ ఫైబర్ నెట్‌వర్క్ కనెక్టివిటిను బలోపేతం చేయడంతో పాటు ఇతర పనులకు వినియోగిస్తామని ఆయన వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న ఇతర ప్రాజెక్టులు వాటిలో లక్ష్యద్వీప్ ప్రాంతాల్లో బ్యాండ్‌విడ్త్‌తో పాటు అరుణాచల్ ప్రదేశ్‌లోని మారుమూల ప్రాంతాలకు కనెక్టివిటికి కూడా వినియోగిస్తామని ఆయన అన్నారు. ప్రైవేట్ కంపెనీలు కూడా పోని ప్రాంతాలకు బీఎస్‌ఎన్‌ఎల్ వెళుతుందన్నారు. ప్రభుత్వం తరపున బీఎస్‌ఎన్‌ఎల్ ఈ ప్రాజెక్టులను చేపడుతుం దని ఆయన వివరించారు. టవర్ల గురించి ప్రస్తావిస్తూ.. 3జీ సర్వీసెస్‌కు 12వేల మొబైల్‌టవర్లను ఏర్పాటు చేస్తామని, 4జీ సర్వీసెస్ కోసం 10వేల టవర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వీటినే 100 శాతం బీఎస్‌ఎన్‌ఎల్ 4జీ సర్వీసెస్‌కు మార్చే విధంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేస్తామన్నారు. కాగా టెలికం నియంత్రణా సంస్థ కేటాయించిన స్పెక్ట్రమ్ విషయానికి వస్తే ..తాజా నివేదిక ప్రకారం 9.40 శాతం మొబైల్ సర్వీసెస్ మార్కెట్ జనవరి 31 నాటికి ఉందన్నారు. కాగా జనవరిలోనే 3.96 లక్షల మంది కస్టమర్లు తమ నెట్‌వర్క్‌కు వచ్చిచేరారన్నారు.

స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడుల జోరు

● ఈ నెలలో రూ.8,400 కోట్లు

న్యూఢిల్లీ : ఈ నెలలో ఇప్పటి వరకు విదేశీ ఇన్వెస్టర్లు స్టాక్ మార్కెట్లో రూ.8,400 కోట్ల వరకు పెట్టుబడులు పెట్టాయి. అదే సమయంలో డెట్ మార్కెట్ల నుంచి రూ.10వేల కోట్ల వరకు పెట్టుబడులు ఉపసంహరించుకున్నాయని డిపాజిటరీ గణాంకాలు తెలియజేస్తున్నాయి. ఈ నెలలో 1-23 వరకు విదేశీ పోర్టుపోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐ)లు ఈక్విటి మార్కెట్లో రూ.8,440 కోట్లు పెట్టుబడులు పెట్టాయి. కార్పొరేట్ లాభాలు మెరుగ్గా ఉంటాయన్న అంచనాతో పాటు గ్లోబల్ మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గముఖం పట్టడం దీనికి ప్రధాన కారణంగా చెబుతున్నారు.

కాగా గత నెల ఫిబ్రవరిలో విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటి మార్కెట్ల నుంచి రూ.11వేల కోట్లపైనే, డెట్ మార్కెట్ల నుంచి రూ.250 కోట్ల వరకు తమ పెట్టుబడులను తరలించుకుపో యారు. వచ్చేరెండు త్రైమాసికాల పాటు కార్పొరేట్ ఫలితా లు అనుకూలంగా ఉంటాయని, గ్లోబల్ మార్కెట్లో ముడిచము రు ధరలు తగ్గడం కాస్తా ఊరట కలిగించే అంశాల న్నీ, ఈ నేపథ్యంలో విదేశీ ఇన్వెస్టర్లు తిరిగి భారతీయస్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపుతా రని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఫిబ్రవరి నెలలో పెట్టుబడులు తరలిపోవడానికి ప్రధాన కారణం భారతీయ స్టాక్ మార్కెట్లో షేర్ల విలువ వాస్తవం కంటే ఎక్కువ పెంచేశా రని, అదే విధంగా గ్లోబల్ మార్కెట్లలో అస్థిరత్వం కూడా పెట్టుబడులు తరలిపోవడానికి ప్రధాన కారణంగా చెబుతు న్నారు. దీంతో పాటు గృహ రుణాలపై వడ్డీ రేట్లు పెంచడంతో పాటు డాలర్ మారకంతో రూపాయి బలహీనపడ్డం, ముడి చమురు ధరలు పెరగడంతో ద్రవ్యలోటు మరింత పెరగడం తదితర అంశాల వల్ల విదేశీ పెట్టుబడులు భారతీయ మార్కెట్ల నుంచి తరలించుకుపోయారని వివరిస్తున్నారు.

కాగా ఈ ఏడాది మొత్తానికి చూస్తే విదేశీ ఇన్వెస్టర్లు ఈక్విటీ మార్కెట్లో నికరంగా రూ.11,845 కోట్లు పెట్టుబడులు పెడితే.. డెట్ మార్కెట్ల నుంచి రూ.1,700 కోట్ల వరకు తమ పెట్టుబడులు ఉపసంహరించుకున్నాయి.



బజాజ్ స్థానానికి హోండా ఎసరు



న్యూఢిల్లీ: హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్స్ ఇండియా (హెచ్‌ఎంఎస్‌ఐ) త్వరలోనే బజాజ్ ఆటో నెంబర్ 2 స్థానానికి గండికొట్టబోతోందా అంటే అవుననే సమాధానం వస్తోంది.

దేశీయ మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో ఈ ఆర్థిక సంవత్సరంలోనే రెండు కంపెనీల మధ్య వ్యత్యాసం కేవలం 14,200 యూనిట్లుగా తేలింది. కాగా గత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి వరకు రెండు కంపెనీల మధ్య వ్యత్యాసం 3,98,525 యూనిట్లుగా తేలింది. సొసైటీ ఆఫ్ ఇండియన్ ఆటోమొబైల్ మాన్యూఫ్యార్చరర్స్ (సియామ్) విడుదల చేసిన తాజా గణాంకాలను బట్టి చూస్తే ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి వరకు బజాజ్‌ఆటో 18,15,590 యూనిట్లు విక్రయిస్తే.. అదే హెచ్‌ఎంఎస్‌ఐ 18,01,390 యూ నిట్లు విక్రయించింది. బైక్ సెగ్మెంట్‌లో నెంబర్ వన్ స్థానంలో ఉన్న హీరో మోటో కార్ప్ మాత్రం 58, 72,966 యూనిట్లు విక్రయించి.. దేశంలో నెం బర్ వన్ స్థానంలో దూసుకుపోతోం ది.

స్కూటర్‌విభాగంలో హెచ్‌ఎం ఎస్‌ఐ ఇప్పటికే మార్కెట్ లీడర్ నెంబర్ వన్ స్థానంలో దూసుకుపో తోంది. గత ఆర్థిక సంవత్సరం 14,51,417 యూని ట్లు విక్రయిస్తే... బజాజ్‌ఆటో 18,49,942 యూనిట్లు విక్రయించింది. హెచ్‌ఎంఎస్‌ఐ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సేల్స్ మార్కెటింగ్ యాదవేంద్రసింగ్ గులేరియా మాట్లాడుతూ.. ఈ సంవత్సరం కంపె నీకి చారిత్రాత్మకమైంద న్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మొట్టమొదటిసారి హోండా సరికొత్త రికార్డును సృష్టించి పదిలక్షల కంటే ఎక్కువ కస్టమర్లను తన ఖాతాలో వేసుకుందని, మూడు లక్షల యూనిట్లను ఎగుమతి చేసి రికార్డు బద్దలు కొట్టిందన్నారు. మోటార్‌సైకిల్ సెగ్మెంట్ విషయానికి వస్తే సీబీషైన్, సీబీ యూనికార్న్‌లు ఈ ఆర్థిక సంవత్సరం కంపెనీని ముందుకు నడుపుతున్నాయని, రోజు రోజుకు ఈ బైక్‌లకు డిమాండ్ పెరుగుతోందన్నారు. కాగా దేశంలో మొత్తం మోటార్‌సైకిల్ సెగ్మెంట్‌లో డిమాండ్ ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి వరకు 12.66 శాతం పెరిగి 1,14,68,,020 యూనిట్లకు చేరిందని, గత ఆర్థిక సంవత్సరం 1,01,79,288 యూనిట్లని, గ్రామీణ మార్కెట్లో ద్విచక్రవాహనాలను డిమాండ్ బాగా పెరిగింది. కాగా హెచ్‌ఎంఎస్‌ఐకి మనేసర్ (హర్యానా), టాపుకారా (రాజస్తాన్), నర్సాపూర్ (కర్నాటక), విఠలాపూర్ (గుజరాత్)లో తయారీప్లాంట్‌లున్నాయి. ఏడాదికి 64 లక్షల యూనిట్లు ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంది.





వైభవంగా నవమి వేడుకలు

న్యూఢిల్లీ, ఆంధ్రప్రభ: లోకాభిరాముడి కమనీయ కళ్యాణం దేశ రాజధానిలో కన్నులపండువగా జరిగింది. ఢిల్లీలోని వివిధ తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పలు ప్రాంతాల్లో ఉదయం మరియు సాయంత్రం సమయాల్లో సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. మందిర్ మార్గ్ ప్రాంతంలో ఢిల్లీ హిందూ పూజా సమితి, గోల్ మార్కెట్, లోధీ రోడ్‌లో ఆంధ్రా అసోసియేషన్, నోయిడాలో తెలుగు సేవా సమితి, ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలోనూ ఘనంగా రాములోరి వివాహ వేడుకలు జరిగాయి. వరుడు దశరథ తనయుడి తరపున కొన్ని జంటలు, వధువు సీతమ్మ తరపున మరికొన్ని జంటలు కూర్చుని వివాహ తంతును శాస్త్రోక్తంగా జరిపించారు. హస్తినలోని పలు ప్రాంతాల్లో నివాసముండే తెలుగు వారు కళ్యాణ మహోత్సవం జరిగే ప్రాంతాలకు చేరుకుని ఆ కమనీయ దృశ్యాన్ని తిలకించారు. అనంతరం ముత్తైదువులకు తాంబూలాలు, భక్తులకు తీర్థ ప్రసాదాలు, వడపప్పు, పానకాన్ని పంచారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ భవన్‌లో శ్రీరామ నవమి వేడుకలు సోమవారం జరగనున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో సోమవారం పండుగ కావడంతో ఆంధ్రప్రదేశ్ భవన్‌ఆంధ్రా అసోసియేషన్ సంయుక్తంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించనున్నాయి. ఇందుకు అన్ని ఏర్పాట్లూ పూర్తయ్యాయని భవన్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్ తెలిపారు.

రుణాలు ఇవ్వడం లేదు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: బీసీ కార్పొరేషన్, 12 ఫెడరేషన్‌ల ద్వారా ఏ ఒక్కరికీ రుణాలు ఇవ్వడం లేదని తెదేపా ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య ఆరోపించారు. మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 1,31,000 మందికి రుణాలు మంజూరు చేయగా 14 వేల మందికే ఇచ్చారని విమర్శించారు. అదే విధంగా ఫెడరేషన్ ద్వారా 1,66,000 మందికి రుణాలు మంజూరు చేసినా ఇప్పటివరకూ ఏ ఒక్కరికీ రుణాలు ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. అందరికీ రుణాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మరోవైపు ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యపర్చే విధంగా చర్యలుంటున్నాయని ఆరోపించారు. రెసిడెన్షియల్ పాఠశాలల మాదిరిగానే ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాల్సిన ఆవశ్యకత ఉందని ఆయన డిమాండ్ చేశారు.

సీపీఎస్ రద్దు చేయాల్సిందే!



- సమస్యల పరిష్కారానికి జేఏసీని చర్చలకు ఆహ్వానించాలి
- సమస్యలపై మహాసభలో పలు తీర్మానాలు
- ప్రభుత్వ నిర్లక్ష్యంపై గళమెత్తిన ఉద్యోగులు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: తెలంగాణ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగు సంఘాల జేఏసీ నాయకులను వెంటనే చర్చలకు ఆహ్వానించాలని ఉద్యోగుల మహాసభ ప్రభుత్వాన్ని కోరింది. సమస్యల తీవ్రత ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లకుండా కొంత మంది అడ్డుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. నిర్దిష్ట వ్యవధిలో సమస్యలు పరిష్కరించబడని పక్షంలో భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుంటామని ప్రకటించింది. ఉద్యోగ, ఉపాధ్యా, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పింఛనర్ల ఐక్య కార్యాచరణ సమితి అధ్వర్యాన సరూర్‌నగర్ స్టేడియంలో ఉద్యోగుల మహాసభ జరిగింది. తెలంగాణ ఉద్యోగుల జేఏసీలోని 256 సంఘాలకు చెందిన 41 మంది నాయకులు మహాసభలో మాట్లాడారు. కార్యక్రమానికి ఐకాస ఛైర్మన్ కారెం రవీందర్‌రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ రోజు ఆత్మగౌరవ దినం, ఇది హక్కుల పరిరక్షణ ఉద్యమం, అని కారం రవీందర్ రెడ్డి అన్నారు. శాసనసభ్యులు వి. శ్రీనివాస్‌గౌడ్ ముఖ్యఅతిధిగా హజరయ్యారు. ఐకాసలోని కొన్ని సంఘాల నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని శ్రీనివాస్‌గౌడ్ ధ్వజమెత్తారు. సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అన్ని సమస్యలు పరిష్కారం అయ్యేందుకు చర్యలు తీసుకుంటామని హమీ ఇచ్చారు. ప్రభుత్వంపై ఉద్యమించాల్సిన అవసరం ఉండబోదని పేర్కొన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని గెజిటెడ్ అధికారుల సంఘం అధ్యక్షులు మమత ఆందోళన వ్యక్తం చేశారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని మహాసభ ప్రభుత్వాన్ని కోరింది. ఈ పథకం రద్దు బాధ్యత ప్రభుత్వానిదేనని తీర్మానం చేసింది. ఉద్యోగులకు ఏడేళ్లుగా బదిలీలు లేవని వెంటనే బదిలీల ప్రక్రియను ప్రారంభించాలని మరో తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఆర్డర్ టూ సర్వ్ ఉత్తర్వులను రద్దు చేయాలని, ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 60 ఏళ్లకు పెంచాలని, తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన 1.10 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని, ఒప్పంద ఉద్యోగుల కనీస వేతనం రూ. 20 వేలకు పెంచాలని, కొత్త పీఆర్సీని వెంటనే ప్రకటించాలని, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 1200 మంది ఉద్యోగులను తెలంగాణకు రప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ తీర్మానాలు చేసింది.

సమమస్యలు సత్వరం పరిష్కరించని పక్షంలో ఉద్యోగుల నుండి అసంతృప్తి ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. మహాసభకు 31 జిల్లాల నుండి సుమారు 50 వేల మంది ఉద్యోగులు హజరయ్యారని కారం రవీందర్‌రెడ్డి ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని పలువురు నాయకులు ధ్వజమెత్తారు. సమస్యలపై సమరం తప్పదని అన్నారు. ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరి మారవలసి ఉందన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికుల సమస్యలు మూడున్నరేళ్లుగా పరిష్కారం కావడం లేదన్నారు. ఆందోళనకు ఇది ఆరంభం మాత్రమేనని, ఉద్యోగుల శక్తి ముఖ్యమంత్రికి తెలియంది కాదని అన్నారు. ఐకాస ఛైర్మన్ కారెం రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మమత, నాయకులు సత్యనారాయణ, పద్మాచారి, శివశంకర్, శివశంకర్, గోల్కొండ సతీష్, చంద్రశేఖర్‌గౌడ్, మామిళ్ల రాజేందర్, తదితరులు మాట్లాడారు. కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలవాలని ప్రభుత్వాన్ని కోరారు. పింఛనుదారుల సమస్యలను, ఆంధ్రప్రదేశ్‌లో పని చేస్తున్న తెలంగాణ ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించవలసి ఉందన్నారు. సీపీఎస్‌ను రద్దు చేయించే పూర్తి బాధ్యతను స్వీకరిస్తున్నానని శ్రీనివాస్‌గౌడ్ ఉద్యోగులకు హామీ ఇచ్చారు. ఈ విషయాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఆంధ్రలో పని చేస్తున్న వారిని తెలంగాణకు రప్పించే బాధ్యతను కూడా స్వీకరించడం జరుగుతుందన్నారు. సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నందున బురదజల్లే ప్రయత్నం మానుకోవాలని కొన్ని ఉద్యోగ సంఘాల నాయకులకు హితవు పరికారు.



యువ మంత్రం ఫలిస్తుందా?

- కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు 'వీఆర్ఎస్'?
- రాహుల్ సందేశంతో నేతల్లో గుబులు
- సీనియర్లు తప్పుకుంటే నష్టమేనంటున్న నేతలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలోని కొంత మంది సీనియర్లకు 'వీఆర్ఎస్ ' కలవరం మొదలైంది. పార్టీలో యువనాయకత్వాన్ని పెంచెందుకు గాను 70 ఏళ్లకు పైబడిన వారు పదవులను వదులుకుని .. పార్టీ బలోపేతానికి తమ అనుభవాన్ని అందించాలని ఏఐసీసీ ప్లీనరీలో ఆ పార్టీ చీఫ్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ సందేశమిచ్చిన విషయం తెలిసిందే. దీంతో రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీకి చెందిన యువతలో మాత్రం మరింత జోష్ పెరిగిందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. రాహుల్‌గాంధీ పిలుపునకు స్పందించిన వివిధ రాష్ట్రాలకకు చెందిన పలువురు నేతలు స్వచ్ఛందంగానే పార్టీ పదవులను వదులుకున్నారు. మరి కొంత మంది కూడా అదే బాటలో ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇటీవల విడుదల చేసిన ఏఐసీసీ పదవుల జాబితాలో సీనియర్లతో పాటు కొంత మంది యువతకు కూడా రాహుల్‌గాంధీ ప్రాధాన్యత కల్పించారు. ఇప్పటి వరకు పదవులు వదులుకున్న వారిలో ఉత్తరప్రదేశ్ పీసీసీ చీఫ్ రాజ్ బబ్బర్, గోవా పీసీసీ అధ్యక్షుడు శాంతారామ్ నాయక్, గుజరాత్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భరత్‌సింహ సోలంకిలు ఉన్నారు.



ఏఐసీసీ చీఫ్ రాహుల్ సందేశం మేరకే పార్టీలో యువతకు అవకాశం ఇవ్వాలని తాము పదవులు వదులుకున్నట్లు వారు ప్రకటించారు. కాగా ఇదే అంశంపై తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కూడా హాట్ టాఫిక్‌గా మారింది. 70 ఏళ్లకు పైబడిన వారిలో చాల మంది ముఖ్యనేతలే ఉన్నారు. ప్రస్తుతం రాజకీయాల్లో కూడా క్రియాశీలకంగా వ్యవహారిస్తున్నారు. అయితే వారు పార్టీ చీఫ్ రాహుల్‌గాంధీ సందేశాన్ని పాటిస్తారా..? లేక పదవుల్లో కొనసాగడానికి ఇష్టపడుతారా..? అనే అంశంపై గాంధీభవన్ వర్గాల్లో చర్చగా మారింది. ప్రస్తుతం జాతీయ రాజకీయాల్లో కీలకంగా ఉన్న కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్‌రెడ్డి వయసురిత్యా అందరికంటే సీనియర్‌గా ఉన్నట్లు చెబుతున్నారు. జైపాల్‌రెడ్డి మాత్రం మహబూబ్‌నగర్ లోక్‌సభ నియోజక వర్గం నుంచి వచ్చే ఎన్నికల్లో బరలో ఉండేందుకు సిద్ధం అవుతున్నారు. అదే కోవలలో టీ పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య, ఏఐసీసీ కార్యదర్శి వి. హనుమంతరావు, సీఎల్పీ నేత జానారెడ్డి, మాజీ మంత్రి గీతారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ నంది ఎల్లయ్యతో పాటు మరి కొంత మంది నేతలు డెబ్బై ఏళ్లకు పై బడే ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. వీరందరూ సీఎం పదవి రేసులో ఉండటం గమనార్హం. ఒక వీహెచ్ మినహా మిగతా నేతలందరూ వచ్చే ఎన్నికల్లో బరిలో ఉండేందుకే సిద్ధమవుతున్నారు. పార్టీలో మాత్రం కీలక పదవి కోసం తన వంతు ప్రయత్నాలు మొదలు పెట్టారని వీహెచ్ సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. సీఎల్పీ నేత జానారెడ్డి నల్లగొండ జిల్లాలోని నాగార్జున సాగర్ అసెంబ్లీ నియోజక వర్గం నుంచి, అసెంబ్లీలో పీఏసీ చైర్మన్‌గా ఉన్న గీతారెడ్డి జహీరాబాద్ నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వచ్చే ఎన్నికల్లోనూ తిరిగి బరిలో ఉండేందుకు కూడా సమాయత్తం అవుతున్నారు.

ఇక టీ పీసీసీ మాజీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కూడా జనగామ నుంచి పోటి చేసేందుకు ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టారు. ఇదిలా ఉండగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో మరో వాదన కూడా వినిపిస్తోంది. చాల మంది నేతలు డెబ్బై ఏళ్లకు పైబడి ఉన్నప్పటికి రాజకీయాల్లో మాత్రం క్రియాశీలకంగానే వ్యవహారిస్తున్నారని ఆయా నేతల సన్నిహితులు చెబుతున్నారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రతిపక్షంలోకి మారిన కాంగ్రెస్ పార్టీ.. 2019లో అధికారంలోకి రావాలంటే సీనియర్ల సేవలు అవసరమే అభిప్రాయం వినిపిస్తోంది. ఎందుకంటే సీనియర్ల స్థానంలో జూనియర్లకు అవకాశమిస్తే పార్టీకి తీరని నష్టం జరుగుతుందని అంటున్నారు. అయితే రాహుల్‌గాంధీ సందేశం తెలంగాణలో పని చేస్తుందా..? ఈ ఎన్నికలకు మినహాయింపు ఉంటుందా..? అనే అంశంపైన వేచి చూడాల్సి ఉంటుందని పార్టీకి చెందిన ఒక సీనియర్ నాయకుడు అభిప్రాయపడ్డారు.

'టౌన్ ప్లానింగ్' తీరు మారింది

- ఆన్‌లైన్‌లో భవన నిర్మాణ అనుమతులు
- చకచకా కదులుతున్న దరఖాస్తులు
- ప్రజల్లో వ్యక్తమవుతున్న హర్షాతిరేకాలు

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆన్‌లైన్‌లో భవన నిర్మాణా అనుమతులు జారీ చేస్తుండడంతో దరఖాస్తులు చకచకా ముందుకు కదులుతున్నాయి. శరవేగంగా పరిష్కారానికి నోచుకుంటున్నాయి. పైగా నిర్ణిత గడువులోగా దరఖాస్తులను పరిష్కరించలేని సదురు అధికారులపై రోజుకు వెయ్యి రూపాయల చొప్పున పెనాల్టీలను కూడా విధిస్తున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో భవన నిర్మాణ కోసం వచ్చే దరఖాస్తులను 21 రోజుల్లోనే అనుమతులను జారీ చేస్తున్నారు. ఒకవేళ సరైన పత్రాలను సమర్పించని దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. ఈ విషయాన్ని కూడా దరఖాస్తుదారులకు ఎస్ఎంఎస్ ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు.

భవన నిర్మాణ అనుమతుల్లో జరుగుతున్న జాప్యం.....అంతులేని అవినీతి తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని తెరాస ప్రభుత్వం ఆన్‌లైన్ విధానాన్ని తీసుకువచ్చింది. దీని కోసం రాష్ట్రమంతటా అభివృద్ధి అనుమతి నిర్వహణ వ్యవస్థ (డీపీఎంఎస్)ను ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ వ్యవస్థను ప్రవేశ పెట్టడానికి ముందు లైసెన్స్ టెక్నికల్ సిబ్బందికి పునశ్చరణ కార్యక్రమాన్ని పట్టణ ప్రణాళిక (టౌన్ ప్లానింగ్)సిబ్బందికి తగు శిక్షణ కూడా ఇచ్చారు. దీని కారణంగానే డీపీఎంఎస్ వ్యవస్థ కింద సువమారు 50వేల దరఖాస్తులు అనువమతులను జారీ చేశారు. ఇందులో జీహెచ్ఎంసీ నుంచి 20వేలకు పైగా ఉండగా, హెచ్ఎండిఏ వెయ్యి అనుమతులను జారీ చేసింది. కాగా ఇతర యుఎల్‌బీలు (స్థానిక పట్టణ సంస్థలు) మరో 28,770 దరఖాస్తుల అనువమతులను జారీ చేశాయి. వాస్తవానికి డీపీఎంఎస్ వ్యవస్థ అందుబాటులోకి రాకముందు దరఖాసుల్తకు మోక్షం కొన్ని నెలల పాటు పట్టేది. వచ్చిన దరఖాస్తులను నిర్ణిత వ్యవధిలోపు పరిష్కరించాలన్న నిబంధనలు లేకపోవడంతో టౌన్‌ప్లానింగ్ అధికారులు, సిబ్బంది ఆడింది ఆట....పాడింది పాట అన్న చందంగా కొనసాగింది. పైగా టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అడిగినంత మేర డబ్బులు ముట్టచెబితే తప్ప సదరు దరఖాస్తు ముందుకు కదిలేది కాదు. ఫలితంగా భవన నిర్మాణ అనుమతులు పొందాలంటే....మున్సిపల్ కార్యాలయాలు, సదరు అధికారుల చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వచ్చేది. ఈ ఇబ్బందులు పడలేక కొందరు ఎలాంటి అనుమతులు లేకుండానే గతంలో భవన నిర్మాణాలను చేపట్టిన సందర్భాలు ఉన్నాయి. దీంతో టౌన్ ప్లానింగ్ పనితీరుపై ప్రజల్లో పెద్దఎత్తున విమర్శలు...అవినీతి ఆరోపణలు వెల్లువెత్తాయి.

ఇవి మున్సిపల్ శాఖకు తీవ్రస్థాయిలో అప్రదిష్టను తీసుకువచ్చాయి. ఈ విషయాన్ని గ్రహించిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ టౌన్ ప్లానింగ్ విభాగంపై ప్రత్యేక దృష్టిసారించారు. ఇందులో భాగంగా భవన నిర్మాణాల కోసం వచ్చే దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించేందుకు డీపీఎంఎస్ వ్యవస్థను తీసుకువచ్చారు.

దీనివల్ల దరఖాస్తుల స్టేటస్‌ను ఎప్పటికప్పుడు సంబంధిత ఉన్నతాధికారులు స్వయంగా తెలుసుకునే అవకాశం ఉంటుంది. తద్వారా కింది స్థాయి సిబ్బందిలో మరింత జవాబుదారి తనం పెరగడంతో పాటు దరఖాస్తుదారులకు కూడా ఊరట లభిస్తున్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం పక్కాగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. అలాగే ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా నిర్ణిత గడువును కూడా విధించింది. దీంతో 30 రోజుల్లో ఇవ్వాల్సిన నిర్మాణా అనువమతులను 21 రోజులకే కుదించింది. పైగా గడువులోగా అనువమతులు ఇవ్వని అధికారులపై రోజుకు వెయ్యి రూపాయల చొప్పున పెనాల్టీ విధించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ సంవత్సరం జనవరి 19వ తేదీన ప్రత్యేకంగా ఒక జీవోను కూడా జారీ చేసింది. దీంతో దరఖాస్తులన్నీ నిర్ణిత వ్యవధిలోగా పరిష్కారానికి నోచుకుంటున్నాయి.





'ఆమె'కు తీరని వ్యథ

- తెలుగు రాష్ట్రాల్లో పెరుగుతున్న భర్తల ఆగడాలు
- 2016లో దేశవ్యాప్తంగా 12 శాతం పెరిగిన అత్యాచారాలు
- కేంద్ర నివేదిక వెల్లడి

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ఆకాశంలో సగం, అధి కారం లో సగం అంటూ మహిళల అభ్యున్నతి, ఉన్నతి కోసం పోరాటం చేయాలని నిత్యం వినిపిస్తున్న మాట. కానీ వాస్తవంగా మహిళలను చిన్నచూపు చూడటం, కించపరిచే విధంగా వ్యవహరించడం, వారిపై అఘాయిత్యాలకు పాల్పడటం లాంటివి నిత్యం పెరుగుతున్నాయని నివేదికలు వెల్లడిస్తున్నాయి. తాజాగా కేంద్రం వెల్లడించిన నివేదికలో మహిళల పట్ల వివక్ష పెరుగుతోందన్న విషయం తేట తెల్లమైంది. మహిళలను చాలా మంది ఆట వస్తువుగా, విలాసాన్నిచ్చే పరికరంగా భావిస్తున్నారన్న విషయం స్పష్టమైంది. చాలా అంశాలలో మహిళలకు పురుషులతో సమానంగా గౌరవం, మర్యాద దక్కడం లేదన్న విషయం తేటతెల్లమవుతోంది. మహిళలపై దాడులు,అత్యాచారాలు వంటివి పెరుగుతూనే ఉన్నాయని కేంద్రం వెల్లడించిన నివేదిక పేర్కొంది. ఇల్లాలికి ఇంట్లోనూ రక్షణ లేదని, అక్కడి నుంచే ముప్పు పొంచి ఉందని, అత్యధికంగా భర్త, బంధువుల నుంచి దాడులు ఎదుర్కుంటున్నట్లు నివేదిక తెలిపింది. మొత్తం మహిళల ఆత్మహత్యల్లో గృహిణులవే అత్యధికంగా ఉండటం మరో విషాధం. దేశ వ్యాప్తంగా మహిళలు, పురుషుల స్థితిగతులపై కేంద్ర ప్రభుత్వం వివిధ సంస్థలు, మార్గాల్లో జరిపే అధ్యయనాలను క్రోడీకరించి 2016కు సంబంధించి కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ నివేదిక 2017ను ఇటీవల విడుదల చేసింది. అనేక అంశాలలో రెండు వర్గాలను పోలుస్తూ నివేదికను రూపొందించింది. పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కల్పించేందుకు విధాన నిర్ణయాలు తీసుకోవడానికి పథకాలు, ప్రణాళికల రూపకల్పనకు ఉపయోగపడుతాయని భావిస్తున్నారు. 2015 సంవత్సరంతో పోలిస్తే దేశంలో 2016 సంవత్సరంలో అత్యాచారాలు 12 శాతం పెరిగాయి.

అన్ని నేరాల కంటే అత్యాచారాల నేరాలే ఎక్కువ

దేశంలో జరిగిన అన్ని నేరాలలో కంటే అత్యా చారాల సంఖ్య అధికంగా నమో ద య్యాయి. మహిళలపై జరిగిన నేరాలలో భార్యపై భర్త దాడి చేసినట్లు నమోదైన వాటిని శాతాల ఆధారంగా చూస్తే తెలంగాణ 5 వ స్థానంలో, ఆంధ్రప్రదేశ్ 7వ స్థానం లో ఉన్నాయి. ఈ తరహా నేరాలు అస్సోంలో 58.7 శాతం, పశ్చి మ బెంగాల్‌లో 42.3 శాతం, తెలంగాణలో 39.2 శాతం, ఆంధ్రప్రదేశ్‌లో 25.1 శాతం జరిగాయి. మొత్తం మీద 3.38 లక్షల నేరాలు నమోదవగా అందులో 3 శాతం వరకట్న నిరోధక చట్టం కింద జరిగినవని గణాంకాలు పేర్కొంటున్నాయి. నమోదైన మొత్తం కేసులలో 67 శాతమే విచారించి పరిష్కరించారు. కోర్టులలో విచారణ ప్రారంభమైనవి 2.60 లక్షలుంటే వీటిల్లో 1.7 శాతానికే శిక్షలు పడ్డాయి. అత్యాచారం కేసులలో 3.1 శాతం నిందితులకు మాత్రమే శిక్షలు పడ్డాయి. వరకట్న హత్యల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. దేశవ్యాప్తంగా 2016లో జరిగిన అత్యాచార ఘటనల్లో బాధితుల వయసును పరి శీలిస్తే 18 నుంచి 30 ఏళ్ళ మధ్య ఉన్న వారు 42 శాతం ఉన్నా రు. తెలుగు రాష్ట్రా ల్లోనూ ఈ వయసు వారిపైనే అధికంగా లైంగిక దాడులు జరిగాయని నివేదిక పేర్కొంది. తెలంగాణలో ఈ వయసు తర్వాత 12 నుంచి 16 సంవత్సరాల మధ్య బాలికలపై ఎక్కువగా అత్యాచారాలు జరిగాయి.

గ్రామీణ మహిళలే వ్యాపారంలో ముందు

దేశ వ్యాప్తంగా అన్ని రకాల వ్యాపార సంస్థల్లో గ్రామీణ ప్రాంతంలో 24 శాతం, పట్టణాలలో 19 శాతం మహిళలున్నారు. అత్యధికంగా మణిపూర్ గ్రామాల్లో 82 శాతం, పట్టణాల్లో 77 శాతం, వ్యాపార సంస్థలను మహిళలే నడుపుతున్నారని నివేదిక పేర్కొంది. తెలంగాణలో 31 శాతం వ్యాపార సంస్థలు మహిళల ఆధీనంలో ఉన్నాయని, (పట్టణ ప్రాంతాల్లో 49 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 20 శాతం), ఆంధ్రప్రదేశ్‌లో 27 శాతం వ్యాపార సంస్థలు మహిళలు (గ్రామాల్లో 30 శాతం, పట్టణాల్లో 21 శాతం) నిర్వహిస్తున్నారని నివేదిక వెల్లడించింది. దేశంలోని చాలా రాష్ట్రా ల కన్నా తెలుగు రాష్ట్రా లలో మహిళల నేతృత్వంలోని సంస్థలు తక్కువగా ఉండటం గమనార్హం. పట్టణ ప్రాంతాల్లోని ఎక్కువ మంది మహిళలకు ఉపాధి లభించడం లేదు. 2015 - 16 చివరికి దేశవ్యాప్తంగా 15 ఏళ్ళు దాటిన వారిలో మహిళల్లో 5.8 శాతం, పురుషుల్లో 3 శాతం నిరుద్యోగులు ఉన్నారని నివేదిక వెల్లడించింది. నిరుద్యోగిత శాతం లో జాతీయ స్థాయి పట్టణ ప్రాంతాల సగటు కన్నా తెలం గాణలో అధికంగా ఉంది. తెలంగాణ పట్టణ మహిళల్లో 14.5 శాతం, పురుషుల్లో 3.1 శాతం నిరు ద్యోగులున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో గ్రామీణ పురుషుల్లో (3.5 శాతం) మాత్రమే జాతీయ స్థాయికన్నా ఎక్కువగా నిరుద్యోగులున్నారు. 2015 - 16 లో ప్రాథమిక పాఠశాలల్లో చేరిన పిల్లలు జాతీయ స్థాయిలో 99.2 శాతముంటే అతి తక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో 84.5 శాతమున్నారని నివేదిక పేర్కొంది.

ఆత్మహత్యల్లో గృహిణులే అధికం

దేశంలో ఆత్మహత్య చేసుకుంటున్న మహిళల్లో గృహిణులు అధికంగా 53 శాతం, విద్యార్థినిలు 10 శాతం, రోజువారీ కూలీలు 8 శాతం, స్వయం ఉపాధి పొందుతున్న వారు 5 శాతం ఉన్నారు. ఆత్మహత్య చేసుకుంటున్న పురుషుల్లో స్వయం ఉపాధి పొందేవారు 25 శాతం, రోజువారీ కూలీలు 22 శాతం, రైతులు 13 శాతం, ఉద్యోగులు 10 శాతం, నిరుద్యోగులు 10 శాతం, వ్యాపారులు 9 శాతం, విద్యార్థులు 5 శాతం, ఇతరులు 26 శాతం ఉన్నారు.

జైళ్లు మారినా బుద్ధి మారలేదు

- హోటల్‌లో కుటుంబసభ్యులను కలిసిన మోహన్‌రెడ్డి
- ఎస్కార్ట్ పోలీసుల మెడకు చుట్టుకున్న ఉచ్చు

హైదరాబాద్, ఆంధ్రప్రభ : పోలీసు శాఖలో పని చేసినంతకాలం ఖాకీ దుస్తులను అడ్డం పెట్టుకుని అమాయకుల నుంచి అడ్డంగా దోచుకున్న ఏఎస్ఐ మోహన్‌రెడ్డి పాపం పండి జైలుకు వెళ్ళినా బుద్ధి మారలేదు. జైలులో ఉంటూనే తన కార్యకలాపాలను ఎంచక్క చక్క బెట్టుకుంటున్నాడు. మోహన్‌రెడ్డి తాజాగా వరంగల్ జైలు నుంచి కరీంనగర్ కోర్టుకు హాజరయ్యేందుకు వచ్చి కుటుం బ సభ్యు లతో కలిశారు. దాదాపు గంట పాటు కోర్టు ముందున్న హోటల్‌లో భార్య, సోదరుడితో భేటీ అయి చర్చించారు. వాస్తవానికి ముద్దాయిని కోర్టుకు తీసుకు వచ్చినపుడు ఎస్కార్ట్ పోలీసులు ఎలాంటి ములాఖత్‌లకు అనుమతించొద్దు. కానీ మామూళ్ళ పేరుతో ఎస్కార్ట్ పోలీసులను మభ్యపెట్టిన మోహన్‌రెడ్డి వ్యవహరించిన తీరును అధికారులు తీవ్రంగా పరిగణిస్తున్నారు. అక్కడి నుంచి కరీంనగర్ జైలుకు విచారణ నిమిత్తం వచ్చినపుడు కుటుంబసభ్యులను కలుసుకునేందుకు ఎస్కార్ట్‌సిబ్బందిని మభ్యపెట్టాడని తేలింది.

23 నిమిషాలు మాట్లాడాడు జైళ్ళ శాఖ డిజి వికె సింగ్

కరీంనగర్ కోర్టుకు హాజరైన సందర్భంగా మోహన్‌రెడ్డి కోర్టు ఎదురుగా ఉన్న హోటల్‌లో ఎస్కార్ట్‌సిబ్బందిని పక్కకు పెట్టి కుటుంబసభ్యులతో దాదాపు 23 నిమిషాల పాటు మాట్లాడారని జైళ్ళ శాఖ డిజి వికె సింగ్ చెప్పారు. నిబంధనలను ఉల్లంఘించారన్న అభియోగంపై మోహన్‌రెడ్డిపై మరో కేసును నమోదు చేయనున్నామన్నారు. అదే విధంగా విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఎస్కార్ట్ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

జనాభా ముప్పునకు వృద్ధితోనే చెక్!



(మొదటిపేజీ తరువాయి)

పతనం, నిరుద్యోగం, పేదరికం, వ్యాధులు లాంటి సమస్యలకు అధిక జనాభా కారణమనే ప్రాథమిక భావన నుంచి ఈ వ్యాజ్యాలు పుట్టుకొచ్చాయి. వ్యాజ్యాలు చెబుతున్న ఈ పడికట్టు మాటలు సామాజిక పరిణామ క్రమంలో ఆకస్మిక మార్పులకు దారి తీస్తాయి. వాటి కీలకమైన వాదనలను మొగ్గలోనే తుంచేయాల్సిన అవసరం ఉంది.

● అధిక జనాభా వనరుల కొరతకు దారి తీస్తుందా?

అది చూడ్డానికి చిన్న లెక్కలా ఉంది. అదెలాగంటే ఒక్క రొట్టెను ఇద్దరు పంచుకుంటే వారికి ఎక్కువ భాగం వస్తుంది. అదే రొట్టెను నలుగురు పంచుకుంటే తలా వచ్చేది తగ్గిపోతుంది. మందిని తగ్గిస్తే తలసరి వనరుల లభ్యత పెరిగిపోతుంది. కానీ ఇది రొట్టె సైజును స్థిరంగా ఉంచాల్సిన ఆవశ్యకతను ఇది నొక్కి చెబుతున్నది. మంది ఎంతమంది అయినప్పటికీ రొట్టెను సమానంగా పంచుకోవాలి. 200 సంవత్సరాల క్రితం థామస్ మాల్తుస్ ప్రవచించిన మహా ప్రళయ దినం సిద్ధాంతం నుంచి ప్రపంచం బతికిపోయింది కాబట్టి మొదటి ప్రతిపాదనను చరిత్ర నిరాకరించింది. అవసరాలు పెరిగినప్పుడు వనరులు విస్తరించుకునే మార్గాలను వెదుక్కోవాలి. కొన్నిసార్లు ప్రకృతిని పణంగా పెట్టాలి. జనాభా తన మానాన అదే పనిగా అడ్డూ అదుపూ లేకుండా పెరిగిపోదు. అది సామాజిక అంశాలపై పూర్తిగా ఆధారపడి ఉంటుంది. మనం ఉంటున్న ప్రపంచంలో సామాజిక వాస్తవికతలను అలా తట్టిలేపితే చాలు రెండవ ప్రతిపాదనలోని డొల్లతనం బైటపడిపోతుంది. వనరుల్లో సింహ భాగాన్ని అభివృద్ధి చెందిన దేశాల్లోని జనాభాలోని అత్యల్ప భాగం, అభివృద్ధి చెందిన దేశాల్లో నివసిస్తున్న బుద్ధి జీవులు వాడుకుంటున్నారు. ప్రపంచ జనాభాలో ఒక్క శాతం కన్నా తక్కువ జనాభా కలిగిన అమెరికా భూమి నుంచి శిలాజ ఇంధన వనరుల్లో 25 శాతాన్ని స్వాహా చేస్తున్నది. ఇక మన విషయానికి వస్తే.. భారత్ జనాభాలో ఒక్క శాతం ఉన్న ధనికులు దేశానికి చెందిన మొత్తం సంపదలో సగానికి పైగా సంపదను అనుభవిస్తున్నారు. పెరుగుతున్న సంఖ్యలను ఒక ముప్పుగా వాడుకోవడా నికి సిద్ధమైనప్పుడు కొద్ది మంది మోతాదుకు మించి జరుపుతున్న వినియోగంతో మనకు అంతగా సమస్యలు కనిపించవులాగుంది.

● భారత్‌లో జనాభా నియంత్రణకు అత్యవసరమైన దూకుడు చర్యలు అవసరమా?

భారత్ జనాభా పెరిగిపోతున్నది. రానున్న కొన్ని దశాబ్దాల వరకు అది కొనసాగుతుందనేది కాదనలేని సత్యం. అదెలాగంటే గతంతో పోల్చినప్పుడు పెళ్ళీడుకొచ్చిన వారి సంఖ్య పెరిగింది. ప్రజల ఆయుష్షు పెరిగింది. అదే సమయంలో కాన్పుల రేటు కూడా తగ్గుముఖం పడుతున్నది. ఒక మహిళ తన జీవిత కాలంలో పొందే సగటు సంతానం సంఖ్యను మొత్తం కాన్పుల రేటు(టిఎఫ్ఆర్)గా పిలుస్తారు. టిఎఫ్ఆర్ దాదాపు 2.1 సాధించిన పక్షంలో దానిని భర్తీకి సిద్ధమైన స్థాయి కాన్పుల రేటుగా పరిగణనలోకి తీసుకోవాలి. అది దీర్ఘ కాలంలో జనాభా స్థిరీకరణకు దారి తీస్తుంది. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే డేటా ప్రకారం భారత్‌లో దేశ స్థాయి టిఎఫ్ఆర్ 2.23 గా ఉంది. అది ఆశించిన 2.1 స్థాయి కంటే ఏమంత ఎక్కువ కాదు. 20 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు భర్తీకి సిద్ధమైన స్థాయి టిఎఫ్ఆర్‌ను సాధించాయి. మరో ఐదు 2.2 కన్నా తక్కువ సాధించాయి. బీహార్, యూపీ, ఎంపీ, రాజస్థాన్, జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ సహా మిగిలిన 11 రాష్ట్రాలు అధిక రేటును కలిగి ఉన్నాయి. దేశ జనాభాలో 42 శాతాన్ని ఈ 11 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కలిగి ఉన్నప్పటికీ అవి వాటి టిఎఫ్ఆర్‌లలో తగ్గుదలను ఇప్పటికే ప్రదర్శిస్తున్నాయి.

ప్రస్తుతానికైతే జనాభా బాంబు చడీ చప్పుడూ లేకుండా ఉంది. మనకు తెలియకుండా పేలడానికి సిద్ధమవుతున్న దాన్ని అత్యవసరం గా నిర్వీర్యం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పైన పేర్కొన్న అత్యధిక టిఎఫ్ఆర్ కలిగిన రాష్ట్రాల జాబితా దేశ ఉత్తర, దక్షిణ ప్రాంతాల మధ్య స్పష్టమైన తేడాను చూపుతున్నది. దక్షిణ భారత

జనాభా బాంబును నిర్వీర్యం చేయాలి

దేశాలు కాన్పుల విషయంలో మాత్రమే కాక ఉత్తమమైన ఆరోగ్య సూచీలను కలిగి ఉన్నాయి. సంఘటానత్మకంగా అక్షరాస్యత రేటు, మరీ ముఖ్యంగా మహిళల్లో అక్షరాస్యత రేటు లాంటి ఇతర సామాజిక సూచీల్లో ఈ రాష్ట్రాలు మిగిలిన దేశం కన్నా మెరుగ్గా ఉన్నాయి.ఆ క్రమంలో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ చర్యలకు బదులుగా పూర్తి స్థాయి సామాజి కాభివృద్ధిపై దృష్టి పెట్టాలి. దంపతులు కుటుంబ పరిణామాన్ని సురక్షితంగా, స్వచ్ఛందంగా పరిమితం చేసుకునే వాతావరణాన్ని సమకూర్చాలి.

అభివృద్ధి ఉత్తమ సంతాన నిరోధక సాధనం

జనాభా వృద్ధిని తగ్గుముఖం పట్టించడంలో చైనా విజయం సాధించి ఉండవచ్చు. కానీ అది సామాజిక మూల్యాలకు దారి తీసింది. ఆర్థిక వ్యవస్థకు ముప్పులు తెచ్చి పెట్టింది. ఫలితంగా చైనా ఒక సంతానం చాలు పాలసీని 2016లో ఉపసంహరించుకుంది.ఇది నలభై ఏళ్ళ నాటి ముచ్చట. ప్రపంచ జనాభా సదస్సులో అప్పటి భారత ఆరోగ్య మంత్రి అభివృద్ధిని ఉత్తమ సంతాన నిరోధక సాధనంగా పేర్కొన్నారు.

● ఇద్దరు పిల్లలు చాలు ఒకపాలసీగా మారితే..?

గ్రామీణ, పట్టణ ప్రాంతాలతో పాటుగా యావత్ భారతదేశం కుమారునికి ప్రాధాన్యత ఇస్తుందనే అంశం ఇప్పటికీ నిరూపితమైంది. ఇద్దరు పిల్లలు చాలు అనే చట్టబద్ధమైన నియంత్రణ దంపతులు లింగ నిర్ధారణ ప్రాతిపదికగా గర్భస్రావాల వైపు మొగ్గు చూపడానికి దారి తీస్తుంది. సామాజికంగా ఆర్థికంగా దిగువ వర్గాలకు చెం దిన మహిళల్లో అత్యధికులు నిర్బంధ, అరక్షిత గర్భస్రావాలు చేయించు కోవాల్సి వస్తుంది. ఇది అమానవీయమే కాక లింగ అసమతూకాలను సృష్టిస్తుంది.

మూడవ సంతానం వల్ల ఏం జరుగుతుంది?

ఒక జంట మూడవ సంతానం కోసం ఆరాటపడిన పక్షంలో ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయలు, రాయితీలు నిలిపివేయాలని సుప్రీం కోర్టులో దాఖలైన వ్యాజ్యాల్లో ఒకానొక వ్యాజ్యం ప్రతిపాదించింది. మూడవ సంతానానికి ఉచిత, నిర్బంధ విద్యను నిలిపి వేయాలి. ప్రభుత్వ నిధులతో నడిచే ఆరోగ్య బీమా పథకం వర్తించకుండా పోతుంది.

బావి మింగేసింది!



(మొదటిపేజీ తరువాయి)

బయటపడ్డారు. ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఆటో బావిలో పడ్డ విషయాన్ని గమనించి రైతులు గ్రామస్తులకు తెలుపగా గ్రామస్తులతో పాటు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆరుగురిని ప్రాణాలతో కాపాడ గలిగారు. క్రేన్ సహాయంతో ఆటోను బావిలో నుంచి బయటకు తీశారు. గజ ఈతగాళ్ల సహాయంతో బావిలో గాలించగా ఆరుగరు చిన్నారుల మృతదేహాలు, ఐదుగురు మహిళల మృతదేహాలు వెలికి తీశారు.

బయటపడ్డ వాళ్లు వీళ్లే...

ఆటో డ్రైవర్ గోపి శ్రీనివాస్, పెద్దొల్ల మల్లవ్వ, బొప్పారం చిన్న రాజు, సంగీత, సాయమ్మలు ప్రాణాలతో బయటపడ్డారు. బావిలో పడ్డ ఆటోలో ఉన్న వీరు పైపును పట్టుకొని కేకలు వేయడంతో రైతులు, గ్రామస్తులు వచ్చి వెలికి తీశారు. ప్రాణాలతో బయపట్టపడ్డ వీరిని వెంటనే 108 అంబులెన్స్‌లో, వాహనాలలో నిర్మల్, బాల్కొండ, ఆర్మూర్‌లోని ఆసుపత్రులకు హుటాహుటిన చికిత్స కోసం తరలించారు.

మృతి చెందిన వారు...

నాగంపేట సాయమ్మ (50) వేంపల్లి, మద్దికుంట లక్ష్మీ (38) మోర్తాడ్ మండలం దర్మోరా, కాసపురం గంగవ్వ (45) డిచ్‌పల్లి మండలం కేశపురం గ్రామం, పెద్దొల్ల సంపత్ (14) వర్ని మండలం మోస్రా, గుండరాం గంగామణి (45) డిచ్‌పల్లి మండలం కేశపురం గ్రామం, మనస్విని (3) ఆలూర్, మెట్టు వినయశ్రీ (6) కొడిచెర్ల, తెడ్డు రోజా (25) చిట్టాపూర్ గ్రామం,. తెడ్డు చిన్ని (2) చిట్టాపురం గ్రామం, మరో ఇద్దరి వివరాలు తెలియరాలేదు.

సంఘటన స్థలాన్ని సందర్శించిన కలెక్టర్,

మెండోర మండల కేంద్రం వద్ద ఆటో బోల్తా పడిన సంఘటన స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆర్ఎం రావు, పోలీస్ కమిషనర్ కార్తికేయ, జాయింట్ కలెక్టర్ రవీందర్‌రెడ్డి, నిజామాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్ సందర్శించారు. మృతదేహాలు వెలికి తీతను వేగవంతం చేయాలని సూచించారు.

బావిలో నుంచి నీటిని తోడేస్తున్న అధికారులు...

వ్యవసాయ బావిలో మరొక మృతదేహం ఉందని తోటి ప్రయాణికులు తెలుపడంతో మృతదేహాలను వెలికి తీసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు. బావిలో నుంచి ఇంజన్‌ల సహాయంతో నీటిని తోడేస్తున్నారు. అధికార యంత్రాంగం వచ్చి బావి వద్ద ఉండి ప్రొక్లెయిన్ ద్వారా బావికి సమాంతరంగా గుంటను తవ్విస్తూ నీటిని తోడేపిస్తున్నారు.

ఎక్కువ మందితో ప్రయాణించడమే ప్రమాదానికి కారణమా..?



ముప్కాల్ మండలం నుంచి ఎక్కువ మందిని ఎక్కించుకొని మెండోర, సావెల్ వైపు వెళ్తున్న ఆటో వ్యవసాయ బావిలో పడడానికి గల కారణం పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడమేనని ప్రమాదాన్ని బట్టే తెలుస్తుంది. ముఖ్యంగా మెండోర, కోడిచెర్ల, సావెల్ గ్రామాలకు వెళ్లాలంటే బస్సులు ఎక్కువగా లేకపోవడంతో మూడు గ్రావాల ప్రజలు నిత్యం ఆటోలోనే ప్రయాణిస్తుంటారు. ఆటో డ్రైవర్లు సైతం పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడమే ఘటనకు దారి తీసి ఉండవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ఒంటిచేత్తో బిడ్డను పట్టుకొని ప్రాణాలు నిలుపుకున్న తల్లి...

ఆటో వ్యవసాయ బావిలో పడిన ఘటనలో సంగీత అనే మహిళ తన మూడు నెలల పాపను చేతిలో పట్టుకొని వ్యవసాయ బావికి ఉన్న పైపును పట్టుకొని తన ప్రాణాలను నిలుపుకుంది. సినిమాను తలపించే రీతిలో ప్రాణాలు కాపాడుకున్న తల్లిని చూసి చలించిపోయారు. మెండోర మండల కేంద్రానికి చెందిన సంగీతను ఆర్మూర్ మండలం ఆలూర్‌కు ఇచ్చి వివాహం చేశారు. సంగీతకు ఇద్దరు పిల్లలు, ఒక పాప మనస్విని (3) బావిలో పడి మృతి చెందగా, మరో మూడు నెలల చిన్నారిని ఆటో బోల్తాపడ్డ సమయంలో తన చేతిలో ఉండగా అలానే చేతిలో పట్టుకొని ఒకపక్క పైపును పట్టుకొని మరో చేతితో బిడ్డను ఎత్తుకొని ఉంది. స్థానికులు వచ్చి పాపను బయటకు తీసి తర్వాత సంగీతను బయటకు తీశారు. వ్యవసాయ బావిలో ఆటో బోల్తా పడిందన్న సమాచారం మేరకు గ్రామస్తులు నిమిషాలలో బావి వద్దకు చేరుకొని ఆరుగురిని రక్షించారు.

ఇబి- వీసాలకు డిమాండ్ తగ్గింది

అమెరికాలో పెట్టుబడి పరిమితి పెంపు



ముంబై: అమెరికాలో ఇబి వీసాల కోసం భారత్ నుంచి దరఖాస్తులు 80 శాతానికి తగ్గిపోయే అవకాశం ఉంది. అమెరికా ఈ ఏడాదిలో పెట్టుబడి పరిమితిని 5 లక్షల డాలర్ల నుంచి 13 లక్షల డాలర్ల పెంపుదలకు ఆమోదం తెలిపిన పక్షంలో ఈ పరిణామం చోటు చేసుకోనుంది. ఉపాధి ఆధారిత ఐదవ ప్రాధాన్యత కేటగిరి(ఇబి-5) వీసా అధిక నికర విలువ పెట్టుబడిదారు లకు(హెచ్ఎన్ఐలు) ఉద్దేశించింది. అలాంటి వారు ఒక కొత్త వ్యాపారం కోసం ఒక పర్యాయం 5 లక్షల డాలర్లు పెట్టుబడి పెట్టడంద్వారా వారికి, వారి కుటుంబానికి అమెరికా శాశ్వత నివాసాన్ని సమకూర్చే గ్రీన్ కార్డును పొందవచ్చు. ఆ వ్యాపారం 10 లేదా అంతకు మించిన ఉద్యోగాలను అమెరికన్లకు కల్పిస్తుంది. వలస అనుసంధాన పెట్టుబడి కార్యక్రమానికి సంబంధించిన క్యాన్ఎమ్ ఇన్వెస్టర్ సర్వీసెస్ అనే పేరొందిన ప్రొవైడర్ ప్రకారం పెట్టుబడి పెంపుదలపై ట్రంప్ ప్రభుత్వ నిర్ణయానికి సంబంధించి ఈ ఏడాది సెప్టెంబర్ దాకా జాప్యం చోటు చేసుకుంటుంది. కనీస పెట్టుబడి పరిమితి 5 లక్షల డాలర్ల నుంచి 13 లక్షల డాలర్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నట్టు క్యాన్ఎమ్ ఇన్వెస్టర్ సర్వీసెస్‌కు భారత్, మధ్య ప్రాచ్యానికి వైస్ ప్రెసిడెంట్ అభినవ్ లోహియా తెలిపారు. అనేక ప్రతిపాదనలు రాగా వాటిలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ(డిహెచ్ ఎస్) పెట్టుబడి పరిమితి పెంపుదలను ప్రతిపాదించిందని చెప్పారు. అంతేకాక కాంగ్రెస్‌లో ఓటుతో పనిలేకుండా తాము స్వతంత్రంగా పెట్టుబడి పరిమితిని మార్చగల మనే భావనలో డిహెచ్ఎస్ ఉంది అని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ అధిక దరఖాస్తులు చేసే రెండవ దేశంగా భారత్ అవతరించనుంది అని అభినవ్ చెప్పారు. 2016 సంవత్సరంలో 354 మంది భారతీ యులు ఇబి-5 వీసాల కోసం దరఖాస్తు చేసుకోగా, 2017 లో ఆ సంఖ్య 500కు చేరుకుందని వివరించారు. అంచ నాల ప్రకారం భారత్ నుంచి ఇబి-5 మార్కెట్ ప్రతి యేటా 30 నుంచి 40 శాతం వృద్ధిని నమోదు చేసుకుంటున్నది. గతేడాది భారత్ నుంచి 500కుపైగా దరఖాస్తుల దాఖలుతో దాదాపు 300 మిలియన్ డాలర్ల పెట్టుబడి సమకూరింది.ఆ తర్వాత యువ నిపుణు లు, హెచ్ఎన్ఐలు ఉంటున్నారని లోహియా వెల్లడిం చారు.

రైతుకు 'మద్దతు'

- ● ఖర్చుకు ఒకటిన్నర రెట్లు గిట్టుబాటు ధర
- ● నవభారతం.. అంబేద్కర్ భారతం
- ● పేదల స్వప్నం సాకారం
- ● మన్‌కీబాత్‌లో ప్రధాని మోడీ

న్యూఢిల్లీ: రైతులు వారు పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందేలా ఈ ఏడాది బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నట్టు ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. నిర్ధారిత పంటలకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పి)ను రైతులు పెట్టిన ఖర్చుకు ఒకటిన్నర ఇంతలు ఉండాలని నిర్ణయించినట్టు చెప్పారు. అందులో రైతు కూలీలకు ఖర్చులు, స్వంత పశువులకు, పశువుల కొనుగోలు, కిరాయికి తీసుకున్న యంత్రాలుకు అయ్యే వ్యయం, విత్తనాలు, వినియోగించే వేర్వేరు రకాల ఎరువులకు అయ్యే ఖర్చు, సాగునీటి వ్యయం, రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే భూ రెవెన్యూ, నిర్వహణ మూల ధనంపై చెల్లించిన వడ్డీ, భూమిని లీజుకు తీసుకున్న పక్షంలో చెల్లించే కౌలు లాంటివన్నీ రైతుల పెట్టిన ఖర్చు కిందకు వస్తాయని ప్రధాని వివరించారు. ప్రధాని ఆదివారం మన్‌కీ బాత్ కార్యక్రమంలో ప్రసంగిస్తూ దేశాభివృద్ధికి కీలకంగా వ్యవసాయం, రైతును గుర్తించిన మహాత్మా గాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి, రామ్‌మనోహర్ లోహియా, చరణ్ సింగ్, దేవీలాల్ లాంటి నేతలను కొనియాడారు. దేశ ఆర్థిక వృద్ధిలో వ్యవసాయం, రైతు ప్రాధాన్యతను మహాత్మాగాంధీ సహా పలువురు ప్రముఖ నేతలు గుర్తించారని పేర్కొన్న ప్రధాని ఈ సందర్భంగా నేలను తవ్వి భూమిని దున్నాలంటే మనల్ని మనం మరచిపోవాలి అన్న మహాత్ముని మాటలను స్మరించుకున్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాల కల్పన మెరుగుదలకు లాల్‌బహదూర్ శాస్త్రి పట్టుబట్టగా రైతులకు మంచి ఆదాయానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో సామూహిక చైతన్యం సృష్టించడం గురించి రామ్‌మనోహర్ లోహియా మాట్లాడారని మోడీ తెలిపారు. చరణ్‌సింగ్ 1979లో తన ప్రసంగంలో కొత్త సాంకేతికతను వినియోగించుకొని నవ ఆవిష్కరణలను ఆపాదించుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రాధాన్యతను రేఖామాత్రంగా ప్రస్తావించారని



చెప్పారు.

భీమ్‌రావ్ అంబేద్కర్‌ను అపహాస్యం చేసిన అనేకులు వెనుకబడిన కుటుంబానికి చెందిన ఆయన ఎలాంటి పురోగతి సాధించలేదని నిరూపించడానికి ప్రయత్నించారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కానీ నేటి నవ భారత్ పేదలు, వెనుకబడిన వర్గాలకు చెందినది కావడంతో వారి ప్రయత్నాలు విఫలమయ్యాయని తెలిపారు. భారతదేశంలో విజయం సాధించడానికి గొప్పదైన ధనిక కుటుంబంలో జన్మించాల్సిన అవసరం లేదని, పేద కుటుంబంలో జన్మించిన వారు కలలు కనవచ్చని, విజయం సాధించడం ద్వారా వాటిని సాకారం చేసుకోవచ్చని అంబేద్కర్ నిరూపించారని మోడీ అన్నారు. అంబేద్కర్ తత్వానికి తానే ఒక తార్కాణమని ప్రధాని చెప్పుకొచ్చారు. అణగారిన కుటుంబంలో జన్మించినవారు పురోగతి సాధించలేరంటూ అనేక మంది అంబేద్కర్‌ను అపహాస్యం చేయడానికి ప్రయత్నించారు. కానీ నవ భారత ముఖచిత్రం అందుకు పూర్తి భిన్నంగా ఉంది. ఇది భారత్ అంబేద్కర్‌కు చెందిన భారత్, పేదలు, వెనుకబడిన తరగతులకు చెందిన భారత్ అని మోడీ వర్ణించారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఏప్రిల్ 14 నుంచి మే 5వ తేదీ వరకు గ్రామ స్వరాజ్ అభియాన్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, సామాజిక న్యాయంపై ప్రత్యేక కార్యమాలు జరుగుతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తాను విజ్ఞప్తి చేస్తున్నట్టు ప్రధాని అన్నారు. సంవత్సరాల క్రితం కొత్త ఉద్యోగాల కల్పన, అభివృద్ధి పురోగతికి భారత్‌లో పారిశ్రామికీ కరణ గురించి అంబేద్కర్ మాట్లాడారని మోడీ చెప్పారు. నేడు మేక్ ఇన్ ఇండియా కార్యక్రమం భారత్‌ను ఒక పారిశ్రామిక మహా శక్తిగా చూడాలన్న అంబేద్కర్ కలకు తగ్గట్టుగా విజయవంతంగా సాగుతున్నది. ఆయన దృక్కోణం నేడు మనకు స్ఫూర్తిగా మారిందని తెలిపారు. ఆర్థిక వ్యవస్థ ఊతానికి ఓడ రేవులు, జల మార్గాలు ఉండాలన్న ఆలోచనను ప్రచారం చేయడంలో ఒక కీలకమైన పాత్ర పోషించిన అంబేద్కర్‌ను కొనియాడారు. దేశ విభజన, రెండవ ప్రపంచ యుద్ధం, ప్రచ్ఛన్న యుద్ధం గురించి భారత్ చర్చించుకుంటున్న తరుణంలో అంబేద్కర్ తనదైన పంథాలో టీమిండియా స్ఫూర్తికి పునాది వేశారని తెలిపారు. సమాఖ్య విధానం, సమాఖ్య వ్యవస్థ గురించి ఆయన మాట్లాడారు. దేశాభ్యున్నతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసికట్టుగా పనిచేయాలని నొక్కి చెప్పారని ప్రధాని అన్నారు. నేడు పాలనకు సంబంధించిన అన్ని అంశాలను మనం ఆపాదించుకున్నాం. అదే సహకార సమాఖ్య విధానం. అలా ఒక అడుగు ముమ్ముందుకు సాగుతున్నాం. పోటీతత్వంతో కూడుకున్న సహకార సమాఖ్య విధానాన్ని మనం ఆపాదించుకున్నాం అని మోడీ వివరించారు.

బీజేపీ విజయంతో ఎస్పీ, బీఎస్పీ ఐక్యత


లక్నో: ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో బీజేపీ అధిక సీట్లు గెలుచుకోగలిగింది. దీంతో దళిత వ్యతిరేకత బహిర్గతమైందని దీనివల్ల ఎస్పీ, బీఎస్పీ ఐక్యత బలపడిందని యూపీ సీఎం అఖిలేష్ యాదవ్ అన్నారు. తన భార్య డింపుల్ యాదవ్ తదుపరి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయరని ఆయన తెలిపారు. కాగా డింపుల్ యాదవ్ ప్రస్తుతం కన్నౌజ్ నుంచి లోక్‌సభ ఎంపీగా ఉన్నారు. 2019 లోక్ సభ ఎన్నికల సందర్భంగా దళితులకు వ్యతిరేకంగా బీజేపీ కుట్ర పన్నుతోందని సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ అన్నారు. బీజేపీ డబ్బు సహాయంతో తొమ్మిదవ సీటు గెలిచిందని ఇది దళితులకు వ్యతిరేకంగా బీజేపీ సృష్టించిన కుట్ర అన్నారు. దీనివల్ల ఎస్పీ, బీఎస్పీ ఐక్యత మరింత బలపడిందన్నారు. పేదలకు వ్యతిరేకంగా అధికారాన్ని దుర్వినియోగం చేసిన బీజేపీ అసలు స్వరూపం ఇటీవల రాజ్యసభ ఎన్నికల్లో బహిర్గతమైందన్నారు.

యూకేలో నేషనల్ సమోసావీక్

లండన్: యూకేలో వచ్చేనెల 9నుంచి 13 వరకూ నేషనల్ సమోసా వీక్ నిర్వహించ నున్నారు. భారతీయ చిరుతిండి సమోసా ప్రజాదరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించి యూకేలో ఉన్న విభిన్న సంఘాలను ఏకం చేసేందుకు ఒక సాధనంగా మారగలదని లీసెస్టర్ ఆధారిత మీడియా వ్యక్తం చేసింది. ఇది భారత ఉపఖండంలో టీ సమయంలో తినే చిరుతిండి. నేషనల్ సమోసా వీక్ ద్వారా దక్షిణ ఆసియా సంస్కృతి, ఆహార వారసత్వం తెలిసేలా ఈ సమోసా వారాన్ని ఉపయోగించా లనుకుంటున్నామని నిర్వాహకులు తెలిపారు. త్రిభుజాకారంలో ఉండే ఈ రుచికర మైన సమోసా మధ్యప్రాచ్యం నుంచి వెలుగులోకి వచ్చిందని, ప్రయాణి కులకు, చిరు వ్యాపారులకు ఇది గొప్ప వరం అన్నారు. భారతదేశంతోపాటు, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌తోసహా ప్రపంచంలోని చాలా దేశాలకు వీటిని పార్సిల్స్ ద్వారా చేరుస్తారని పుకేర్ న్యూస్ సంపాదకుడు తెలిపారు. ఈ సమోసా వారం సందర్భంగా సమోసా తినేపోటీలు నిర్వహిస్తామన్నారు. పలు రకాల సమోసా దుకాణాలు ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా సమోసా అవార్డులు కూడా అందజేస్తామన్నారు.

నమో యాప్..అధికారిక లీక్

● ప్రధాని మోడీపై రాహుల్‌గాంధీ విమర్శలు ● మోడీ అధికార యాప్ ద్వారా సమాచారం దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణ ● వినియోగదారుల అనుమతి లేకుండా డేటా షేర్ ● రాహుల్ చేష్టలు వినోదాత్మకంగా ఉన్నాయంటూ బీజేపీ చురకలు



న్యూఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోడీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ తన అధికారిక నమో యాప్ ద్వారా వినియోగ దారులు సమాచారాన్ని దుర్విని యోగం చేస్తున్నారని మండిపడ్డారు. మోడీ యాప్ ద్వారా బీజేపీ నేతలు వినియోగదారులు సమాచారాన్ని వారి అనుమతి లేకుండానే ఇతర సైట్లకు మళ్లిస్తున్నారని ఆరోపించా రు. ప్రధాని నమో యాప్ ద్వారా డేటా దుర్వినియోగం అవుతుందం టూ ఫ్రెంచ్ విజిలెంట్ హ్యాకర్ ఎలియట్ అండర్సన్ రిపోర్టు ఆధారంగా రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. వినియోగదారులు అనుమతి లేకుండానే నమో యాప్ వారి సమాచారాన్ని దుర్వినియోగం చేస్తోందని ఫ్రెంచ్ విజిలెంట్ హ్యాకర్ పేర్కొంది. ఈనేపథ్యంలో రాహుల్ ట్విట్టర్ వేదికగా మోడీకి చురకలంటించారు. హాయ్ నా పేరు నరేంద్రమోడీ. నేను భారత ప్రధాన మంత్రిని. మీరు నా అధికార యాప్ నమోకు సైన్ పై చేయగానే మీ డేటా మొత్తాన్ని అమెరికాలోని నా మిత్ర కంపెనీలకు అందజేస్తా.. అని ట్వీట్ చేశారు. సమాచార దుర్వినియోగానికి సంబం ధించిన ఆరోపణల అంశం ప్రధానికి చేరిందన్న ఫ్రెంచ్ హ్యాకర్‌ది అద్భుతమైన ప్రకటన అని కొనియాడారు.


● బీజేపీకు జేడీఎస్ మద్దతు ఎందుకు..?

కర్నాటక అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆ రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేస్తున్నారు. మరోసారి సిద్ధరామయ్య నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు రాహుల్ జిల్లాలన్నీ చుట్టేస్తున్నారు. కర్నాటకలో నాలుగోసారి పర్యటించిన రాహుల్... కే.ఆర్ పెటేలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ.. మాజీ ప్రధాని దేవేగౌడ నేతృత్వంలోని జేడీఎస్ పార్టీ బీజేపీకి ఎందుకు మద్దతిస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీలోని బీ టీమ్‌లో జేడీఎస్ ఉన్నట్లా ..లేనట్లా స్పష్టం చేయాల్సిన అవసరముందన్నారు.ఉద్యోగ కల్పన అనేపెద్ద సమస్యగా మారిందని..బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చి న హామీల్లో ఒక్కటీ కూడా అమలు చేయలేక పోయిందని విమర్శించారు. కర్నాటకలో సిద్ధరామయ్య ప్రభుత్వం పేద లు, వెనకబడిన తరగతుల ప్రజల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తుందని కొనియాడారు. సిద్ధరామయ్య ప్రభుత్వం అన్ని విషయాల్లో క్లియర్ గా ఉందని పొడగ్తలతో ముంచెత్తారు.

రాహుల్ వ్యాఖ్యలను తిప్పికొట్టిన బీజేపీ

రాహుల్ గాంధీ ట్విట్టర్ వేదిక గా చేసిన ఆరోపణలను బీజేపీ తిప్పికొట్టింది. రాహుల్ గాంధీ ఈవిధంగానైనా నమో యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నందుకు ట్యాంక్స్ అంటూ.. ఇలాంటి కార్యక్రమాలు చేస్తే రాహుల్‌కు మా ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందంటూ విమర్శలు గుప్పించింది. రాహుల్ గాంధీ.. ప్రధానికి ఎందులోనూ సరిపోరు. కానీ ఆయన చేస్తున్న వినోదాత్మక చర్యలు చాలా బాగున్నాయ్ అంటూ బీజేపీ ఫర్ ఇండియా ట్విట్టర్ అకౌంట్ నుంచి చలోక్తులు విసిరారు.


జ్యుడీషియల్ డిమానిటైజేషన్ విమర్శలపై కేంద్రమంత్రి ఘాటు వ్యాఖ్యలు



బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కేంద్రంలోకి వచ్చిన తర్వాత న్యాయవ్యవస్థను నిర్వీ ర్యం చేస్తూ.. జ్యుడిషియరీ డిమానిటైజేష న్‌కు పాల్ప డ్డారని రాహుల్ చేసిన వ్యాఖ్యల ను కేంద్ర న్యాయశాఖ మంత్రి రవిశం కర్ ప్రసాద్ తిప్పికొట్టారు. న్యాయవ్యవస్థ రాజకీయ చర్చా ల్లో ఎన్నడూ భాగం కాదని చెప్పుకొచ్చారు. 2016 లో దేశం లో 126 మంది హైకోర్టు న్యాయమూర్తుల నియామ కం.. స్వతంత్ర్య భారతంలోనే ఇది అత్యధిక నియమాక ప్రక్రియ అని చెప్పుకొచ్చారు. కేంబ్రిడ్జ్ అనాలిటికా డేటా దుర్వినియోగంగా ప్రభుత్వం చర్యల నేపథ్యంలో రాహుల్ గాంధీ అధైర్యపడి న్యాయవ్యవస్థ అంశాన్ని తెరపైకి తీసుకు వచ్చినట్లు కనిపిస్తోందని అన్నారు.

మోడీజీ.. అవిశ్వాసమంటే భయమెందుకు?

ప్రధానికి రాహుల్ సూటి ప్రశ్న



మైసూర్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి అవిశ్వాస భయం పట్టుకుందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు. గత రెం డు వారాలుగా పార్లమెంట్ సమావే శాలు సజావుగా జరగకపోవడానికి అవిశ్వాస తీర్మానంపై చర్చ జరపక పోవడమే అని మండి పడ్డారు. మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలు ఇచ్చిన అవిశ్వాస తీర్మానంపై చర్చ జరపడానికి ప్రభుత్వం జంకుతోందని.. అందుకే సభ ఆర్డర్ లో లేదని వాయిదాలు వేస్తున్నారని చెప్పుకొచ్చారు. పార్లమెంట్ బడ్జెట్ రెండోదశ సమావేశాలు కాంగ్రెస్,అన్నాడీఎంకే, టీడీపీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు వివిధ అంశాలపై ఆందోళనలతోనే ముగుస్తున్న నేపథ్యంలో రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. కర్నాటకలోని మైసూర్‌లో పర్యటించిన రాహుల్ గాంధీ...భారత్ చుట్టు పక్కల దేశాలైన నేపాల్,శ్రీలంక, బర్మా, మాల్దీవులు ఒకప్పుడు మన దేశానికి మిత్రు లుగా ఉంటే.. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే ఆదేశాలన్నీ చైనాకు మిత్రదేశాలుగా మారిపోయాయని విమర్శించారు.

వచ్చే ఎన్నికల్లో గెలుపు మాదే:రాహుల్

కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు జమ్ము కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఆట కట్టించామని.. అప్పట్లో ఆ రాష్ట్రం లో జవాన్లుగానీ, ప్రజలు కానీ ప్రాణాలు పోగొట్టుకున్న దాఖలాలు లేవని వ్యాఖ్యానించారు. కానీ ప్రధాని మోడీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో, మెహబూబాముఫ్తీ నేతృత్వంలోని పీడీపీ ప్రభుత్వం కాశ్మీర్‌లో అధికారంలోకి వచ్చిన తర్వాత అక్కడ రోజు ఎక్కడో ఓ చోట హింస జరుగుతూనే ఉందని అన్నారు.



అసెంబ్లీ సమావేశాలు



మండలిలో 5 బిల్లులకు ఆమోదం

● తెలుగు తప్పనిసరిపై హర్షం ప్రకటించిన సభ్యులు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: ఎస్ఎస్‌సి వరకు తెలుగు తప్పనిసరి బిల్లుతోపాటు మరో 4 బిల్లులను శాసనమండలి ఆదివారం ఆమోదించింది. ఆదివారం ఉదయం ప్రశ్నోత్తరాలు ముగిసిన అనంతరం బిల్లులను ప్రవేశ పెట్టారు. మొత్తం 5 బిల్లులను మండలి ఆమోదించింది. మండలి ఆదివారం ఆమోదించిన బిల్లులు శనివారం రోజున శాసన సభలో ఆమోదం పొందాయి. పదోతరగతి వరకు తెలుగును ఈ ఏడాది నుండి తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ప్రతిపాదించిన బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. అసైన్డ్ భూముల చట్ట సవరణ బిల్లును కూడా ఆమోదించింది. పోలీసు డైరెక్టర్ జనరల్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించుకొనే విధంగా ప్రతిపాదించిన చట్టసవరణ బిల్లుకు, న్యాయవా దులు, క్లర్కుల సంక్షేమ నిధుల చట్ట సవరణ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

శాసనసభలో...

శాసనసభలో పలు పద్దులను సభ ఆమోదించింది. నీటిపారుదల శాఖకు రూ. 127.39,69,000 కోట్ల పద్దు ను శాసనసభ ఆమోదించింది. అదే విధంగా న్యాయశాఖకు సంబంధించి రూ. 695,63,69,000 కోట్ల పద్దును ఆమోదించింది. అలాగే గవర్నర్, మంత్రి మండలికి సంబంధించి రూ. 32,43,51,000 కోట్లు, సాధారణ పరిపాలన, ఎన్నికలకు రూ. 367,04,13,000 కోట్లు, సమాచార, పౌరసంబంధాల శాఖకు చెందిన రూ. 446,81,46,000 కోట్ల పద్దును సభ ఆమోదించింది. అలాగే విత్తపాలన, ప్రణాళిక, సర్వే, గణాంకాల శాఖకు చెందిన రూ. 15500,45,93,000 పద్దు కూడా ఆమోదం పొందింది. 2017 -18 కి సంబంధించి తదుపరి వ్యయానికి రూ. 29523,07,11,000 కోట్ల పద్దును సభ ఆమోదిం చింది.

మనసున్న మనిషి కేసీఆర్

● తెలంగాణ బిడ్డలంతా ఆయనకు సమానమే.. ● ఆ దిశలోనే సంక్షేమ ఫలాల అందజేత: హరీష్‌రావు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: మనసున్న మనిషి....విశాల దృక్పథం ఉన్న నేత ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు అని రాష్ట్ర శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి టి హరీష్‌రావు అన్నారు. రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం దూరదృష్టితో శాశ్వత కార్యక్రమాలు చేపడుతున్న నేతపై విమర్శలు చేయడం సరికాదని విపక్ష నేతలపై హరీష్‌రావు మండిపడ్డారు. ఆదివారం శాసనసభలో సమాచార, పౌరసంబంధాల శాఖ పద్దుపై చర్చ సందర్భంగా కేసీఆర్‌పై బీజేపి సభ్యుడు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ విమర్శలు చేయడాన్ని ఆయన తిప్పికొట్టారు. ఒక విలక్షణ నాయకుడిపై విమర్శలు చేస్తారా? అదేనా మీ హుందాతనం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ముఖ్యమంత్రులు సంకుచిత దోరణితో తమ పార్టీ వారికే అనుకూలంగా వ్యవహరించే వారని, వారి నియోజకవర్గాల్లోనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వారనీ, తాను సీనియర్ ఎమ్మెల్యేగా స్వయంగా ఆ బాధలు అనుభవించానని చెప్పారు. కానీ, కేసీఆర్ మాత్రం రాజకీయాలకు అతీతంగా, తెలంగాణ బిడ్డలంతా ఒక్కటేనని భావిస్తూ అధికార, ప్రతిపక్ష పార్టీలన్న తేడాలేకుండా అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి కార్యక్రమాలు, ఫలాలు అందిస్తున్న విషయం మీకు తెలియదా ? రాష్ట్రంలో చేపడుతున్న మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ తదితర పథకాలను బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రా ల మంత్రులతో పాటు కేంద్ర మంత్రులు సైతం ప్రశంసిస్తున్న విషయం మీకు తెలుసుకదా ? వాళ్లు ప్రశంసలు కురిపిస్తే మీరు విమర్శిస్తారా అని ప్రభాకర్‌పై మండిపడ్డారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ప్రతిపక్షాల ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలే ఇవ్వటం లేదా ? మా సీఎం మనసున్న సీఎం అందుకే అందరినీ సమానంగా చూస్తున్నారని చెప్పారు. విపక్ష సభ్యులు విమర్శలు చేయడమే కాదు ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా ప్రశంసించాలని అప్పుడే



సభ్యులకు ఔన్నత్యం, గౌరవం పెరుగుతుందని హరీష్‌రావు అన్నారు. నలుగురే పరిపాలిస్తున్నారని ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలపై హరీష్‌రావు మండిపడ్డారు. 119 నియోజకవర్గాల్లో ఇంటింటికి తాగునీరు అందించాలన్న లక్ష్యంతో మిషన్ భగీరథను చేపట్టారని, గతంలో ట్రాన్స్ ఫారం కావాలంటే మంత్రుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని, వైఎస్ఆర్ సీఎంగా ఉన్నప్పుడు అడుక్కునే వారమని, ఇప్పుడు ఆ పరిస్థితులు మీకున్నాయా ? మీరేమైనా ట్రాన్స్ ఫారం కోసం తిరుగుతున్నారా? అని నిలదీశారు. అంతేకాదు ప్రతి చిన్నపనికి సీఎం,మంత్రుల చుట్టూ తిరగాల్సి వచ్చేది.. .ప్రస్తుతం పరిస్థితి మారింది....సీఎం వద్దకు వెళ్ల కుండానే పనులు అవుతుండడం వాస్తవం కాదా ? ప్రస్తుతం సీఎం వద్దకు వెళ్లాల్సిన పరిస్థితులు లేనందునే ముఖ్యమంత్రి కలవడం లేదని హరీష్‌రావు స్పష్టం చేశారు. సంకుచిత మనస్తత్వాన్ని విడనాడాలని, హుందాతనాన్ని కాపాడుకోవాలని హితవు చెప్పారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో 24 గంటల విద్యుత్ ఇస్తున్నారా? ఇంటింటికి నీళ్లిస్తున్నారా ? మీ రాష్ట్రాలు నేర్చుకునేందుకు తెలంగాణకు వస్తే మీరు విమర్శిస్తారా ? అని ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్‌పై సున్నితంగానే హరీష్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వ జీవోల అప్‌లోడ్‌పై అధికారులతో సమీక్షిస్తామన్నారు. ఎన్ఆర్ఐ సెల్‌కు రూ. 100 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు.

108 ఉద్యోగ నోటిఫికేషన్లు...

ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి సంబంధించి 108 నోటిఫికేషన్లు జారీ చేశామని, 30,490 ఉద్యోగాల భర్తీ జరుగుతోందని, ఇప్పటికే 6,463మందిని నియమించామని, 12,813 పోస్టులకు సంబంధించి త్వరలో ఫలితాలు విడుదల చేయనున్నామని హరీష్‌రావు వెల్లడించారు. హోం, ఆర్టీసీ ఉద్యోగ నియామకాలు కూడా వేరుగా చేపట్టామని తెలిపారు.

గద్వాల్, అలంపూర్‌లకు కూడా సమానంగా అభివృద్ధి కార్యక్రమాలు

గద్వాల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డీకే అరుణ, అలంపూర్‌లో ఎస్ఎ సంపత్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ వారయినప్పటికీ అక్కడ అభివృద్ధి కార్యక్రమాలను సమానంగా చేపడుతున్నామని, ఆ నియోజకవర్గాలపై వివక్ష చూపడం లేదన్నారు. అదే విధంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్‌విఎస్ ప్రభాకర్, సున్న రాజయ్య నియోజకవర్గాలలో సైతం పక్షపాతం లేకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలియదా ? గతంలో పింఛన్ రావాలంటే ఎవరో ఒకరు చచ్చిపోతే తప్ప ఇచ్చేవారు కాదని హరీష్‌రావు గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు డబుల్ రోడ్లు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధాని వరకు నాలుగు లేన్ల రోడ్లు వేయాలని సీఎం ఆదేశించారని చెప్పారు. డబుల్ బెడ్ రూంఇళ్లు మంజూరు కూడా రాజకీయాలకు అతీతంగా జరుగుతోందన్నారు.

జర్నలిస్టుల కోసం వినూత్న కార్యక్రమాలు


తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సమాచార, పౌర సంబంధాల శాఖను బలోపేతం చేశామని చెప్పారు. జర్నలిస్టుల కోసం గతంలో ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు సంక్షేమ కార్యక్రమాలను చేపడుతున్నారని హరీష్‌రావు చెప్పారు. ఉద్యోగులతో సమానంగా కార్పోరేట్ వైద్యం అందిస్తున్నామని, గతంలో ఏ ప్రభుత్వమైనా ఈ సౌకర్యం కల్పించిందా ? దేశంలో ఎక్కడా లేని విధంగా జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేశామని, అందుకు గానూ రూ. 34.50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మీడియాఅకాడమీకి తెలంగాణ ఉద్యమకారుడు అల్లం నారాయణను చైర్మన్‌గా నియమించామన్నారు.

కాంగ్రెస్.. జిల్లాకో మాట

జిల్లాకో కాంగ్రెస్, జిల్లాకో మాట అన్నట్లుగా కాంగ్రెస్ వైఖరి ఉందని ఇరిగేషన్ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. మార్చి నెలలో కూడా పలు చెరువులు మత్తల్లు పోస్తున్నాయని చెప్పారు. ఆదివారం శాసనసభ ప్రశ్నోత్తరాల్లో భాగంగా సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు. సాగునీటి ప్రాజెక్టులను అడ్డుకునేందుకు కాంగ్రెస్ నేతలు కోర్టులు, ట్రిబ్యునల్‌లలో పిటిషన్లు వేసి, స్టేలు తెస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం చేపట్టిన ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం తర్వాత గ్రామాల్లో పరిస్థితులు మారాయని, వలస వెళ్లిన రైతులు తిరిగి గ్రామాలకు చేరుకుంటున్నారని పలు ఉదాహరణలను వెల్లడించారు. బుద్ధారం చెరువు దగ్గర తాను ఎదుర్కొన్న సంఘటనను ఆయన సభకు వివరించారు. తెనుగు రాములు అనేక వ్యక్తి ఎల్‌బి నగర్‌లో అడ్డా కూలీగా పనిచేసేవాడని, రాష్ట్రం వచ్చాకసాగునీరందడంతో గ్రామానికి తిరిగి వచ్చానని చెప్పిన తీరును వివరించారు. ఆందోల్, పుల్కల్ మండలాల్లో వరుసగా మూడు పంటలకు నీళ్లు ఇస్తుంటే 750 మంది రైతులు హైదరాబాద్‌లో రేషన్ కార్డులు రద్దు చేసి తమ గ్రామాల్లో కావాలని తిరిగి వచ్చి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకున్నారన్నారు.

ప్రభుత్వ స్కూళ్లలో నర్సరీ విద్య

● ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రభుత్వ పాఠశాలల్లో కూడ ఎల్‌కేజి, యూకేజి నర్సరీవిద్యకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి వెల్లడించారు. ఇప్పటికే 11800అంగన్ వాడీ కేంద్రాలను ప్రభుత్వ పాఠశాలలకు అనుబంధం చేశామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచేందుకు పలు చర్యలు చేపట్టామన్నారు. ఆధార్ లింక్‌తో బోగస్ నమోదుకు చెక్ పెట్టామన్నారు. ఈ ఏడాది విద్యార్థుల నమోదు 27.61లక్షలు ఉన్నట్టు తెలిపారు. త్వరలో 8792 ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేస్తామన్నారు. వేసవిలో ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు మంత్రి కడియం శ్రీహరి తెలిపారు.


రాష్ట్రమంతటా ఆప్టిక్ ఫైబర్ కేబుళ్లు

● ఐటీశాఖ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రమంతటా ఆప్టిక్ ఫైబర్ కేబుళ్లను వేస్తున్నట్టు ఐటీశాఖ మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ఎమ్మెస్ ప్రభాకర్ రావు అడిగిన ప్రశ్నకు మంత్రి కేటీఆర్ బదులిస్తూ వివిధ ఐఎస్‌పీల పోటీ వాతావరణంతో ఇంటర్‌నెట్ సర్వీసులను సామాన్య ప్రజలకు చేరువ చేస్తున్నామన్నారు. సరసమైన ధరతో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నుంచి ప్రభుత్వానికి ,ప్రభుత్వం నుంచి పౌరులకు సర్వీసులను సమకూర్చాలని యోచిస్తున్నట్టు తెలిపారు. 1.5లక్షల కిలోమీటర్ల మేరకు ఆప్టిక్ ఫైబర్ కేబుల్ లైన్ వేస్తున్నట్టు మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు.

ఏప్రిల్ 31లోపు కొత్త రేషన్ కార్డులు



హైదరాబాద్, ఆంధ్రప్రభ: కేంద్ర ప్రభుత్వ ఫుడ్ సెక్యూరిటీ యాక్టు మేరకే రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, ఈ ఏడాది ఏప్రిల్ 31లోపు కొత్త రేషన్ కార్డులను మంజూరీ చేస్తామని ఆర్థిక పౌర సరఫరాల శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఆయన కీకల ప్రకటన చేశారు. రాష్ట్రంలో 2,56,747 దరఖాస్తులురాగా ఇప్పటివరకు 89713 దరఖాస్తులను పరిశీలించామని పేర్కొన్నారు. 77713 కొత్త రేషన్ కార్డులను మంజూరీ చేశామని తెలిపారు. మరో లక్షా 66వేల దరఖాస్తులను పరిశీలించి మంజూరీ ఇవ్వనున్నామన్నారు. ఆహార భద్రతా చట్టాన్ని 2015నుంచి అమలు చేస్తున్నామని, ఆ చట్టం నిర్దేశిత ప్రమాణాల మేరకే బిపిఎల్ గుర్తింపును చేస్తున్నామన్నారు. రేషన్ డీలర్ల కమిషన్‌ను 70 పైసలు పెంచుతామని చెప్పారు. 50.13 లక్షల కుటుంబాలకు బియ్యం ఇవ్వాలని కేంద్రం చెబుతుంటే తాము 91.80లక్షల కుటుంబాలకు బియ్యం ఇస్తున్నామని వెల్లడించారు. మొత్తంగా 3 కోట్ల మందికి సరుకులు అందిస్తున్నామని తెలిపారు. కేంద్ర చట్టం పక్కన పెట్టి పేదలకు కడుపునిండా తిండి పెడుతున్నామని శాసనసభకు వివరించారు. డబుల్ కార్డులు, ప్రభుత్వ ఉద్యోగుల కార్డులను ఏరివేశామని, అర్హులకు తప్పనిసరిగా కార్డులను పునరుద్దరిస్తామన్నారు. ఇప్పటివరకు 175 క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. 8 మందిపై పీడియాక్టు కేసులు, 3896 6ఏ కేసుల నమోదుతో 20,478 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రికవరీ చేశామన్నారు.

ఏకపక్షంగా శాసనసభ సమావేశాలు




హైదరాబాద్, ఆంధ్రప్రభ: శాసనసభ సమావేశాలు పూర్తిస్థాయిలో ఏకపక్షంగా జరుగుతున్నాయని, మంత్రుల ఊకదంపుడు ఉపన్యాసాలతో ఎన్నికల ప్రచార సభగా మార్చి వేస్తున్నారని బీజేపీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మణ్ తూర్పారబట్టారు. మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. ఓ వైపు దనిక రాష్ట్రం, ఆదాయం అధికమంటూనే మరోవైపు సమస్యల ప్రస్తావన వచ్చేసరికి పట్టించుకోవడం లేదని ఆయన విమర్శించారు. ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో ఉద్యోగుల సహకారించారని, ఇప్పుడదే ఉద్యోగులసమస్యలపరిష్కారానికి మాత్రం ప్రభుత్వం చొరవచూపడం లేదని ఆరోపించారు. ఒక్కమాటలో చెప్పాలంటే అసలు ప్రజా సమస్యలే చర్చకు రాకుండా చేసే విధంగా శాసనసభను కొనసాగిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అయినా సరే తాము ఉద్యోగుల పక్షాన, ప్రజల సమస్యలను శాసనసభలో ప్రస్తావించి తీరుతూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు.

ఉద్యమ కాలంలోనే కేసీఆర్ అందరివాడు

● భాజపా ఎమ్మెల్యే ఎన్‌విఎస్ ప్రభాకర్

హైదరాబాద్, ఆంధ్రప్రభ: ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఉద్యమ సమయంలో అందరివాడుగా ఉండేవారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కొందరివాడుగా మారారని ప్రజలు భావిస్తున్నారని బీజేపీ సభ్యుడు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ఆరోపించారు. సమాచార, పౌరసంబంధాల శాఖ పద్దుపై జరిగిన చర్చలో ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమస్యలపై ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కలిసేందుకు ఎమ్మెల్యేలకు కూడా అపాయింట్‌మెంట్ దొరకడం లేదని చెప్పారు. నలుగురికే అధికారం ఉందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులు చూపిన చొరవను మరవలేమని, వారి సంక్షమంపట్ల శ్రద్ధ చూపాలని డిమాండ్ చేశారు. బస్‌పాస్‌ల విషయంలో ఉదారంగా వ్యవహరించాలని సూచించారు. చిన్నపత్రికలకు కూడా అడ్వర్టయిజ్‌మెంట్లు ఇవ్వాలని కోరారు. ఘట్‌కేసర్ మండలంలో రంగారెడ్డి జిల్లా విలేఖరులకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన ఫైలు కదలటం లేదని చెప్పారు. సంగంబండ ముంపుకు గురైన వారికి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. కాశ్మీర్‌లో తాహెర్ హుస్సేన్ అనేవీర జవాను హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారని, ఆయన భార్య కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. శాసనసభావ్యవహారల శాఖ మంత్రి హరీష్‌రావు చురుకుగా వ్యవహరిస్తున్నారని కితాబిచ్చారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రభుత్వ ఉద్యోగస్తులకు సంబంధించిన అంశాన్ని ప్రశ్న రూపంలో లేవనెత్తితో గతంలో వాయిదా వేశారని, మళ్లీ టేబుల్ మీదకు వస్తే వాయిదా వేశారని బీజేపీ ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి విమర్శించారు. మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణ జరగాల్సి ఉందని, అది జరగడం లేదని ఆరోపించారు. అమలయ్యే సెంట్రల్ పెన్షన్ స్కీం(సీపీసీ) వద్దని, ఓల్డ్ పెన్షన్ స్కీం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న లక్షా పదివేల ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. ఈహెచ్ఎస్, జీహెచ్ఎస్‌లను ఆరోగ్యశ్రీతో కలపరాదని, విడిగా ఉంచాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పనిచేసే ఐదు లక్షల మంది ఉద్యోగుల బదిలీలు కూడా జరగడం లేదని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో పనిచేసే సిబ్బందికి అదనపు వేతనం అన్నా రని అది కూడా ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు సైతం ఈ ప్రభుత్వం ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు. ఉద్యోగుల సమస్యలు పరిష్కారమయ్యేవరకూ విశ్రమించమని కిషన్‌రెడ్డి తెలిపారు.

బోదకాలు బాధితులకు పింఛన్లు

● వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి




హైదరాబాద్, ఆంధ్రప్రభ: రాష్ట్రంలోని బోదకాల వ్యాధిగ్రస్తులకు పింఛన్లు ఇవ్వనున్నామని, విధివిధానాలు ఖరారవుతు న్నాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. రాష్ట్రంలో 60వేల మందికిపైగా ఈ వ్యాధితో బాధపడుతున్నారని, వ్యాధిసోకి పనిచేసుకోలేని స్థితిలో ఉన్నవారిని గుర్తిస్తున్నామన్నారు. కొద్దిపాటి జాగ్రత్తలో వ్యాధిని దూరం చేయవచ్చని, దోమలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. శ్రీలంక మలేరియా ఫ్రీ దేశంగా ఖ్యాతి సాధించినట్లుగా తెలంగాణ ఫైలేరియా ఫ్రీ కావాలని ఆకాంక్షించారు. ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సర్వీసులను ఏర్పాటు చేసేందుకు జీహెచ్ఎంసీ పరిధిలో 45మురికివాడల్లో తొలి దశలో 45 బస్తీ దవాఖానాలు ప్రతిపాదించామన్ఇ చెప్పారు. ఏప్రిల్‌నుంచి 17 బస్తీ దవఖానాలు పనిచేస్తాయన్నారు. మిగిలినవాటిని వచ్చే ఏడాది ప్రారంభిస్తామని తెలిపారు. ఇందులో ఒక డాక్టర్ ఒక నర్సు సేవలందిస్తారని, ఓపి సేవలతోపాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, మందులు అందిస్తామన్నారు.

శసెంబ్లీలో నిబంధనల పుస్తకాలు విడుదల

హైదరాబాద్, ఆంధ్రప్రభ: అసెంబ్లీకమిటీ హాలులో శాసనసభకు సంబంధించిన పలుపుస్తకాలు విడుదలయ్యాయి. శాసనసభ్యులు, రూల్స్‌కు సంబంధించి ఐదు రకాల పుస్తకాలు ఇందులో ఉన్నాయి. కౌన్సిల్ చైర్మన్ స్వామిగౌడ్, అసెంబ్లీ స్పీకర్ మధుసూధనాచారి, డిప్యూటీచైర్మన్ విద్యాసాగర్ రావు, మంత్రులు హరీష్‌రావు, ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, జోగురామన్నలు పాల్గొన్నారు. అనంతరం ఎంబిసి కార్పొరేషన్ ప్రత్యేకంగా తయారుచేయించిన మంచినీళ్ల మట్టిపాత్రలను విడుదల చేసి పలువురు ఎమ్మెల్యేలకు అందించారు. రూల్స్‌బుక్, ప్రొసీజర్స్ ఉర్దూలో ముద్రించగా.. కాశ్మీర్ మినహా భారతదేశంలో ఎక్కడా ఉర్దూలో ప్రింట్ చేయలేదన్నారు. శాసనమండలి సభ్యుల ప్రొఫైల్, లైబ్రరీ రీసెర్చ్, అనాలసిస్ తదితర పుస్తకాలు ఇందులో ఉన్నాయి.

జర్నలిస్టులకు ఇళ్లు మంజూరు చేయాలి

● తెదేపా ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



హైదరాబాద్, ఆంధ్రప్రభ: ప్రజల సమస్యల పట్ల గవర్నర్ నరసింహన్ స్పందించాలని టీడీపి సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య కోరారు. గతంలో గవర్నర్లు ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసేవారని చెప్పారు. తన ప్రాణాలకు ముప్పు ఉందని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ చెబుతున్నారని, ఆయన ప్రాణాలకు హాని జరగకుండా చూడాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. జీఏడీ వెబ్‌సైట్లలో జీవోలు కనిపించడం లేదని ఆరోపించారు. మన ఊరు - మన ప్రణాళిక ఎంత వరకు అమలులోకి వచ్చిందని ప్రశ్నించారు.

గవర్నర్ అపాయింట్‌మెంట్ దొరకటం లేదు

● సీపీఎం ఎమ్మెల్యే సున్నం రాజయ్య



హైదరాబాద్, ఆంధ్రప్రభ: తన లాంటి వాళ్లకే గవర్నర్ అపాయింట్‌మెంట్ దొరకడం లేదని సీపీఎం సభ్యుడు సున్నం రాజయ్య ఆరోపించారు. గవర్నర్ రాజ్యాంగ పరిరక్షకులని, ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.తీవ్రవాదుల బారిన పడి చనిపోయిన వారికి చెల్లించే ఆర్థిక సాయాన్ని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని రాజయ్య కోరారు.

ప్రభుత్వ సంస్థల్లో ప్రీపెయిడ్ మీటర్లు

హైదరాబాద్,ఆంధ్రప్రభ: విద్యుత్ వినియోగంలో దుబారాను అరికట్టేందకు తొలిదశగా ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ ప్రీపెయిడ్ మీటర్లను ఏర్పాటు చేస్తున్నట్టు మంత్రి జగదీశ్వర్ రెడ్డి వెల్లడించారు. సుధాకర్ రెడ్డి, ప్రభాకర్ రావు అడిగిన ప్రశ్నలకు మంత్రి బదులిస్తూ రాష్ట్రంలో ఇప్పటివరకూ 3318 ప్రీపెయిడ్ మీటర్లు అమర్చినట్టు తెలిపారు.

శాసనసభ రేపటికి వాయిదా

శాసనసభ సమావేశాలను ఈ నెల 27కు వాయిదా వేశారు. ఆదివారం శాసనసభలో పలు పద్దులపై చర్చ ముగిసిన అనంతరం సభను 27వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ మధుసూదనాచారి ప్రకటించారు. 27వ తేదీ ఉదయం 11 గంటలకు సమావేశాలు ప్రారంభమవుతాయి.

హైదరాబాద్ రోడ్లపైకి ఎలక్ట్రిక్ బస్సులు

సెప్టెంబర్‌లో 40... వచ్చే జనవరికి 60: మంత్రి పి. మహేందర్‌రెడ్డి



హైదరాబాద్,ఆంధప్రభ: ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయి. కాలుష్యాన్ని తగ్గించటంతోపాటు తక్కువ ఖర్చు ద్వారా సంస్థ నష్టాలను తగ్గించుకోవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. రెండు దఫా లుగా మొత్తం వంద బస్సులను ప్రవేశపెట్టనున్నట్టు రవాణాశాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ఆదివారం మండలి ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో వెల్లడించారు. సెప్టెంబర్‌లో తొలిదశగా 40 బస్సులు ప్రవేశ పెడతామని , మలిదశలో జనవరికి 60 బస్సులు ప్రవేశపెడతామన్నారు. వీటిని నడిపే ందుకు సిద్దార్ధ ఇన్ ఫ్రాటెక్ సంస్థ బిడ్ దక్కించుకుందన్నారు. ఏసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఒక సారి చార్జి చేస్తే 4గంటల దాక పనిచేస్తుందన్నారు. 60కి.మి వేగంతో 250 కిమీ దూరం ప్రయాణించవచ్చని మంత్రి మహేదర్ రెడ్డి వెల్లడించారు.

రైతు వారీగా పంటల బీమా



హైదరాబాద్,ఆంధప్రభ: రైతు వారీగా పంటల బీమా అమలు చేయాలని కేంద్రప్రభుత్వానికి నివేదిక పంపినట్టు వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. సుధాకర్ రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిస్తూ యునైటెడ్ ప్యాకేజ్ ఇన్సూరెన్స్ స్కీం అమలులోకి వచ్చిందని వివరించారు. ఈ పథకం వల్ల నష్టపరిహారం చెల్లిపులో పలు మార్పులు చేసినట్టు తెలిపారు. వడగళ్లవాన, నీటి మునక వల్ల పంట నష్టపోతే ఆ రైతుకు బీమా పరిహారం వర్తిస్తుందన్నారు. రాష్ట్రంలో గత ఏడాది బీమా ప్రీమియం సబ్సిడీ కింద రూ.95.98కోట్లు చెల్లించినట్టు మంత్రి పోచారం పేర్కొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి రూ.100కోట్లు

● న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

హైదరాబాద్,ఆంధ్రప్రభ: రాష్ట్రా నికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావు ఇది వరకే ప్రధానమంత్రి నరేంద్రమోడీ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడా చర్చించారని రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెప్పారు. న్యాయశాఖ పద్దుపై జరిగిన చర్చకు మంత్రి సమాధానం ఇచ్చారు. పార్లమెంట్ సభ్యులు కూడా పార్లమెంట్‌లో కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. తాత్కాలికంగా అమరావతిలో హైకోర్టు ఏర్పాటు చేస్తున్నట్లు ఎపి ప్రభుత్వం చెప్పినట్లు పత్రికల్లోనే చూశానని పేర్కొన్నారు. తొందర్లనే రాష్ట్రా నికి ప్రత్యేక హైకోర్టు వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అడ్వకేట్ల సంక్షేమం కోసం ఎక్కడా లేని విధంగా రూ.100 కోట్లతో నిధిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాంపల్లి, సిటీ సివిల్ కోర్టుల్లో మౌలిక సదుపా యాలపై సమీక్షించి నిర్ణయం తీసుకుంటామన్నారు. కుషాయిగూడ స్టేడియం వివాదానికి సంబంధించి అడ్వకేట్ జనరల్‌తో మాట్లాడుతామన్నారు. కొత్త జిల్లాలు భూపాలపల్లి, నిర్మల్, సిరిసిల్లల్లో ఇప్పటికే జిల్లా కోర్టులు ఏర్పాటు చేశామని, త్వరలో మేడ్చల్, పెద్దపల్లిలో కూడా ఏర్పాటు చేస్తామని ఇంద్రకరణ్ రెడ్డి వెల్లడించారు. సింగరేణి వారసత్వ ఉద్యోగాలపై హైకోర్టు స్టే ఉందని, వెకేట్ చేయడంపై ఏజీతో చర్చిస్తామని తెలిపారు.

కేసులు వీగిపోకుండా చూడండి

న్యాయవ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలని, అదే సమయంలోకేసులు వీగిపోకుండా చూడాలని బీజేపీ సభ్యుడు ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ కోరారు. చాలా ప్రభుత్వ కేసులు వీగిపోతు ఒడడం చూస్తుంటే న్యాయసలహాదారులు సరిగా లేరేమోనని అనిపిస్తోందన్నారు. న్యాయ సలహాలు తప్పుదోవ పట్టకుండా చూడాలని కోరారు. మేడ్చల్ కోర్టు ప్రైవేట్ భవనంలో నడుస్తోందని, కోర్టు లకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు.

ఎవరికిబడితే వారికి కేబినెట్ హోదాలు వద్దు

రాష్ట్ర ప్రభుత్వం ఎవరికిబడితే వారికి కేబినెట్ హోదా ఇవ్వడం మానుకోవాలని టీడీపీ సభ్యుడు సండ్ర వెంకటవీరయ్య సూచించారు. గతంలో కేబినెట్ హోదాలు ఇస్తే కోర్టులు కొట్టేసిన విషయాన్ని సండ్ర గుర్తు చేశారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. తెలంగాణకు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుకు చొరవచూపాలని విజ్ఞప్తిచేశారు.



ఎస్సీ, ఎస్టీలకు భద్రత కల్పించండి

ఎస్సీ ,ఎస్టీలకు సంబంధించిన కేసులు కోర్టులకు వెళితే న్యాయసాయం చేయాలని సీపీఎం సభ్యుడు సున్నంరాజయ్య సూచించారు. దళితుల భద్రతకు భరోసా కల్పించాలని కోరారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారం కోసం కొత్త కోర్టులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు.

ప్రత్యేక హైకోర్టు ఏర్పాటు చేయాలి

రాష్ట్రా నికి ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుకు చొరవ చూపాలని టీఆర్ఎస్ సభ్యుడు మత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కోరారు. ప్రస్తుతం న్యాయమూర్తుల నియామకం వల్ల ఎపికి చెందిన వారే ఎక్కువ సంఖ్యలో నియమితులయ్యే అవకాశం ఉందని, దీనివల్ల వచ్చే 30 ఏళ్ల పాటు తెలంగాణకు చెందినవారు న్యాయమూర్తులు, న్యాయాధికారులు అయ్యే అవకాశం లేదన్నారు.

జగమేలే స్వామికి...
జగత్ కల్యాణం నేడే

- రాములోరి కల్యాణానికి సర్వం సిద్ధం
- నేడే శ్రీరామ నవమి.. రేపు మహాపట్టాభిషేకం
- ముత్యాల తలంబ్రాలతో సీఎం కేసీఆర్ రాక



భద్రాచలం, ప్రభన్యూస్: జగమేలే స్వామి జగదభిరాముడి జగత్ కళ్యాణానికి శ్రీరామ దివ్య క్షేత్రం సర్వం సిద్ధమైంది. భద్రాద్రిలో అంగరంగ వైభవంగా జరిగే శ్రీ సీతారాముల కల్యాణానికి దేశ నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలి రావడంతో భక్తులతో కిట కిటలాడుతోంది. సీతారాముల కల్యాణాన్ని వీక్షించేందుకు భక్తులు ఎప్పుడెప్పుడా అని వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. రాములోరి కల్యాణానికి లక్షమంది పైగా భక్తులు వస్తారనే అంచనాతో దేవాదాయశాఖ, వివిధ ప్రభుత్వశాఖల ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కోటి రూపాయల వ్యయంతో చేపట్టిన ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయి. కళ్యాణానికి వచ్చే భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. సీతారాముల కళ్యాణానికి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించాల్సి ఉన్నప్పటికి సీఎం పర్యటన ఇంకా ఖరారు కాలేదు. సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు విస్తృతంగా సాగుతుండటంతో సీఎం పర్యటనపై సీఎంఓ అధికారులు టూర్ షెడ్యూల్‌ను ప్రకటించలేదని తెలుస్తోంది. ఇదిలా ఉండగా గతేడాది జరిగిన సీతారాముల కళ్యాణానికి సీఎం కేసీఆర్ అనారోగ్య కారణాల వల్ల హాజరు కాలేదు. ఈసారి సీతారాముల కల్యాణంలో పాల్గొని భద్రాద్రి అభివృద్ధి కోసం కేటాయించిన రూ.100 కోట్ల అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేస్తారని ప్రచారం సాగింది. సీఎం పర్యటనపై ప్రభుత్వపరంగా ఎటువంటి నిర్ణయం ప్రకటించకపోవడంతో ఇటు అధికార యంత్రాంగంలోనేనా, తెరాస పార్టీ నేతల్లో సందిగ్ధం నెలకొంది. సీఎం పర్యటనపై ఆదివారం రాత్రికి నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయి.

అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణం..

సోమవారం మధ్యాహ్నం గం.12.00లకు సాంప్రదాయం ప్రకారం అభిజిత్ లగ్నంలో వైభవంగా జరిగే కళ్యాణానికి జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మిథిలా స్టేడియం శిల్పకళ శోభితమై లోక కళ్యాణానికి సిద్ధమైంది. దేశ నలుమూలలనుంచి ఇప్పటికే భారీగా భక్తులు తరలిరావడంతో భద్రాద్రి జన సంద్రంగా మారింది. సరికొత్త రంగులతో భద్రాద్రి పట్టణానికి నవ్యకళ వచ్చింది. ఎండలు మండుతున్నా లెక్కచేయకుండా సీతారాముల కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తకోటి ఇక్కడకు చేరుకుంటుంది. అదేవిధంగా మంగళవారం జరిగే శ్రీరామ మహాపట్టాభిషేకానికి రాష్ట్ర గవర్నర్ ఇఎల్ నర్సింహన్ దంపతులు పట్టు వస్త్రాలతో హాజరు కానున్నారు.

నిఘా నీడలో భద్రాద్రి

సరిహద్దు ప్రాంతాల్లో మావోయిస్టుల కార్యకలాపాలు విస్తృతంగా సాగుతుండటంతో జిల్లా పోలీస్ యంత్రాంగం పుణ్యక్షేత్రమైన భద్రాద్రిని పోలీసు దిగ్బంధంలోకి తీసుకున్నారు. పట్టణాన్ని జల్లెడ పడుతూ కొత్త వ్యక్తుల సమాచారాన్ని రాబడుతున్నారు. ఇటీవల మావోయిస్టులు, పోలీసుల మధ్య జరిగిన ఎదురు కాల్పులు, ఎన్‌కౌంటర్ నేపథ్యంలో పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.

రాజన్న సన్నిధిలో.. నేత్రపర్వంగా సీతారాముల కల్యాణం



వేములవాడ, ప్రభ న్యూస్: తెలంగాణలో అతిపెద్ద దేవాలయంగా వెలుగొందుతున్న సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం ఆదివారం కన్నులపండుగగా జరిగింది. ఆలయ ఈవో దూస రాజేశ్వర్, నగరపంచాయతీ వైస్‌ఛైర్మన్ నామాల ఉమ, వైస్‌ఛైర్మన్ ప్రతాప రామకృష్ణలు సీతారాముల స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కాగా ఆలయ ఆస్థాన అర్చకులు గోపన్నగారి శంకరయ్య ఆధ్వర్యంలో ఆచార్య దంపతులు మురగంటి గిరిధరాచార్యులు-మాధవి దంపతులు స్వామివారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ నగర పంచాయతీ వైస్‌ఛైర్మన్ నామాల ఉమ, డీఈఓ శ్యామ్ ప్రసాద్‌లాల్, ఆలయ ఈవో దూస రాజేశ్వర్, ఏఈవోలు గౌరీనాథ్, హరికిషన్, ఉమారాణి, పీఆర్వో చంద్రశేఖర్, ఏపీఆర్వో నర్సయ్య యాదవ్, పర్యవేక్షకులు నటరాజ్, నవీన్ మూర్తితో పాటు తదితరులు ఉన్నారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, రాష్ట్ర బీజేపీ నాయకులు ఆది శ్రీనివాస్, సెస్ డైరెక్టర్ రామ తీర్థపు రాజు, నాయకులు ఎర్రం మహేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి, ముద్రకోల వెంకటేశం, కూరగాయల శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా ధ్వజారోహణం

- సకల దేవతలకు ఆహ్వానం
- ఏకశిలానగరికి నవమి శోభ
- తరలివచ్చిన మంత్రులు, ప్రముఖులు
- భక్తులతో పోటెత్తిన ఒంటిమిట్ట కోదండరామాలయం



కడప, ప్రభన్యూస్ బ్యూరో: ఏకశిలా నగరి నవమి శోభను సంతరించుకుంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా కడప జిల్లా ఒంటిమిట్టలోని శ్రీ కోదండ రామాలయంలో ఆదివారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. తిరుమల-తిరుపతి దేవస్థాన పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించి సకల దేవతలకు ఆహ్వానం పంపారు. బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే దేవతామూర్తులను ఆశీర్వదించాలని సంకల్పంతో ఈ ధ్వజారోహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఒంటిమిట్ట కోదండ రామాలయం విద్యుత్ కాంతులు, భక్తుల రామనామ జపంతో ఒంటిమిట్ట జగద భిరాముని కోవెలలో శ్రీరామ నవమి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. వేకువజామునే ఏకశిలపై వెలసిన సీతారామ లక్ష్మణ సమేత మూల వరులకు వేదపండితులు పంచామృతాలతో అభిషేకించి నూతన పట్టు వస్త్రాలు, పుష్పాల కరణలు, వేదమంత్రోచ్చరణలు మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా నుంచే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది భక్తులు తరలి రావడంతో కోవెల భక్తజన సంద్రంగా మారింది.


సమస్త దేవతలకు ఆహ్వానం పలికే ధ్వజారోహణం

రాములోరి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం ఉదయం 9.03 గంటల నుండి ధ్వజారోహణ కార్యక్రమాన్ని కన్నులపండుగగా జరిగింది. ధ్వజస్తంభానికి పసుపు, కుంకుమ, తేనె, నూనె, బంకను ప్రాణ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకుల ఆధ్వర్యంలో వేదపండితులు ధ్వజస్తంభానికి నూతన వస్త్రం చుట్టి గరుడాళ్వారును ఆహ్వానించారు.

వాల్మీకి రచించిన శ్రీమద్రామాయణానిదే
కావ్యాల్లో అగ్రస్థానం

శ్రీ సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల చరిత్రను, వీరు ఆచరించిన ధర్మాలను అన్ని లోకాలకూ శాశ్వతంగా చెప్పేందుకు, శత కోటి గ్రంథాత్మకమైన ప్రబంధంగా, ఓ బృహత్ గ్రంథాన్ని రచించి నారదుడికి, ఇతర మహర్షులకు ఉపదేశించాడు బ్రహ్మదేవుడు. అంతటితో ఆగకుండా భూలోక వాసుల కోసం శ్రీరామ భక్తుడైన వాల్మీకికి ఉపదేశించమని నారదుడిని ఆదేశించాడు. వాల్మీకి రచించిన రామాయణం బ్రహ్మ ప్రేరేపించినదే.

వాల్మీకి సంస్కృతంలో రచించిన శ్రీమద్రామాయణం కావ్యాలలో అగ్రస్థానంలో నిలిచింది. శ్రీమద్రా



మాయణంలో నాయిక సాక్షాత్తు శ్రీదేవైన సీతాదేవి. నాయకుడు మహావిష్ణువైన శ్రీరామచంద్రమూర్తి. వీరిరువురు త్రేతాయుగంలో దుష్ట శిక్షణ-శిష్ట రక్షణ చేసి, ధర్మ సంస్థాపన చేసేందుకు అవతరించారు. ఇహ-పర సాధకంబులైన "స్వధర్మాలలో, స్త్రీ ధర్మం సీతని, పురుష ధర్మం శ్రీరామచంద్రమూర్తని లోకానికుపదేశించాడు వాల్మీకి.

శ్రీరామచంద్రుడు బాలుడుగా ఉన్నప్పుడు జరిగిన సంగతులు తెలిపేది "బాల కాండ". ఇందులోనే సీతాకల్యాణ ఘట్టం అత్యంత మనోహరంగా రాసారు వాల్మీకి కవి. "కాండం" అంటే జలం... అంటే నీరు. శ్రీ రామాయణం మహార్ణవంగా చెప్పడంవల్ల, అందులోని జలం కాండమన్నారు. శ్రీ రామాయణం లోని బాలకాండలో శ్రీరామచంద్రమూర్తైన విష్ణువే "జగజ్జనన కారణభూతుడు" అని బోధపడుతుంది. జననం మొదలు ఇరవై అయిదు ఏళ్లు వచ్చేవరకూ రాముడు చేసిన చర్యలు ఈ కాండలో వున్నాయి. పన్నెండో ఏట పెళ్లయినప్పటి నుంచి పట్టాభిషేకం ప్రయత్నం జరిగే వరకు చెప్పుకోదగ్గ విశేషం ఏమీలేదు. బాలకాండ వృత్తాంతమంతా 12 సంవత్సరాల కాలంలో జరిగింది.

రామాయణ రచనకు పూనుకున్న వాల్మీకి మహర్షి, భగవద్విషయాన్ని బోధించే యోగ్యతలున్న గురువు దొరకలేదనే నిర్వేదంతో శుష్కించి, తన ఆశ్రమానికి వచ్చిన నారదుడికి సాష్టాంగ నమస్కారం చేసి: "గుణవంతుడు, అతివీర్యవంతుడు, ధర్మజ్ఞుడు, కృతజ్ఞుడు, సత్యశీలుడు, సమర్థుడు, నిశ్చలసంకల్పుడు, సదాచారం మీరనివాడు, సమస్త ప్రాణులకు మేలు చేయాలన్న కోరిక ఉన్నవాడు, విద్వాంసుడు, ప్రియదర్శనుడు, ఆత్మవంతుడు, కోపాన్ని స్వాధీనంలో ఉంచుకున్నవాడు, ఆశ్చర్యకరమైన కాంతిగలవాడు, అసూయ లేనివాడు, రణరంగంలో దేవదానవులను గడగడలాడించ గలవాడు ఎవరైనా వున్నారా ఈ భూలోకంలో?" అని పదహారు ప్రశ్నలు వేస్తాడు. వాస్తవానికి ఈ గుణాలన్నీ వున్నవాడు శ్రీరామచంద్రుడే! అందుకే ఆయన చరిత్రను మనకందించాడు వాల్మీకి మహర్షి.

బాలకాండలో శ్రీ మహావిష్ణువు భూమిపై అవతరించాల్సిన కారణం, అయోధ్యకాండలో స్థితి కారణం, అరణ్యకాండలో మోక్షమిచ్చే అధికారం, కిష్కింధకాండలో గుణసంపత్తి, సుందరకాండలో సర్వ సంహారశక్తి, యుద్ధకాండలో వేదాంత వేద్యత్వం, ఉత్తర కాండలో సృష్టికి హేతువు లాంటి విషయాలను చెప్పడం జరిగింది. రామాయణంలో చెప్పబడిన పరతత్వం శ్రీరామచంద్రమూర్తిగా అవతరించిన విష్ణువేనని స్పష్టమవుతుంది.

ఇటువంటి పరతత్వాన్ని స్థాపించి, పరమాత్మ అనుభవించే ఉపాయం శరణాగతని అర్థం చేసుకోవాలి. శరణాగతికి ముఖ్య ఫలం, భగవత్ సన్నిధానంలో చేరి, భగవంతుడికి సేవ చేయడమే. శరణాగతికి

> రామావతారం పూర్ణావతారమే. అంటే ప్రకృతి సంసర్గం లేదు. శరీరం అప్రాకృతం. ప్రకృతి గుణాలు ఆయన్ను బాధించవు. రామచంద్రమూర్తి శోకించాడని వాల్మీకి రాసిందీ అసత్యం కాదు. నిజంగానే శోకం కలిగిందాయనకు. అయితే శోకం కలిగింది తన కొచ్చిన కష్టానికి కాదు. తమకు దుఃఖాలొచ్చాయని మనుష్యులు దుఃఖిస్తారు. తనకై, తన ఆప్తులకు దుఃఖం కలిగింది కదానని, తన మూలాన వీరికింత దుఃఖం ప్రాప్తించింది కదానని, వారి దుఃఖాన్ని ఆపాల్సిన తానే వారి దుఃఖానికి కారణమయ్యానని మాత్రమే రాముడు శోకించాడు. అలానే, సీతాదేవి విషయంలోనూ దుఃఖించాడు శ్రీరాముడు. తనను నమ్మి అడవులకు వచ్చిన సీతను, రాక్షసుడు ఎత్తుకుపోతే, తనను వదిలిన బాధతో, ఆమెకెంత దుఃఖం కలిగిందని రామచంద్రమూర్తి దుఃఖించాడు. వియోగంవల్ల తమకు కలిగిన నష్టానికి దుఃఖించే వాళ్లు మనుష్యులు. జీవులకు కలిగిన నష్టానికి దుఃఖించేవాడు భగవంతుడు. శ్రీరామ చరిత్ర అంటే మహాపురుష చరిత్రే. అందుకే దీనివలన ఎన్నో లాభాలున్నాయన్న భావన బాలకాండ మొదటి పద్యంలోనే వివరించబడింది.

పురుషకారం అవశ్యం. పురుషకారానికి కావాల్సిన ముఖ్య గుణం శరణాగతుడి పట్ల దయ. రామాయణంలో పురుషకారం ప్రధానమైంది. శరణాగతుని అనుష్టించు అధికారికి శేషత్వం పారతంత్ర్యం స్వరూపం. భరతుడి చర్య వలన పారతంత్ర్యం స్పష్టంగా కనిపిస్తుంది. శత్రుఘ్నుడి చర్యలు భాగవత పారతంత్ర్యాన్ని తెలియ చేస్తుంది. మనం సదా జపం చేయాల్సింది రామాయణమే.

శ్రీ రామాయణం, భారతం, భాగవతం అద్వితీయమైన గీర్వాణ భాషా గ్రంథాలు. ఈ మూడింటిలో ఆద్యమైంది శ్రీ రామాయణ కావ్యం. కావ్యాలలోకెల్లా ప్రథమంగా ఉత్పన్నమైంది కావడం తో ఆదికావ్యమైంది. రామాయణాన్ని చక్కగా తెలిసినవారు-అర్థం చేసుకోగలిగిన వారు మాత్రమే లోకానికి అందరి విషయాలను వివరించ సమర్థులు. అందరికీ అది సాధ్యమయ్యేది కాదు. "శ్రీరామాయణం" అంటే, లక్ష్మీరమణుడైన శ్రీమన్నారాయణుడి మాయా మానుషావతారమైన శ్రీరామ చరిత్రనీ, శ్రీలక్ష్మీదేవి అవతారమైన సీతాదేవి చరిత్రనీ అర్థం. సీతాదేవి మహాత్మ్యాన్ని విశేషించి చెప్పడంవల్ల వాల్మీకి మహర్షే, శ్రీరామాయణాన్ని "సీతాయాశ్చరితం మహత్తు" అని వెల్లడి చేశాడు. శ్రీరామచంద్రుడు మనుష్య డివలె నటిస్తుంటే, వాల్మీకేమో వాస్తవార్థం చెప్తూ, ఆయన సాక్షాత్తు భగవంతుడే అంటాడు.

రాముడి చర్యల ద్వారా, రాముడి వాక్కుల ద్వారా తాను చెప్పదల్చుకున్న దాన్ని సిద్ధాంతీకరించాడు వాల్మీకి. శ్రీరాముడు భగవంతుడేనన్న అర్థం, హారంలోని సూత్రం లాగా, రామాయణంలోని ఏడు కాండల్లోనూ వ్యాపించి వుంది. రామాయణాన్ని చదివేవారందరు, ఈ అర్థాన్ని మనస్సులో పెట్టుకొని, ఇందులోని ప్రతి అంశాన్ని- ప్రతి వాక్యాన్ని హెచ్చరికతో శోధించాలి. ఇలా ఆసక్తిగా శోధించిన వారికి, పరీక్షించిన వారికి మాత్రమే, వాల్మీకి రామాయణం లోని గొప్పదనం తెలుస్తుంది.

వాల్మీకి రామాయణంలోని పాత్రలు- పాత్రధారుల వాక్కులు, ఆయా పాత్రల చిత్తవృత్తి గుణాలను తెలియచేసేవిగా, సందర్భోచితంగా, వారున్న అప్పటి స్థితికి అర్హమైనవిగా వుంటాయి. పాత్ర గుణ మహాత్మ్యానికి అసంగతమైన వాక్యాలు ఆయా పాత్రల నోటి నుంచి వెలువడవు. శ్రీరాముడు భగవంతుడన్న అభిప్రాయం వాల్మీకి పదే పదే చెప్పుకుంటూ పోయాడు రామాయణంలో. వాల్మీకి రామాయణమనే "కలశార్ణవం"లో రత్నాలను వెదికే వారు, మొట్టమొదటగా తెలుసుకోవాల్సింది వాల్మీకి శైలి-విధానం. అది తెలుసుకోలేక వెతకడం మొదలు పెట్టితే, చీకట్లో తారాడినట్లే. ఒక విషయం గురించి చెప్పాల్సిందంతా ఒకచోట చెప్పడు. కొన్ని సందర్భాలలో ఆ విషయానికి సంబంధించిన ప్రస్తావనే వుండదు. అదే విషయం మరెక్కడో సూచన ప్రాయంగా వుండొచ్చు. ఒక్కోసారి విపులంగా విశదీకరించబడి వుండొచ్చు. ఆయన చేసిన వర్ణనలను బట్టి, ప్రయోగించిన పదజాలాన్ని బట్టి, పాఠకులు ఊహించుకోవచ్చు.

వాల్మీకి (ఆంధ్ర వాల్మీకి) రామాయణం "ధ్వని కావ్యం". కావ్యానికి ప్రధానమైంది ధ్వని. కావ్యానికి ప్రాణం ధ్వని. ధ్వని లేని కావ్యం శవంతో సమానం. రామాయణంలో ధ్వని విశేషంగా వుంది. కావ్యమంతా ధ్వన్యర్థం వుండడమే కాకుండా, పలు శ్లోకాలకు విడిగా ధ్వన్యర్థం వుంది. శ్రీమద్రామాయణం గొప్ప ధర్మశాస్త్రం. ఇందులో సర్వ విధాలైన, అన్ని రకాల ధర్మాల గురించి వివరంగా చెప్పబడింది. రాజ ధర్మం, ప్రజా ధర్మం, పతి ధర్మం, సతీ ధర్మం, భ్రాత ధర్మం, పుత్ర ధర్మం, భృత్యు ధర్మం, మిత్రధర్మం లాంటి అన్ని ధర్మాలను గురించి చక్కగా తెలుపబడి వుంది. లాభ-లోభపక్షపాత బుద్ధి లేకుండా, న్యాయం మీదే దృష్టి నిలిపి వాదించే న్యాయవాది ధర్మం కూడా చెప్పబడింది. వీటితో పాటు కథా సందర్భాను సారంగా, అంతరాంతరాలలో ఎన్నో నీతులు చెప్పబడ్డాయి.

రామ లక్ష్మణ భరత శత్రుఘ్నుల చర్యల వలన భ్రాత ధర్మం, సుగ్రీవుడి చర్యల వలన మిత్ర ధర్మం, హనుమంతుడి చర్యల వలన భృత్యు ధర్మం తెలియ చేయబడ్డాయి రామాయణంలో. రామాయణంలో సకల ధర్మాలు ఉన్నాయి. ఇందులో వున్న ధర్మాలే మిగిలిన అన్ని గ్రంథాలలోనూ కనబడతాయి. ఇందులో లేని ధర్మాలు మరింకేదాంట్లోను కనిపించవు.

ఇలా వాల్మీకి రామాయణంలో ఒకటి కాదు... వందల... వేల రకాల వ్యావహారిక, ప్రాపంచిక, ధర్మ, అర్థ, కామ, మోక్ష సంబంధమైన అనేకానేక విషయాలు వుండడం వల్ల దానిని మించిన గ్రంథం మరోటి లేదని అంటారు.

(ఆంధ్రవాల్మీకి వావిలికొలను సుబ్బారావు రచించిన ఆంధ్రవాల్మీకి రామాయణం ఆధారంగా)

-వనం జ్వాలా నరసింహారావు



కృష్ణగళంలో శ్రీరామ గానం
ఈ సోదర ద్వయం సర్వస్వం రాముడే

> **ఇద్దరు యువకులు.. ఒకరి వయసు 26, మరొకరి వయసు 21. ఈ వయసులో వారు చేయాల్సిందేమిటి? ఆధునిక ప్రపంచంలో ఉన్న సౌకర్యాలను హాయిగా అను భవిస్తూ.. ఉద్యోగం చేసుకుంటూ గడిపేయాలి.. కదా.. కానీ వీరిద్దరూ భిన్నం. వారి ఆలోచనలూ మరింత విభిన్నం. వారికి అంతా రామమయం.. జగమంతా రామ మయం. నోరు తెరిస్తే రామ శబ్దం తప్ప మరో మాట వినపడదు. రాముడి మాదిరి గానే పరుష పదజాలం వినిపించదు. లేత కొబ్బరి నీళ్ళు తాగుతున్న భావన వారి మాటలు వింటే కనిపిస్తుంది. అను భవైకవేద్యమవుతుంది. నిత్యం రామ కథా గానమే వారి లక్ష్యం. రామా! నిన్ను మించి మాకేమీ వద్దయ్యా అంటున్న ఈ సోదర ద్వయంతో శ్రీరామనవమి సందర్భంగా ఆంధ్రప్రభ ప్రత్యేక సంభాషణ.**

కృష్ణాదిత్య, కృష్ణ శశాంక ఇద్దరూ అన్నదమ్ములు. ఎం.టెక్, బీ.టెక్ చదివారు. చదువును బట్టి వారిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లని అనేసుకుంటాం కదా. నిజమే అదే ఉద్యోగాలు చేస్తున్నారు. కానీ వారి ప్రవృత్తి మాత్రం పూర్తిగా భిన్నం. రామ కథాగానంతో వారు తరిస్తున్నారు. చక్కని కంఠంతో రాగయుక్తంగా వారు కథను వినిపిస్తుంటే ప్రేక్షకులు మైమరిచిపోతారు. రాముడు కళ్లెదుట నిలిచాడా అనుకుంటారు. చిన్ననాటనే ఇంత భక్తిభావాన్ని పుణికిపుచ్చుకున్న ఆదిత్య ద్వయానికి అభినవ లవకుశులుగా పేరొచ్చింది. ఎవరైనా పిలిచి రామకథను గానం చేయండయ్యా అంటే వారికి అదే మహద్భాగ్యం. ఆ ముంగిట వాలి గానామృతాన్ని వినిపిస్తారు. సోదరులిద్దరిలో ఒకరైన కృష్ణాదిత్య రెండువేల కీర్తనలను కూడా రచించారు.

చిన్ననాటి నుంచి ఎక్కువగా త్యాగరాజు సంకీర్తనలు నేర్చుకున్నారు. ఆ క్రమంలో సహజంగానే రాముల వారిపై భక్తి ఏర్పడింది, ఎందరో ఋషితుల్యులైన రచయితలు రచించిన శ్రీ రామాయణాన్ని చదివారు. ఈ సందర్భంలో తమకు ఎన్నో రహస్యాలు తెలిసాయనీ, అద్భుతాలు గోచరించాయనీ కృష్ణాదిత్య అంటున్నారు. ఒకానొక సమయంలో, లఘు రామాయణాన్ని అప్రయత్నంగా రచించారు. అక్కడ నుండి ఆ సాహితీ ధార ధారాళంగా ప్రవహిస్తూనే ఉంది. ఎన్నో విధాలుగా వివిధ ప్రక్రియలలో శ్రీ రామాయణాన్ని రచించారు, రచనలన్నింటికీ స్వయంగా సంగీతాన్ని సమకూర్చుకుని, పాడటం మొదలు పెట్టారు. అప్పుడే శ్రీరామ కథా గానానికి అక్కడే బీజం పడింది.



తొలుత ఇష్టంతో ఎంచుకున్న కథాంశం శ్రీ రామచరిత్రే అయినప్పటికీ క్రమంగా సనాతన వాఙ్మయంపై ఉన్న ఆసక్తితో వేదాధ్యయనం, శాస్త్ర సమాలోచనం, పురాణ పఠనం ప్రారంభించారు. భాగవతం మొదలు ఎన్నో పురాణాలను, వేద శాస్త్రాలలోని గంభీర విషయాలను అలతి అలతి పదాలతో పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో రచించడం ప్రారంభించారు. ఆ రచనా ప్రవాహం నిరంతరం కొనసాగుతూనే వుంది. వాటికి తోడు, వచన రూపంలో కూడా పిల్లల రామాయణం, సుందరకాండ, వేంకటేశ వైభవం రాశారు. ఇప్పటి వరకు ఎన్నో వేదికలపై 500లకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. ఢిల్లీలోని ఏపీ భవన్, భువనేశ్వర్‌లోని ఆంధ్రా కల్చరల్ అసోసియేషన్ లో మా గానాన్ని వినిపించే అదృష్టం కలగడాన్ని ఎప్పటికీ మరిచిపోలేమంటున్నారు. పిలిచిన ప్రతి చోటకీ వెళ్ళి సంకీర్తనలు పాడటం, భగవత్ కథలను ప్రవచన రూపంలో అందిస్తున్నారు. రామాయణం పాడటమే ఒక మధురానుభూతైతే, ఆ కథాగాన సమయంలో అక్కడి వారు మాపై కురిపించే అనురాగం, ఆప్యాయతలను ఆస్వాదించటం మరో దివ్యానుభూతని వినయంగా చెబుతున్నారు కృష్ణద్వయం. ఎందరో తల్లులు మమ్మల్ని వారి పిల్లలుగా భావించి ఆదరిస్తుంటారనీ, మా సమ వయస్కులెందరో మమ్మల్ని వారి తోబుట్టువులుగా అభిమానిస్తుంటారనీ తెలుపుతున్నారు. అంతమంది ప్రేమను పొందటం కంటే అదృష్టం మరొకటి వుంటుందా అంటున్నారు. ఒక కచేరీతోనే పరిచయమైన వారు ఇప్పటికీ వారి తోటే ప్రయాణిస్తున్నారు. యువతీ యువకులతో కలిసి "శ్రీరామ దండు"పేరుతో ఒకసంస్థను స్థాపించారు, ఆ సంస్థ ద్వారా అటు సమాజ సేవ, ఇటు ధార్మికసేవ రెండూ చేస్తున్నారు, శ్రీరామచంద్రమూర్తి నెలకొల్పిన శ్రీరామరాజ్యాన్ని తిరిగి వ్యవస్థాపితం కావాలనే పరమాశయంతో వారు పనిచేస్తున్నారు. సింధువులో కనీసం బిందువు వంతుగానైన పాటుబడాలనేదే తమ ప్రయత్నమని ఈ సోదర ద్వయం చెబుతున్నారు. రామచంద్రుణ్ణి పరిపూర్ణంగా నమ్ముకున్నాం.. ఆయన కథను నిరంతరం ఉపాసిస్తున్నాం.. త్యాగరాజాది భక్తాగ్రేసరులు నడచి తరించిన రాజమార్గాన్నే అనుసరిస్తున్నాం.. మా హృదయాలలో అప్రతిహతంగా వెలిగే ఆత్మజ్యోతి ఆ శ్రీరాముడే అయినప్పుడు మనో నేత్రానికి ఆయన దర్శనం దొరకని రోజు ఉండదని పేర్కొన్నారు. ఆయన కారుణ్యాన్ని అనుభవించని క్షణముండదు మాకు.. ఆయన కథను పాడుతున్నప్పుడు గొంతు గద్గదమవ్వకుండా ఉండదు, కనులు ఆనంద భాష్పాలను వర్షించకుండా ఉండవని తన్మయత్వంతో చెప్పారు.

అభినవ లవకుశులు. ప్రతి అణువు లోను స్వామి తత్త్వాన్ని, స్వామి రూపాన్ని చూడటానికి మాకిది చాలని వినమ్రంగా అంటున్నారు. తమ గానం నాదోపాసనగా మారి, రచన శబ్ద బ్రహ్మోపాసనగా పరిణమించి, పరమాత్మను చేరుకునేందుకు మార్గ దర్శకం కావాలనేదే తమ అభిలాషన్నారు.

'నారుద్రో రుద్రమర్చయేత్' అన్నట్టుగా, రాముడిని అనుసరించని వాడు, రామ కథను పరిపూర్ణంగా అనుభవించి పాడలేడని స్పష్టంచేస్తున్నారు. సుగుణాలన్నింటిని ఒక్కచోట రాశి పోస్తే అతడే రాముడు, అటువంటి మర్యాద పురుషోత్తముని లక్షణాలను కనీసం కొన్నైనా ఆచరణలోకి తెచ్చుకోలేకపోతే అంత కంటే దోషం మరొకటి ఉండదన్నారు. సత్యాన్నీ, ధర్మాన్ని పదికాలాల పాటు నిలపటానికే వాల్మీకి మహాముని రామాయణ రచనకు పూనుకున్నారని చెప్పారు. రామాయణం పాడటంలో తమకు లవకుశులు ఆదర్శమైతే, బతుకును చక్కదిద్దుకోవటంలో ఆ రామలక్ష్మణులే తమకు ఆదర్శమని తెలిపారు. చాలా మంది "రాముడు సాక్షాత్తు నారాయణుడు కాబట్టి అలా ధర్మాన్ని పాటించగలిగాడు, మామూలు మనుషులు అలా చేయలేరని" అంటూ ఉంటారనీ, వారి వాదన అసత్యమనీ చెప్పారు. త్రేతాయుగంలో మానవుల పట్ల వున్న చిన్న చూపును తొలగించి, మానవ జాతి కీర్తిని ఇనుమడింప జేయాలని రాముడు పడిన తపన అంతా ఇంతా కాదన్నారు. శివుడే వచ్చి చెప్పినా, తాను కేవలం నరుడిననే అన్నాడు తప్ప, నారాయణుడనని ఎన్నడూ ఒప్పుకోలేదన్నారు. సకల ధర్మాలను పరిపూర్ణంగా పాటించిన పురుషోత్తముడు శ్రీరాముడు, ఆ రామతత్త్వమే నేటి మానవజాతి అందిపుచ్చుకోవాలని సూచించారు. మనం ప్రయత్నిస్తే సమాజంలో అనేక ఘోరాలను అడ్డుకోవచ్చన్నారు.

రాముడిపై సంకీర్తన రచించని రోజు మాకుండదు, 'దిన దిన రామాయణం' పేరిట కొంతకాలం దీక్షగా శ్రీరామాయణ కథను ఒక్కో సంకీర్తనలో రాశాం, కొన్నిసార్లు రామతత్త్వంతో రామాయణాన్ని ముడిపెట్టాం. మరికొన్ని సార్లు రామ భక్తులతోనూ, రామనామంతోనూ రామాయణాన్ని అనుసంధానించాం, రాముణ్ణి నిరంతరం స్మరణలో నిలుపుకోవటానికి చేసిన మరో ప్రయత్నమే "సీస రామాయణ". మొత్తం వేయి సీస పద్యాలలో రామాయణాన్ని రచించాలని సంకల్పించుకుని కొంతవరకు పూర్తి చేశాం. అంటూ తమ పనులను గురించి వివరించారు. పిల్లల కోసం ప్రత్యేకంగా నీతిని, హాస్యాన్ని మేళవించి వచన రూపంలో చిట్టి రామాయణాన్ని రచించారు. 42 చరణాలతో మండల రామాయణం రాశామన్నారు. సప్త తాళాల్లో చేసిన వినూత్న ప్రక్రియ "లఘు రామాయణం", ఈ ప్రయత్నం ఎందరో పండితుల మన్ననలను అందుకుంది. పిల్లల కోసం పాటల రూపంలో "బాల రామాయణం", పండిత పామరులకు సైతం ప్రీతిని కలిగించేలా "శ్రీమహారామాయణం" రాశామని కృష్ణాదిత్య వివరించారు. నామ సంకీర్తన, తత్త్వ సంకీర్తన, జానపద సంకీర్తన ఇలా ప్రక్రియ ఏదైన రాముడు అందులో సునాయాసంగా ఒదిగి పోతనీ తెలిపారు. ఆయనంతటి సౌజన్యమూర్తి గనుకనే ఇన్ని వందల సంకీర్తనలు రచించగలిగామని భక్తిపూర్వకంగా చెప్పారు. కృష్ణాదిత్య, కృష్ణ శశాంకల ప్రదర్శనలు తిలకించిన సామవేదం షణ్ముఖ శర్మ, చిన జియర్ స్వామి, అహోబిల మఠాధిపతి, కళాతపస్వి కె. విశ్వనాథ్, చాగంటి కోటేశ్వరరావు, పరిపూర్ణానంద స్వామి, తదితర ప్రముఖులు వారిపై ప్రశంసల వర్షం కురిపించారు. తమకు రామానుభూతిని కలిగించారని సామవేదం వారిని ఆశీర్వదించారు. మీ గొంతుల్లో అమృతభాండముంది.. చిన్న పదాల్లో లోతైన భావాన్ని ఎలా పొందుపరచగలిగారంటూ చినజియర్ ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. అనుభూతి చెందితే తప్ప భావగాంభీర్యత సాధ్యం కాదు.. భగవదనుగ్రహాన్ని పరిపూర్ణంగా పొంది.. కృష్ణ ద్వయం ఇలాగే పాడుతుండాలని కళాతపస్వి కె. విశ్వనాథ్ వారికి ఆశీస్సులందించారు. రాబోయే తరాల వారికి ఆర్ష ధర్మాన్ని తేటగా సంకీర్తన స్వరూపంలో అందిస్తూ పది కాలాల పాటు వర్ధిల్లండంటూ చాగంటి ఆకాంక్షించారు. కృష్ణ ద్వయం గొంతులో నిశ్చలత, పాటలో నిబద్ధత ఉన్నాయని పరిపూర్ణానంద స్వామి అభిప్రాయ పడ్డారు. తొలిపలుకు అమ్మా అయినట్టూ కృష్ణాదిత్య తొలి రచన అమ్మవారిపైనే చేశారు. "లలితా స్తోత్ర రత్నావళి" అని లలిత సహస్రాన్ని అచ్చ తెలుగు పదాలలో పాటల రూపంలో రాశారు. సంకీర్తన అంశంలో అన్నమాచార్యుల వారికి ఏకలవ్య శిష్యులమనీ, భక్తి విషయంలో త్యాగరాజు మొదలుకొని తులసీదాసు వరకూ ఎందరో తమకు ఆరాధ్యులని వినమ్రంగా ప్రకటించుకుంటున్నారు.

-సుబ్రహ్మణ్యం వియస్ కూచిమంచి



మహేష్‌బాబు


భరత్ అను నేను హామీ ఇస్తున్నా..

విరచిస్తా నేడే నవశకం...నినదిస్తా నిత్యం జనహితం...నలుపెరుగని సేవే అభిమతం...కష్టం ఏదైనా సమ్మతం...భరత్ అనే నేను హామీ ఇస్తున్నాను...బాధ్యుడ్నై ఉంటాను. ఆఫ్ ద పీపుల్...బై ద పీపుల్, ఫర్ ద పీపుల్ ప్రతినిధిగా..దిస్ ఈజ్ మి... అనే సాహిత్యంతో కూడిన ` భరత్ అనే నేను చిత్రంలోని మొదటి పాటను ఆదివారం ఉదయం విడుదలచేశారు. రామజోగయ్యశాస్త్రి రాసిన ఈ పాటకు దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని సమకూర్చారు. డేవిడ్ సైమన్ ఆలపించారు. మహేష్‌బాబు, కైరా అద్వాని నాయకానాయికలుగా కొరటాల శివ దర్శకత్వంలో డి.వి.వి. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై డి.వి.వి.దానయ్య నిర్మిస్తున్న ఈ చిత్రం ఫస్ట్‌లుక్, విజన్ ఆఫ్ భరత్ టీజర్‌లకు విశేషమైన స్పందన లభించిందని నిర్మాత తెలిపారు. ఏప్రిల్ 20న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమాను విడుదల చేస్తున్నామని ఆయన చెప్పారు. ఆదివారం విడుదలచేసిన మొదటి పాటతో సినిమాపై ప్రేక్షకాభిమానుల్లో అంచనాలు రెట్టింపు అయ్యాయని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రంలోని ఇతర పాత్రల్లో శరత్‌కుమార్, ప్రకాష్‌రాజ్, దేవరాజ్, పోసాని తదితరులు తారాగణం. ఈ చిత్రానికి దేవిశ్రీప్రసాద్ సంగీతాన్ని సమకూరుస్తుండగా, రవి కె.చంద్రన్, ఎస్.తిరునవుక్కరసు ఛాయాగ్రహణాన్ని, ఎడిటింగ్‌ను శ్రీకర్‌ప్రసాద్ అందిస్తున్నారు.



నితిన్ మాటల్లో నాపై ప్రేమ కనిపించింది

- పవన్ కళ్యాణ్



తన సినిమాలు చూసి స్ఫూర్తి పొంది ఐఐటీ చదువులు చదువుకున్న వారు ఉన్నారని, సినిమాల్లోకి వచ్చిన వాళ్లు ఉన్నారని పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్ అన్నారు. నితిన్, మేఘా ఆకాష్ జంటగా దర్శకుడు కృష్ణచైతన్య రూపొందించిన ఛల్ మోహనరంగా సినిమా ప్రీ రిలీజ్ కార్యక్రమానికి పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ చిత్రానికి పవన్ నిర్మాతగా వ్యవహరిస్తుండటం విశేషం. శ్రేష్ట్ మూవీస్ నిర్మిస్తున్న ఛల్ మోహనరంగా చిత్రానికి దర్శకుడు త్రివిక్రమ్ మరో నిర్మాతగా ఉన్నారు. వినోదాత్మక ప్రేమ కథా చిత్రంగా తెరకెక్కిన ఛల్ మోహనరంగా ఏప్రిల్ 5న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో చిత్ర ప్రీ రిలీజ్ కార్యక్రమాన్ని హైదరాబాద్ హెచ్ఐసీసీ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ....నా సినిమాల స్ఫూర్తి చాలా మందిపై ఉంది. ఆ స్ఫూర్తి వాళ్లను వివిధ రంగాల్లో స్థిరపడేలా చేసింది. నితిన్‌కు నేనంటే చాలా అభిమానం. నాకు విజయవంతమైన సినిమాలు లేనప్పుడు వచ్చి తన ఇష్క్ సినిమా ఆడియోకు అతిథిగా రమ్మని ఆహ్వానించాడు. అతని మాటల్లో నాపై ప్రేమ, అభిమానం కనిపించాయి. ప్రేక్షకుల ఆదరణతో ఇష్క్ విజయవంతమైంది. నాలాగే నితిన్ కూడా జయాపజయాలు చూశాడు. 25వ చిత్రానికి చేరుకున్నాడు. ఛల్ మోహనరంగా నితిన్‌కు మరో మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నా. సంగీత దర్శకుడు థమన్ నా ఖుషీ సినిమాకు పనిచేశారు. మణిశర్మ దగ్గర ఆయన ఉండేవారు. ఏ మేరా జహా పాటలో థమన్ కృషి ఎంతో ఉంది. అన్నారు. నితిన్ మాట్లాడుతూ...నేను ఎవరిని చూడాలనుకున్నానో, ఎవరిని ఒక్కసారి కలిస్తే చాలు అనుకున్నానో ఆయనే నా చిత్రానికి నిర్మాత కావడం నాతో పాటు మన అభిమానులందరి అదృష్టం. పవన్ కళ్యాణ్ గారి తొలి ప్రేమ సినిమా చూసి నటుడిని కావాలనుకున్నాను. నా 16 ఏళ్ల ప్రయాణం ఎత్తుపల్లాలతో సాగింది. ఇది నా 25వ సినిమా కావడం ప్రత్యేకం కాదు, పవన్ కళ్యాణ్ గారు నిర్మాతగా ఉన్నారు కాబట్టి ప్రత్యేకం. నా జీవితంలో ముగ్గురు ప్రధాన వ్యక్తుల్లో పవర్‌స్టార్ ఒకరు. ఇవాళ నాకు అండగా నిలబడ్డారు. ఆయనకు రుణపడి ఉంటాను. పవన్ గారు సినిమాలు ఆపేస్తా అనడం మా అభిమానులకు బాధగా ఉంది. మీరు ఏ రంగంలోకి వెళ్లినా అక్కడ విజయం సాధిస్తారు. అయితే మీకు వీలు కుదిరినప్పుడు సినిమా చేయమని కోరుకుంటున్నాం. థమన్ నా చిత్రాల్లోకెల్లా గొప్ప సంగీతాన్ని అందించారు. అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మాతలు దిల్‌రాజు, మహేష్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నాయిక మేఘా ఆకాష్, లిజీ , రావు రమేష్, దర్శకుడు కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

జులైలో మొదలయ్యే ఎఫ్ 2

విక్టరి వెంకటేష్, వరుణ్‌తేజ్‌ల కలయికలో ఓ మల్టీస్టారర్ చిత్రానికి సన్నాహాలు జరుగుతున్నాయి. పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అధినేత దిల్‌రాజు నిర్మాణ సారధ్యంలో రూపొందనున్న ఈ చిత్రానికి అనిల్ రావిపూడి దర్శకత్వం వహించనున్నారు. పటాస్, సుప్రీమ్, రాజా ది గ్రేట్ విజయాల తర్వాత అనిల్ రావిపూడి చేస్తున్న ఈ సినిమాకు ఎఫ్ 2 అనే టైటిల్‌ను ఖరారు చేశారు. దీనికి ఫన్ అండ్ ఫ్రస్టేషన్ ఉపశీర్షిక. మంచి సందేశంతో పాటు కమర్షియల్ అంశాల సమ్మేళనంతో సినిమాలను రూపొందించే అనిల్ రావిపూడి ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి కుటుంబ కథాచిత్రంగా రూపొందించనున్నారు. జులై నుంచి సినిమా ప్రారంభమవుతుందని, ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే తెలియజేస్తామని చిత్రబృందం తెలియజేసింది.



వెంకటేష్



వరుణ్‌తేజ్

నా గురించి ఎక్కువగా చెప్పుకోను

అపజయాలే ఎక్కువ పాఠాలు నేర్పిస్తాయంటోంది పంజాబీ సుందరి రకుల్ ప్రీత్‌సింగ్. నిన్న మొన్నటి దాకా ఈ సుందరి తెలుగు తెరపై అగ్ర నాయికగా వెలిగింది. తన నట ప్రయాణంలో అద్భుతమైన దశను చూసింది. వరుసగా అగ్ర కథానాయకులతో నటించే అవకాశాలు దక్కాయి. వీటిలో ఆమె కలల కథానాయకులూ ఉన్నారు. ఈ నేపథ్యంలో విరామం లేకుండా నాలుగేళ్లు గడిచాయి. తెలుగులో అవకాశాలు తగ్గడంపై పరోక్షంగా రకుల్ స్పందిస్తూ....ప్రతి ఒక్కరి జీవితంలో ఎత్తుపల్లాలు ఉండాల్సిందే. అప్పుడే మనకు దక్కిన వాటి గురించి కృతజ్ఞతగా ఉంటాం. అపజయాలే విజయాలకు మెట్లు అని నేను బలంగా నమ్ముతాను. అని చెప్పింది. టాలీవుడ్ లో సినిమాలు తగ్గినా తమిళం, బాలీవుడ్‌లో మాత్రం ఆమె గాలి వీస్తూనే ఉంది. తమిళం లో కార్తీతో మరో కొత్త చిత్రాన్ని, సూర్య, శివ కార్తికేయన్‌లతో సినిమాలు చేస్తోంది. ఇక హిందీలో ఆమె నటించిన అయ్యారే మంచి విజయాన్ని అందుకుంది. ఇంతలోనే అజయ్ దేవగణ్‌తో మరో చిత్రంలో ఎంపికైంది. ఇలా తమిళం, హిందీలో రకుల్ జోరు తగ్గలేదు. ఇక ఇటీవలే తన సొంత యాప్‌ను విడుదల చేసింది రకుల్. తన గురించి తాను ఎక్కువ చెప్పుకోవడం ఇష్టం లేదని...అయితే ఈ యాప్ వల్ల అభిమానులతో సన్నిహితంగా ఉండగలనని భావిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం నేనిలా స్టార్‌లా ఉన్నానంటే కారణం అభిమానులే అని రకుల్ చెప్పుకొచ్చింది.



రకుల్‌ప్రీత్ సింగ్



రవితేజ



ఎన్టీఆర్

రెడీ... స్టార్ట్

ఎన్టీఆర్, త్రివిక్రమ్ తొలి కాంబినేషన్ సినిమాపై ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. అజ్ఞాతవాసి తర్వాత త్రివిక్రమ్ చేస్తున్న సినిమా ఇది. జై లవకుశలో మూడు పాత్రలతో అలరించిన ఎన్టీఆర్ కొంత విరామం తర్వాత నటిస్తున్న చిత్రమిది. త్రివిక్రమ్ సినిమా అంటే కుటుంబనేపథ్యం, సున్నితమైన హాస్యం ప్రేక్షకులు ఆశిస్తారు. మరి ఈ ఇద్దరి కలయికలో సినిమా అంటే అంచనాలు అధికంగా ఉంటాయి. త్రివిక్రమ్ రెగ్యులర్ నిర్మాత సూర్యదేవర రాధాకృష్ణ ఈ చిత్రానికి నిర్మాత. ఈ సినిమా కోసం ఎన్టీఆర్ హోమ్ వర్క్ చేస్తున్నారు. ఇప్పటికే 12 కేజీలు తగ్గినట్టు సమాచారం. కొద్ది రోజులుగా ఎన్టీఆర్ సీరియస్‌గా వర్కవుట్స్ చేస్తున్నారు. ఈ చిత్రం కోసం ప్రత్యేకంగా సెట్ వేశారు. హైదరాబాద్ శివారులోని అల్యూమినియం ఫ్యాక్టరీ గ్రౌండ్‌లో సెట్ వేసినట్టు తెలిసింది. ఏప్రిల్ 12న షూటింగ్ ప్రారంభిస్తారు. సింగిల్ షెడ్యూల్లో నిర్మాణం పూర్తిచేసే ఉద్దేశంతో షూటింగ్ ప్లాన్ చేశారు. ఒక అగ్రహీరో చిత్రం సింగిల్ షెడ్యూల్లో చిత్రీకరణ పూర్తిచేయడం చాలా అరుదు. ఎన్టీఆర్ సరసన పూజా హెగ్డే నాయికగా నటిస్తోంది. ఇతర వివరాలు తెలియాల్సి ఉంది.

రవితేజ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం నేల టిక్కెట్టు. కల్యాణ్‌కృష్ణ దర్శకుడు. ఎస్.ఆర్.టి. ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ మూడొంతులకు పైగా పూర్తయింది. ఈ సందర్భంగా

మే 24న నేల టిక్కెట్టు

నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ, ఇప్పటివరకు 80 చిత్రీకరణ పూర్తయింది. మరో మూడు పాటలు చిత్రీకరించాల్సి ఉంది. సకుటుంబ సమేతంగా చూసేవిధంగా ఈ చిత్రాన్ని మలుస్తున్నాం. మే 24న చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకుని రానున్నాం అని చెప్పారు. రవితేజ సరసన మాళవికశర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రంలోని ఇతర పాత్రల్లో జగపతిబాబు, బ్రహ్మానందం, జయప్రకాష్, రఘుబాబు, సుబ్బరాజు, అలీ, పోసాని, అన్నపూర్ణమ్మ, ప్రియదర్శి, ప్రభాస్ శ్రీను, పృథ్వి, సురేఖావాణి, ప్రవీణ్ తదితరులు తారాగణం. ఈ చిత్రానికి ఛాయాగ్రహణం: ముఖేష్, సంగీతం: శక్తికాంత్ కార్తీక్ (ఫిదా ఫేమ్), కూర్పు: ఛోటా కె.ప్రసాద్, కళ: బ్రహ్మ కడలి, సమర్పణ: సాయిరిషిక.

రంగీల ఊర్మిళ రీఎంట్రీ

అదే అందం...అదే సందడి...రంగీల భామగా ప్రేక్షకులను ఉర్రూతలూగించిన ఊర్మిళ రీ ఎంట్రీలో కూడా అలా మెరుస్తున్నారు. ప్రముఖ బాలీవుడ్ నటుడు ఇర్ఫాన్‌ఖాన్ ప్రధాన పాత్రలో రూపుదిద్దుకుంటున్న బ్లాక్ మెయిల్ అనే హిందీ చిత్రం కోసం ఓ ఐటమ్ సాంగ్ చేసి తనదైన హొయలను అందులో నింపేసింది. అభినయ్ డియో దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఊర్మిళ అభినయించిన బేవసా బ్యూటీ...అనే ఐటమ్ సాంగ్‌ను చిత్రబృందం సోషల్ మీడియాలో విడుదల చేశారు. ఒకప్పుడు ఎంత అందంగా కనిపించేదో ఇన్నేళ్ల తర్వాత కూడా వన్నెతగ్గని అందంతో ఆమె మెరిసిపోతూ ఈ పాటలో కనిపించడం ప్రేక్షకులను ఆనందింపజేస్తోంది. ఈ పాట వీడియోపై రాంగోపాల్‌వర్మ సోషల్‌మీడియాలో స్పందిస్తూ...వావ్ రంగీల భామ ఇప్పటికీ అంతే అందంగా ఉంది. ఫరెవర్ గ్రీన్ ఊర్మిళను ఈ పాటలో చూశారా అంటూ వీడియోను షేర్ చేశారు. 80వ దశకంలో సినీరంగంలోకి ప్రవేశించిన ఊర్మిళ మొదట్లో మరాఠీ చిత్రాలలో నటించారు. ఆ తర్వాత తెలుగు, హిందీ చిత్రాల ద్వారా మరింత ఫోకస్ అయ్యారు. తెలుగు, హిందీ భాషలలో రాంగోపాల్‌వర్మ దర్శకత్వంలో వచ్చిన అనేక చిత్రాలలో ఆమె నటించారు. అంతం, గాయం, అనగనగా ఒకరోజు వంటి చిత్రాల ద్వారా ఆమె తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. ముఖ్యంగా హిందీలో వచ్చిన రంగీల, దౌడ్ చిత్రాలు ఆమెకెంతో గుర్తింపునిచ్చాయి. 2008 తర్వాత చిత్రాలను బాగా తగ్గించిన ఆమె అప్పుడప్పుడు అతిథి పాత్రల్లో నటిస్తూ వచ్చారు. 2016లో వివాహానంతరం ఆమె మళ్లీ సినీరంగంలోకి రీ ఎంట్రీ ఇవ్వడం ప్రేక్షకులకు సంతోషాన్ని కలిగిస్తోంది.



సంతృప్తినిచ్చిన విజయం

శ్రీ విష్ణు, సాధ్నా టైటస్ జంటగా దర్శకుడు వేణు ఊడుగుల రూపొందించిన చిత్రం నీది నాది ఒకే కథ. ఆ ంా న్ మీడియా వర్క్, శ్రీ వైష్ణవి క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన నీది నాది ఒకే కథ చిత్రం ప్రేక్షకాదరణ పొందుతోంది. ఈ సందర్భంగా చిత్ర బృందం విజయోత్సవం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో పలువురు చిత్రపరిశ్రమ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు మాట్లాడుతూ....ఈ సినిమా విజయం మాకెంతో ప్రత్యేకం. సినిమా చూసిన వాళ్లు స్ఫూర్తి పొందుతున్నారు. నీది నాది ఒకే కథ అనే పేరు సినిమాకు పెట్టినప్పటి నుంచి ఇది ప్రతి ఒక్కరి సినిమా అయిపోయింది. అన్నారు. చిత్ర దర్శకుడు వేణు ఊడుగుల మాట్లాడుతూ...నా తొలి చిత్రం ఇంతటి ఆదరణ పొందటం సంతోషంగా ఉంది. అవకాశమిచ్చిన నిర్మాతలకు రుణపడి ఉంటాను. మంచి చిత్రానికి ఆదరిస్తున్న ప్రేక్షకుల అభిరుచికి కృతజ్ఞతలు. మరో మంచి చిత్రంలో మీ ముందుకొస్తా. అన్నారు. చిత్ర నిర్మాత నారా రోహిత్ మాట్లాడుతూ....సినిమా బాగున్నా...పెట్టిన డబ్బు తిరిగొస్తుందా అని కొందరు సందేహాలు వ్యక్తం చేశారు. డబ్బు పోయినా...మంచి సినిమా చేశాననే సంతృప్తి జీవితాంతం ఉంటుంది. రోజు రోజుకూ థియేటర్స్ పెరుగుతున్నాయి. సినిమా ఎంత గొప్ప విజయం సాధిస్తుంది అనేది మరికొద్ది రోజుల్లో తెలుస్తుంది. అన్నారు. నటుడు దేవీ ప్రసాద్ మాట్లాడుతూ...దర్శకుడిగా ఉన్న నన్ను నటుడిగా మార్చిందీ సినిమా. విభిన్నమైన కథతో తెరకెక్కిన ఈ సినిమాలో నటించమని దర్శకుడు అడిగినప్పుడు ఆశ్చర్యపోయాను. ఈ సినిమాలో నటించకుంటే జీవితంలో ఓ మంచి అవకాశం కోల్పోయేవాడిని. నీది నాది ఒకే కథ నాకు గౌరవాన్ని తీసుకొచ్చింది. అన్నారు.

ఈ కార్యక్రమంలో తమ్మారెడ్డి భరద్వాజ, రాజ్ కందుకూరి, బెక్కెం వేణుగోపాల్, పవన్ సాధినేని, విరించ వర్మ, సాగర్ చంద్ర, కిషోర్ తిరుమల, జి. నాగేశ్వరరెడ్డి, వీఎన్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



సెమీస్‌లో బెంగాల్ వర్సెస్ కేరళ

జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీ

కోల్‌కతా: 72వ సంతోష్ ట్రోఫీలో భాగంగా జరుగుతున్న జాతీయ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ టోర్నీలో గ్రూప్-ఎ నుంచి బెంగాల్, కేరళ జట్లు సెమీఫైనల్‌కు చేరుకున్నాయి. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో బెంగాల్ జట్టు చండీగఢ్‌ను ఓడించింది. కాగా, మహారాష్ట్రపై 3-0 గోల్స్ ఆధిక్యంతో గెలుపొందిన కేరళ కూడా సెమీస్ బెర్తును ఖాయం చేసుకుంది. హౌరా మైదానంలో కేరళ ఆటగాళ్లు రాహుల్‌రాజ్, జితిన్ ఎంఎస్, రాహుల్ కేపీ ఒక్కోగోల్ చేశారు. దీంతో వరుసగా మూడు మ్యాచ్‌లు నెగ్గి, తొమ్మిది పాయింట్లతో కేరళ జట్టు సెమీస్‌కు దూసుకెళ్లింది. మరోవైపు బెంగాల్ కూడా హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసింది. మోహన్‌బగాన్ మైదానంలో జరిగిన మ్యాచ్‌లో చండీగఢ్‌ను మట్టికరిపించింది. రెగ్యులర్ కెప్టెన్ జితెన్ ముర్ము లేకుండానే బరిలోకి దిగింది. అతని స్థానంలో తీర్థాంకర్ సర్కార్ జట్టుకు సారథ్యంవహించాడు. 18వ నిముషంలో బిద్యాసాగర్ లాంగ్‌రేంజ్ షాట్‌తో తొలిగోల్ సాధించిపెట్టాడు. 36వ నిముషంలో బెంగాల్ డిఫెండర్ చాక్లదార్ తలకు గాయంతో మైదానం వీడాల్సి వచ్చింది. ఆతిథ్య జట్టును నిలువరించడంలో చండీగఢ్ విఫలమైంది. కనీసం ఒక్క గోల్‌కూడా చేయలేక పరాజయం పాలైంది. సెమీస్‌లో భాగంగా రేపు (27న) కేరళతో తలపడుతుంది.

క్రీడాప్రభ

అనామకులే ప్రమాదం

- ఎవరినీ తక్కువగా అంచనా వేయడానికి వీల్లేదు
- ప్రతీమ్యాచ్ కీలకమే... కామన్వెల్త్‌కు పూర్తిస్థాయిలో సిద్ధమయ్యాను
- భారత షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ వెల్లడి



న్యూఢిల్లీ: కామన్వెల్త్ గేమ్స్‌లో అగ్రశ్రేణి షట్లర్ల గురించి ఆందోళన లేదు. మూడు సార్లు ఒలింపిక్ సిల్వర్ పతకం నెగ్గిన చైనా షట్లర్ లీ చాంగ్‌వీ లాంటి వాళ్లతో ముప్పులేదు. ఎటొచ్చీ కొత్త ప్రత్యర్థులు, తక్కువ ర్యాంకు ఆటగాళ్లతోనే నిజమైన సమస్యలు ఎదురవుతాయి అని ఇండియన్ షట్లర్ హెచ్ఎస్ ప్రణయ్ అభిప్రాయపడ్డారు. కామన్వెల్త్ ప్రణాళిక గురించి మాట్లాడుతూ, నా వరకైతే టైటిల్ వేటకు సన్నద్ధంగా ఉన్నాను. ఏ ఒక్కరినీ తేలిగ్గా తీసుకోకూడదు. ముఖ్యంగా, కొత్త ప్రత్యర్థులతో జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే వారెలా ఆడతారో అంచనా వేయలేం. వారిదైన రోజున ఎంతటి వారినైనా ఖంగుతినిపించే సత్తా వారికుటుంది అని ప్రణయ్ వివరించారు. గత సీజన్‌లో ప్రణయ్ అద్భుత ఫామ్‌ను కనబరిచాడు. ప్రపంచనంబర్ వన్ చాంగ్‌వీ, ఒలింపిక్ స్వర్ణపతక విజేత చెన్‌లాంగ్‌లను మట్టికరిపించి ఇండోనేషియా సూపర్ సిరీస్‌లో సెమీస్‌కు చేరాడు. 2014 ఫ్రెంచ్ ఓపెన్‌లో దిగ్గజ త్రయం చాంగ్, చెన్,లిన్‌డాన్‌ను ఓడించిన తొలి భారత షట్లర్‌గా ప్రణయ్ అవతరించాడు. అద్భుత పోరాట పటిమతో తరచూ క్వార్టర్ ఫైనల్స్, సెమీస్‌కు సులువుగా చేరుకోవడం అలవాటైంది. పాదం గాయం కారణంగా కొంతకాలం పోటీలకు దూరమైనప్పటికీ, త్వరగా కోలుకుని ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో పాల్గొన్నాడు. ఎలాంటి తొట్రుపాటు లేకుండా క్వార్టర్ ఫైనల్స్ చేరుకున్నాడు. ఆల్‌ఇంగ్లండ్ టోర్నీలో గట్టిపోటీ ఇవ్వలేక పోయాను. కానీ కామన్వెల్త్ పోటీల్లో మంచి ప్రదర్శన చేస్తానన్న నమ్మకం ఉంది. టోర్నీ నాటికి మరింత శిక్షణతో సన్నద్ధం అవుతాను అని ప్రణయ్ వివరించారు. 2010 యూత్ ఒలింపిక్స్‌లో సిల్వర్ మెడల్‌తో వెలుగులోకి వచ్చిన ప్రణయ్ ఆ తర్వాత సీనియర్ స్థాయిలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నాడు. పురుషుల విభాగంలో కిదాంబి శ్రీకాంత్ (2) తర్వాత ఇండియా తరఫున అగ్రస్థానంలో కొనసాగుతున్న ఏకైక షట్లర్ ప్రణయ్ కావడం విశేషం. సీనియర్ సర్క్యూట్‌లో తరచూ గాయాలతో పడిలేస్తూ ముందుకు సాగుతున్నాడు. కామన్వెల్త్ గురించి ఎక్కువగా ఆలోచించడం లేదు అందువల్ల నాపై ఒత్తిడి భారం లేదు. అంతర్జాతీయ ఈవెంట్లలో అంచనాలను బట్టి ఒత్తిళ్లు ఉంటాయి. అందుకే ఎక్కువగా ఆలోచించకుండా, తదుపరి గేమ్‌పైనే దృష్టి సారిస్తాను. సహజసిద్ధమైన ఆటను ప్రదర్శిస్తూ, బలహీనతలను అధిగమించే ప్రయత్నం చేయాలని సంకల్పించాను అని ప్రణయ్ తన వ్యూహాన్ని విషదీకరించాడు.

పసిడి ఆశలు పదిలం

కామన్వెల్త్ మహిళల వెయిట్‌లిఫ్టింగ్‌లో మీరాభాయ్ ఫేవరేట్



న్యూఢిల్లీ: గతేడాది చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించడం ద్వారా సైఖోమ్ మీరాబాయ్ చాను స్టార్ అథ్లెట్‌గా గుర్తింపు పొందింది. మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న కామన్వెల్త్ గేమ్స్ ఇండియా బృందంలో ఆమె సభ్యురాలిగా ఉంది. మహిళల 48 కేజీల వెయిట్ లిఫ్టింగ్ విభాగంలో ప్రస్తుతానికి మీరాభాయ్ ఫేవరెట్‌గా ఉంది. పోటీ తక్కువగా ఉన్నందున ఈమెకు పసిడి పతకం ఖాయమని తెలుస్తోంది. గ్లాస్కోలో జరిగిన కామన్వెల్త్‌లో మీరాభాయి కాంస్యం సాధించింది. గతనాలుగేళ్లలో ఈ మణిపురి లిఫ్టర్ ఆటతీరు ఎంతో మారింది. ప్రపంచస్థాయి ప్రమాణాలను చేరు కుంది. గ్లాస్కోలో 170 కేజీలకు పరిమితం అయిన చాను, గతేడాది నవంబర్‌లో యూఎస్ఏ చాంపియన్‌షిప్‌లో 194 కేజీల స్థాయికి చేరింది. 190కేజీలను అధిగమించిన రెండవ భారత మహిళా అథ్లెట్‌గా నిలిచింది. ప్రపంచ చాంపియన్‌షిప్‌కు ముందు, ఆస్ట్రేలియాలో జరిగిన కామన్వెల్త్ చాంపియన్‌షిప్‌లో మొత్తం 189 కేజీల బరువెత్తి స్వర్ణ పతకం నెగ్గింది. ఆసియన్ గేమ్స్ లేదా ప్రపంచ చాంపియన్‌షిప్‌తో పోల్చుకుంటే ఈ కామన్వెల్త్‌లో పోటీ తీవ్రత తక్కువగా ఉంది. అందువల్ల పసిడి పతకం సాధించడం మీరాభాయికి సులువేనని క్రీడాపండితులు పేర్కొంటున్నారు. కాగా, తానుమాత్రం 190 కేజీలపైనే దృష్టిసారించానని, అంతకు మించి మునుపటి రికార్డులు బ్రేక్ చేయాలన్న తలంపు లేదని మీరాభాయ్ స్పష్టంచేశారు. అనవసరంగా గాయాల బారిన పడొద్దని అనుకుంటున్నాను. ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకం నెగ్గాలన్నదే నా లక్ష్యం. 2020 టోక్యో ఒలింపిక్స్ వరకు ఫిట్‌నెస్ సమస్యలు లేకుండా ఉంటే చాలని భావిస్తున్నానని చెప్పింది. ప్రస్తుతం మెల్‌బోర్న్ నోబుల్ పార్క్‌లో 16మంది భారత వెయిట్ లిఫ్టర్ల బృందం శిక్షణ పొందుతోంది. ఏప్రిల్ 1న ఈ బృందం గోల్డ్‌కోస్ట్‌కు చేరుకుం టుంది. ఏప్రిల్5న మీరాభాయ్ ఈవెంట్ ఉంటుంది. ఆమెసాధించే పతకంతో భారత్ పతకాల ఖాతా ప్రారంభం అవుతుంది.

స్మిత్‌కు డబుల్ షాక్

- ఆసీస్ కెప్టెన్‌పై ఒక మ్యాచ్ నిషేధం..ఫీజులో 100 శాతం కోత
- బెన్‌క్రాఫ్ట్ ఫీజులో 75 శాతం కట్.. మూడు డీ మెరిట్ పాయింట్లు
- బాల్ టాంపరింగ్ ఘటనపై ఐసీసీ నిర్ణయం
- స్మిత్‌ను తప్పించే యోచనలో రాజస్థాన్ రాయల్స్

దుబాయ్: ద.ఆఫ్రికాతో జరుగుతున్న మూడో టెస్టులో బాల్ టాంపరింగ్‌కు పాల్పడుతూ కెమేరాలకు అడ్డంగా దొరికిపోయిన ఆస్ట్రేలియా ఆటగాళ్లపై అంతర్జాతీయ క్రికెట్ మండలి చర్యలు తీసుకుంది. టాంపరింగ్‌కు పాల్పడినట్లు ఆటగాళ్లు అంగీకరించినందున, దీనిపై ప్రాథమిక విచారణ అవసరం లేదని ఎలైట్ ప్యానల్ అభిప్రాయపడింది. పథకం ప్రకారమే టాంపరింగ్‌కు పాల్పడినట్లు అంగీకరించిన ఆసీస్ కెప్టెన్‌స్టీవ్ స్మిత్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించింది.అదేవిధంగా అతని మ్యాచ్ ఫీజులో 100 శాతం కోత విధించడంతోపాటు, నాలుగు డీమెరిట్ పాయింట్లను అతని రికార్డుల్లో చేర్చింది. క్రికెట్ క్రీడాస్ఫూర్తికి విఘాతం కల్గించేలా అన్ని రకాల నిబంధనలు ఉల్లంఘించారన్న అభియోగం మేరకు ఐసీసీ కోడ్ 2.2.1 ఆర్టికల్ ప్రకారం స్మిత్‌పై చర్యలు తీసుకోవడం జరిగింది. కాగా ఐసీసీ చర్యలను స్మిత్ అంగీకరించారు. మొత్తంగా ఈ వ్యవహారంలో పాత్రధారి అయిన ఓపెనింగ్ బ్యాట్స్‌మన్ బాన్‌క్రాఫ్ట్ ఫీజులోనూ 75 శాతం కోత విధించడంతోపాటు, మూడు డీమెరిట్ పాయింట్లను ఇచ్చింది. ఐసీసీ నిబంధనావళిలోని 2వ స్థాయి క్రమశిక్షణ ఉల్లంఘన చర్యల కింద ఈ మేరకు చర్యలు తీసుకున్నట్లు చీఫ్ ఎగ్జిక్యూటివ్ డేవిడ్ రిచర్డ్సన్ ఆదివారం వెల్లడించారు. ఆస్ట్రేలియా ఆటగాళ్లు వ్యవహరించిన తీరు క్రికెట్ స్ఫూర్తిని దెబ్బతీసేలా ఉంది. మ్యాచ్ సమగ్రతకు విఘాతం కలిగించినట్లే. ఆటగాళ్ల తీరు జెంటిల్మన్ గేమ్ సహజస్వరూపానికి ఇది ప్రమాదకరం. అని రిచర్డ్సన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

సారథ్య బాధ్యతల నుంచి తొలగింపు..

ద.ఆఫ్రికాతో కేప్‌టౌన్ వేదికగా జరుగుతున్న మూడో టెస్టు మ్యాచ్ మూడో రోజు ఆటలో ఆస్ట్రేలియా ఆటగాడు బాన్‌క్రాఫ్ట్ బాల్ ట్యాంపరింగ్ అంశంపై అంతర్జాతీయంగా విమర్శలు చెలరేగాయి. దీనిపై ఆస్ట్రేలియా స్పోర్ట్స్ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యూహానికి కారణమైన వారు ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు నుంచి తప్పుకోవాలని కూడా సూచించింది. ఈ ఉదంతంపై ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు కఠిన చర్యలు తీసుకుంది. మూడో టెస్టు మిగతా ఆటకు స్మిత్, వార్నర్‌లను కెప్టెన్, వైస్ కెప్టెన్ పదవుల నుంచి తాత్కాలికంగా తప్పించింది. టెస్టు మ్యాచ్‌లోని చివరి రెండు రోజుల ఆటకు వికెట్ కీపర్ టిమ్ పైన్ జట్టుకు నాయకత్వం వహిస్తాడని తెలిపింది. స్మిత్, వార్నర్‌తో సుదీర్ఘంగా చర్చించాం. టెస్టు మ్యాచ్‌లోని మిగతా ఆటలో కెప్టెన్, వైస్ కెప్టెన్ బాధ్యతల నుంచి దిగిపోవడానికి వారిద్దరూ అంగీకరించారని క్రికెట్ ఆస్ట్రేలియా చీఫ్ ఎగ్జిక్యూటివ్ జేమ్స్ సుథర్‌ల్యాండ్ తెలిపారు.



బీసీసీఐ ఆదేశాల మేరకు నిర్ణయం : రాజస్థాన్ రాయల్స్

ఆసీస్ బాల్ టాంపరింగ్ అంశం ఐపీఎల్‌ను ప్రభావితం చేసే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుత ఐపీఎల్ ఎడిషన్‌లో రాజస్థాన్ జట్టుకు స్టీవ్ స్మిత్ సారథిగా వ్యవహరించాల్సి ఉంది. అయితే, తాజా వివాదం నేపథ్యంలో అతన్ని రాజస్థాన్ రాయల్స్ జట్టు సారథిగా కొనసాగించాలా? వద్దా? అన్న అంశంపై రాజస్థాన్ యాజమాన్యం సందిగ్ధంలో పడింది. బీసీసీఐ ఆదేశాల మేరకు స్మిత్‌ను ఆడించాలా? వద్దా? అన్నది నిర్ణయిస్తామని రాజస్థాన్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రంజిత్ బర్తాకూర్ చెప్పారు.

అల్లరివాడే..

స్మిత్ తరచూ తనను తాను ప్రపంచ మేటి టెస్టు బ్యాట్స్‌మన్‌గా చెప్పుకుంటూ ఉంటాడు. కానీ, మైదానంలో అతని నిర్ణయాలు, వ్యవహారశైలి అతని లక్ష్యాలకు విరుద్ధంగా ఉంటాయి. ఉద్రేకపూరితుడైన ఈ కుడిచేతి బ్యాట్స్‌మన్ ను ఆస్ట్రేలియన్ లెజండరీ బ్యాట్స్‌మన్ సర్ డొనాల్డ్ బ్రాడ్‌మన్‌తో పోల్చుతుంటారు. బ్రాడ్‌మన్ మాదిరిగానే ఇతని బ్యాటింగ్ శక్తివంతంగా సాగుతుండటమే ఇందుకు కారణం. అలాంటి వ్యక్తి ఉద్దేశపూర్వకంగా, జట్టుతో కలిసి టాంపరింగ్ కుట్ర పన్నడం ఆసీస్ క్రికెట్‌కు మాయనిమచ్చను తెచ్చిపెట్టింది. వాస్తవానికి స్మిత్ లెగ్‌స్పిన్ బౌలర్‌గా, లోయర్ బ్యాట్స్‌మన్‌గా జట్టుకు ఎంపికయ్యాడు. కాలక్రమంలో తన అసాధారణ బ్యాటింగ్ టెక్నిక్‌కు సానబట్టిన ఇతను యాషెస్ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. 2015లో మైకేల్ క్లార్క్ రిటైర్మెంట్‌తో 26 ఏళ్ల వయసులో టెస్టు జట్టు కెప్టెన్‌గా పగ్గాలు చేపట్టాడు. గతేడాది ఇండియా టూర్‌లోనూ స్మిత్ తన పొరపాటుకు లెంపలు వేసుకున్నాడు. థర్డ్ అంపైర్ రివ్యూ కోసం బాల్కనీ నుంచి సంకేతాలు అందుకోవడం అప్పట్లో వివాదాస్పదం అయింది. మైదానంలో వివాదాలు స్మిత్‌కు కొత్తేమీకాదు.

రెండో సారీ...

- మళ్లీఓడిన భారత మహిళల జట్టు
- 7వికెట్ల తేడాతో ఇంగ్లాండ్ ఘనవిజయం

ముంబై: ఇంగ్లండ్ ఓపెనర్ డానియల్లీ వాట్ మెరుపు శతకంతో పర్యాటక జట్టు భారత్‌పై ఏడు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. ముక్కోణపు టీ20 సిరీస్‌లో టీమిండియా వరుసగా రెండో మ్యాచ్‌లోనూ పరాజయం పాలైంది. భారత్ నిర్దేశించిన 199 పరుగుల లక్ష్యాన్ని కేవలం 18.4 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇంగ్లీష్ ఓపెనర్ డేనియెల్లీ వాట్ (124: 64 బంతుల్లో 15ఫోర్లు, 5సిక్స్‌లు) వీరోచిత శతకంతో ఒంటిచేత్తో జట్టును గెలిపించింది. ఆరంభం నుంచే భారత బౌలింగ్‌ను చిత్తుచేసిన వాట్ ఇన్నింగ్స్ ఆఖరి వరకు ఒంటరిగా పోరాడింది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 2 వికెట్లు, జులన్ గోస్వామి ఒక వికెట్ పడగొట్టగలిగారు. బ్యాట్స్‌ఉమెన్ భారీ స్కోరు సాధించినప్పటికీ లక్ష్యాన్ని కాపాడటంలో బౌలర్లు విఫలమయ్యారు.

తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియా ఆరంభం నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు స్మృతి మంధాన (76: 40 బంతుల్లో 12ఫోర్లు, 2సిక్సర్లు), మిథాలీ రాజ్(53: 43 బంతుల్లో 7ఫోర్లు) అర్ధశతకాలతో రాణించడంతో నిర్ణీతఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 198 పరుగుల భారీస్కోరు చేసింది. జట్టు స్కోరు 129 వద్ద భారత్ మంధాన రూపంలో తొలి వికెట్ చేజార్చుకుంది. ఆఖర్లో కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్(30), పూజా వస్త్రాకర్(22 నాటౌట్) విజృంభించారు. తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియా చేతిలో ఘోరం విఫలమైన టీమిండియా ఈ మ్యాచ్‌లో పుంజుకొని అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. కానీ ఇంగ్లండ్ మహిళల పోరాట పటిమకు తలొగ్గక తప్పలేదు.



స్కోర్లు: ఇండియా - 198/4 . మంధన 76,మిథాలి 53, ఫరాంత్ 2-32

ఇంగ్లండ్ - 199/3 (18.4 ఓవర్లు). వాట్ 124, తాంసిమ్ 35. దీప్తి శర్మ 2-36.



రషీద్ @100

హరారే: వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ టోర్నీలో భాగంగా ఆదివారం వెస్టిండీస్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఆఫ్ఘన్ యువ సంచలనం రషీద్ ఖాన్ అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. అంతర్జాతీయ వన్డేల్లో అత్యంత వేగంగా 100 వికెట్లు సాధించిన బౌలర్‌గా రికార్డు నమోదు చేశాడు. 44 మ్యాచుల్లోనే రషీద్ ఖాన్ ఈ ఘనతను అందుకున్నాడు. 52 మ్యాచ్‌ల్లో ఈ ఘనత సాధించిన ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్‌ను రషీద్ ఖాన్ అధిగమించాడు. 23 ఓవర్ చివరి బంతికి విండీస్ ఆటగాడు షై హెూప్‌ను ఎల్బీడబ్ల్యూ చేసి 100 వికెట్ల క్లబ్‌లో చేరాడు. ముస్తాక్ (పాకిస్తాన్) 53, షేన్ బాండ్ (న్యూజిలాండ్) 54, బ్రెట్‌లీ(ఆస్ట్రేలియా) 55 మ్యాచుల్లో ఈ ఘనతను అందుకొని తరువాతి స్థానాల్లో ఉన్నారు. ఇక భారత్ నుంచి 59 మ్యాచుల్లో ఇర్ఫాన్ పఠాన్ ఈ ఫీట్‌ను సాధించి వకార్ యూనిస్(పాకిస్తాన్), మోర్కెల్(దక్షిణాఫ్రికా)లతో కలిసి 8వ స్థానంలో నిలిచాడు.

రోడ్డు ప్రమాదంలో షమీకి గాయాలు

డెహ్రాడూన్: రోడ్డు ప్రమాదంలో టీమిండియా క్రికెటర్ మహ్మద్ షమీ గాయపడ్డాడు. డెహ్రాడూన్ నుంచి ఢిల్లీ వస్తుండగా అతడు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో షమీ తలకు స్వల్ప గాయాలయ్యాయి. డెహ్రాడూన్‌లో చికిత్స తీసుకుని అక్కడే విశ్రాంతి తీసుకుంటున్నాడని సన్నిహితులు వెల్లడించారు. షమీ సురక్షితంగా ఉన్నాడని, అతడి తలకు కుట్లుపడ్డాయని తెలిపారు. షమీ ప్రయాణిస్తున్న కారును ట్రక్కు ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. భార్య హసీన్ జహాన్ ఆరోపణలు చేయడంతో వ్యక్తిగత జీవితంలో షమీ తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.

కివీస్ విజయానికి ఏడు వికెట్లు



ఆక్లాండ్: న్యూజీలాండ్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టులో పర్యాటక జట్టు కష్టాల్లో పడింది. మ్యాచ్‌ను కాపాడుకోవాలంటే 237 పరుగులు చేయాల్సి ఉంది. లేదంటే ఇన్నింగ్స్ పరాజయాన్ని మూటగట్టుకోక తప్పదు. నాల్గవ రోజైన ఆదివారం ఆటముగిసే సమయానికి ఆ జట్టు మూడు వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. 639 పరుగుల లక్ష్యంతో రెండవ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్‌కు ఆదిలోనే ఎదురు దెబ్బతగిలింది. మూడవ ఓవర్లో అలిస్టర్ కుక్ త్వరగా అవుటయ్యాడు. స్టోన్‌మ్యాన్, రూట్ ఇద్దరూ కలిసి రెండో వికెట్‌కు 88 పరుగుల భాగస్వామ్యాన్ని నిర్మించారు. వాగర్ బౌలింగ్‌లో ఫోర్, సిక్స్ బాదేసి అర్ధసెంచరీ పూర్తిచేసుకున్న స్టోన్‌మ్యాన్ అదేఊపులో మరుసటి బంతికే ఫైన్‌లెగ్‌లో బౌల్ట్ చేతికి చిక్కాడు. అప్పటికి ఇంగ్లండ్ స్కోరు 94 పరుగులు. ఆ తర్వాత రూట్‌కు జతకలిసిన డేవిడ్ మలన్ ఆచితూచి ఆడారు. మూడో వికెట్‌కు 38 పరుగులు జోడించారు. ఈ దశలో నాలుగోరోజు ఆఖరి బంతికి రూట్ అవుట్ కావడంతో ఇంగ్లండ్ కష్టాల్లో పడింది. కాగా అంతకు ముందు 233 పరుగుల ఓవర్‌నైట్ స్కోరుతో తొలి ఇన్నింగ్స్‌ను కొనసాగించిందిన న్యూజీలాండ్ 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. ఆ జట్టులో నికోలస్ అజేయశతకం (145)తో రాణించాడు. కెరీర్‌లో రెండవ సెంచరీ నమోదు చేసుకున్నాడు.

Printed & Published by **MOOTHA GOUTAM** on behalf of Andhra Prabha Publications Ltd., and printed at Andhra Prabha Publications Ltd., 13-6-445/a/b1, Konejeti Enclave, Mehdhipatnam, Hyderabad-500028. Published from Andhra Prabha Publications Ltd., 8-2-293/82/A/75, Plot No.75, Road No.9, Jubilee Hills, Hyderabad-500033. Phones: 23559940/41/42/45, Fax No.23558812. Editor: Y S R Sarma, Responsible for News selection under PRB ACT. RNI Regd.No.32178/1977.